www.jagritiweekly.com
సంపుటి : 77  సంచిక : 33 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి
09-15 జూన్ 2025
వెల : ₹20/-

పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరీలో
ప్రయాణం ఆరంభించి,
శ్రీకాకుళం అడవులకు వచ్చి,
తరువాత ఉత్తర తెలంగాణ,
మహారాష్ట్ర, కర్ణాటక,
పంజాబ్ చేరి, ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో
స్తంభించిపోయింది -
మావోయిస్టు రక్త చరిత్ర.

# శిథిల 'వసంతం'



జాగృతి చందాను  చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



# వనాల నుంచి గగనాలకు..!

విమానం చప్పుడైతే గబాగబా గుడిసెలో నుంచి బైటకొచ్చి తలపైకెత్తి అది కనుమరుగయ్యేంతవరకు చూస్తూ ఉండిపోయే గిరిజన మహిళలకు ఒక్కసారిగా విమానం ఎక్కే అవకాశం వస్తే.. వారి సంబరం అంబరాన్ని అంటుతుంది. సరిగ్గా అలాంటి మరుపురాని అనుభూతి మధ్యప్రదేశ్‌లోని సాత్నా జిల్లాలో ఏడుగురు గిరిజన మహిళలకు మే 21న కలిగింది. అదే రోజున ప్రధాని నరేంద్ర మోదీ సాత్నా విమానాశ్రయాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. అక్కడి నుంచి రేవాకు బయలుదేరిన విమానానికి పైలెట్లు మహిళలే.. ప్రయాణికులూ మహిళలే. అదీ గిరిజన మహిళలు. విమానాన్ని దగ్గర్నుంచి చూడటం వాళ్లకు అదే మొదటిసారి. విమానం ఎక్కుతూ తలుపులను తడిమారు. గాల్లో వెళుతున్న లోహ విహంగం నుంచి చూస్తే అంతటి మహానగరమూ చిన్నదైపోయిన వైనం చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. వనాల్లో ఉన్న తమను గగనసీమకు చేర్చిన మోదీ సర్కారుకు ధన్యవాదాలు చెప్పుకున్నారు. జీవితకాలానికి సరిపడ జ్ఞాపకాన్ని మూటగట్టుకున్నామని విమానం దిగుతున్నప్పుడు నవ్వుతూ చెప్పారు.





# లంకకు ఉప్పు కష్టాలు!



సాధారణంగా కన్నీళ్లు ఉప్పగా ఉంటాయి. కానీ శ్రీలంకలో కేజీ రూ.450 నుంచి రూ.500 పలుకుతున్న ఉప్పు అక్కడి వారి కంటనీరు పెట్టిస్తోంది. భయాందోళనలకు గురి చేస్తోంది. నల్లబజారుకు తలుపులు తెరుస్తోంది. సగటు శ్రీలంక జాతీయుడ్ని నిరాశ, నిస్పృహలకు గురిచేస్తోంది. సముద్రంలో ఉన్న ద్వీపకల్పానికి ఉప్పు కొరత రావడం వినడానికి, చదవడానికి వింతగా ఉండవచ్చు. శ్రీలంక దేశం 1,600 కి.మీ.లకు పైగా సముద్ర తీరం వెంబడి ఉంది. ఈ ఏడాది మార్చి మధ్యలో నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు పుట్టలమ్(దేశానికి కావల్సిన ఉప్పులో 60 శాతం ఇక్కడి నుంచే వస్తోంది), హంబన్‌టోట, ఎలిఫెంట్ పాస్ లాంటి ఉప్పు ఉత్పాదక ప్రాంతాలపై పెనుప్రభావాన్ని చూపాయి. కుండపోతగా కురుస్తున్న వర్షాల కారణంగా ఉప్పు ఉత్పాదకత నిలిచిపోయింది. ఉప్పు తయారీలో కీలకమైన సూర్యరశ్మి లేకుండా పోయింది. వీటికి తోడు అప్పటికే తయారై ఉన్న దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల ఉప్పు కొట్టుకుపోయింది. ఉన్నట్టుండి దిగుబడి తగ్గిపోవడంతో ఉప్పుకు ఎక్కడ లేని కొరత ఏర్పడింది. ఆకాశాన్నంటిన ఉప్పు ధరలతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. ధరల పెరుగుదలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

దీంతో సంక్షోభాన్ని అర్థం చేసుకున్న శ్రీలంక ప్రభుత్వం ఉప్పు కోసమని మన దేశాన్ని శరణుజొచ్చింది. భారత్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించింది. 3,050 మెట్రిక్ టన్నుల ఉప్పును అక్కడికి పంపించింది. ఇలా దిగుమతి చేసుకున్న ఉప్పును కేజీకి రూ.150 చొప్పున టోకు ధరకు విక్రయిస్తామని శ్రీలంక ఆహారభద్రత మంత్రి వసంత సమరసింఘే తెలిపారు. మరో 30 వేల మెట్రిక్ టన్నుల ఉప్పు దేశానికి ఓడల ద్వారా చేరుకుంటుందని తెలిపారు. అదే నిజమైతే ఇంతకన్నా మించిన తీపి కబురు సింహళీయులకు ఏముంటుంది?!



Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం**
**(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**92001006140535, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**త**మ్ముడు తనవాడైనా ధర్మం చెప్పాలన్న రీతి,నీతిని హక్కుల నేతలు (అర్బన్ తీవ్రవాదులుగా ముద్రపడిన వారు) పట్టించుకుంటే పరిస్థితి ఇంతదాకా రాదు. భద్రతాదళాల కాల్పుల విరమణ, చర్చలకు పీపుల్స్ వార్ గెరిల్లా ఆర్మీ (పీడబ్ల్యూజీఏ) ఇచ్చిన పిలుపును అంగీకరించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిజమే..! 'పంటికి పన్ను, కంటికి కన్ను' విధానం ఎవరికి సరికాదు. దానిని ఏ నాగరిక సమాజమూ అంగీకరించదు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిందే. అయితే ప్రభుత్వం మావోయిస్టుల్లో ఏ వర్గం (గ్రూప్)తో చర్చించాలి? అందుకు ప్రభుత్వం పెట్టే షరతులను ఆమోదిస్తారా?ఆ వాతావరణానికి కృషి చేస్తారా? అని కొందరి బుద్ధిజీవుల సందేహాలు.

రాజ్యాంగం పట్ల తీవ్రవాదులకు విశ్వాసం ఉండవచ్చు... ఉండకపోవచ్చు. కానీ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వం వారి చర్చల ప్రతిపాదనలను బేషరతుగా ఎలా అంగీకరిస్తుంది? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులు ఎన్. టి. రామారావు, వై. ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో చర్చల ప్రహసనాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. గాలింపు, కాల్పుల విరమణకు చర్చలు జరపాలని అప్పట్లో ఒత్తిడి వచ్చింది. చర్చలకు వెళ్లాలంటే ఆయుధాలను పక్కన పెట్టాలన్న నాటి ముఖ్యమంత్రుల షరతును పీడబ్ల్యూజీఏ తిరస్కరించింది. ఆ ధోరణి నేటికీ కొనసాగుతోంది. దాని మద్దతుదారుల తీరూ మారలేదు. గాలింపు చర్యలు, ఎదురుకాల్పుల విరమణకు చర్చలు కోరుతున్నవారి నోట ఆయుధాలు అప్పగింత మాట మాత్రం రావడం లేదు. సుమారు దశాబ్దంన్నర క్రితం కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో 'ఆపరేషన్ గ్రీన్ హంట్' ప్రారంభించినప్పుడు, 'పదివేల మందితో కూడిన కోబ్రా దళాలనే కాదు... పద్నాలుగు లక్షల భారత సైన్యాన్ని పంపినా ఎదిరించి నిలుస్తాం' అనే తీవ్రవాదపక్షం సవాల్ పాలకుల్లో సహజంగానే పంతం పెంచుతుంది.

మావోయిస్టులను చంపే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించే 'హక్కుల కార్యకర్తల' వంటి వారు 'హింసకు పాల్పడే హక్కు మావోయిస్టులకు ఎవరు ఇచ్చారు? అనీ ప్రశ్నించుకోవలసి ఉంటుందని మరోవైపు వినిపిస్తోంది. ఛత్తీస్‌గఢ్

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**శిథిల 'వసంతం'** 6లో

జాతీయం
**సమున్నత సాంస్కృతిక వైవిధ్యం సిక్కిం సొంతం**

22లో

ప్రత్యేక వ్యాసం
**నవయుగ నిర్మాత ఛత్రపతి శివాజీ**

26లో

# జాగృతి

## సంపాదకీయం

తదితరాల్లో మందుపాతర్ల పేలుళ్లలో పోలీసులు పెద్ద సంఖ్యలో చనిపోయినప్పుడు– హింస తప్పని, శాంతిచర్చలు జరపాలని ఈ మేధావివర్గం ఎందుకు కోరలేదని పోలీసు శాఖలో అత్యున్నత హోదా నిర్వహించిన కొందరి ప్రశ్న. ఎదురుకాల్పుల్లో మరణాలు, అరెస్టులతో పాటు స్వచ్ఛందంగా లొంగిపోతున్నవారి సంఖ్యా గణనీయంగానే ఉందని లెక్కలు చెబుతున్నాయి. ఈ ‘లొంగుబాటు’కు నేపథ్యాన్ని, అందుకు దారితీస్తున్న పరిణామాలను ఆ ‘మేధావివర్గం’ పరిగణనలోకి తీసుకో(లే)కపోవడంలేదనే మాటా ఉంది. జనానికి ఏదో మేలు చేయాలన్నదే మావోయిస్టుల సంకల్పమైతే, అదే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ఎందుకు

# బేషరతుగా చర్చలా!?

అడ్డుపడుతున్నారో ప్రశ్నించుకోవాలి. మారుమూల ప్రాంతాలు.. ముఖ్యంగా మన్య గ్రామాలకు అసలే అంతంత మాత్రంగా ఉండే సౌకర్యాలు హింసాత్మక వాతావరణంలో అవీ కొడిగట్టి పోతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది.

పాలనావ్యవస్థలోని లోపాల నుంచే మావోయిస్టు ఉద్యమం పురుడు పోసుకుందని దశాబ్దాల క్రితం ప్రణాళికా సంఘం నియమించిన నిపుణుల బృందం పేర్కొంది. అయితే... పరిస్థితిని చక్కదిద్దాలన్న అనంతర ప్రభుత్వాల ప్రయత్నాలు తీవ్రవాద దుందుడుకు చేష్టలతో ఫలించడం లేదు. ‘భారత దేశానికి అతి పెద్ద అంతర్గత శత్రువు మావోయిస్టు పార్టీయే’ అని పదమూడేళ్ల క్రితం అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించడం, దేశంలో తీవ్రవాద ప్రాబల్యం గల చాలా గ్రామాలకు కనీస సదుపాయాలు కూడా సమకూరడం లేదని ప్రధాని నరేంద్రమోదీ తాజాగా వ్యాఖ్యానించడం గమనార్హం. ఇటీవలి తన ‘మన్ కీ బాత్’ ప్రసంగంలో– మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాటేరి గ్రామ పరిస్థితిని మచ్చుకు ప్రస్తావించారు. మావోయిస్టుల హింసతో ప్రభావితమైన ఆ గ్రామం బస్సు సదుపాయానికి కూడా నోచుకోలేదని, ఇటీవల మొదటిసారిగా బస్సును ప్రవేశపెట్టినప్పుడు స్థానికులు మంగళ వాయిద్యాల మధ్య దానికి స్వాగతం పలికారని గుర్తు చేశారు. సామూహిక హింసతో సమాజాన్ని సంస్కరించలేమని, ప్రజాస్వామ్యయుతంగా ప్రజాఉద్యమాలు, సంక్షేమ కార్యక్రమాలతోనే జనసామాన్యానికి లబ్ధి చేకూరుతుందనీ అభిప్రాయపడ్డారు.

ప్రగతి,శాంతి భద్రత అంశాలు ప్రధానంగా తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా సంకల్పించింది. వచ్చే ఏడాది (2026) మార్చి 31 తేదీ నాటికి దేశాన్ని తీవ్రవాద రహితంగా మారుస్తామని హోంమంత్రి అమిత్ షా పదేపదే ప్రకటించారు. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో గత ఏడాది జనవరిలో ఆపరేషన్ ‘కగార్’ చేపట్టింది. భద్రతాదళాలను మోహరించింది.ఆ దళాలు భారీ సంఖ్యలో డ్రోన్లు, హెలికాప్టర్లను వినియోగించాయి. కర్రెగుట్టలను, ఛత్తీస్‌గఢ్ అడవులను జల్లెడ పట్టి, అబుజ్‌మడ్‌లోకి చేరిన భద్రతా బలగాలు ఇప్పుడు ఛత్తీస్‌గఢ్–మహారాష్ట్ర సరిహద్దులోని కీలక అభయారణ్యాలపై గురిపెట్టినట్లు సమాచారం. ఉగ్రవాద, తీవ్రవాదాలకు చుక్కపెట్టాలన్నది పాలకుల, పాలితుల ప్రబల ఆకాంక్ష. అలా భద్రతా బలగాలు చేపట్టిన చర్యలు చట్ట విరుద్ధమనే అభిప్రాయం జనం నుంచి వ్యక్తం కాకపోవడం కేంద్రానికి మద్దతుగానే భావించాలని మరికొందరి అభిప్రాయం. తీవ్రవాదం పుట్టుకకు కారణాలు ఏమైనా.. సాంకేతికతతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు వేగంగా మారుతున్న తరుణంలో కాలం చెల్లిన భావజాలంతో అడవుల బాట పట్టి సాధించేది ఏముంటుంది..? ప్రగతికి అడ్డంకి, ప్రాణహాని తప్పు! అన్నది చాలా మంది విశ్లేషకుల, హితైషుల ప్రశ్న. ★

**9 జూన్ 2025, సోమవారం** | **అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్**



38లో

**కథ**

**అల**

**– సి. యమున**





| | | |
|---|---|---|
| అధికార రమణీమణులు (మహిళ) | - | 24 |
| అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగేది ఎంత? (తెలంగాణ) | - | 28 |
| పాత పద్ధతిలోనే రేషన్ పంపిణీ (ఆంధ్రప్రదేశ్) | - | 30 |
| గోదావరిపై విరిసిన ఇంద్రధనుస్సు (గళంవిప్పిన గతం) | - | 32 |
| ఆపరేషన్ ‘స్పైడర్ వెబ్’ (అంతర్జాతీయం) | - | 44 |
| బాలజాగృతి | - | 46 |
| భారత క్రికెట్‌కు నవయువ నేత (క్రీడ) | - | 43 |
| వారఫలాలు | - | 48 |
| పదరసం | - | 49 |
| గద్దర్ అవార్డ్స్ : చిందరవందర గందరగోళం! (సినిమా) | - | 50 |




'తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం' నినాదం ఐదున్నర దశాబ్దాలైనా చైనా మహాకుడ్యాన్ని దాటి రాలేకపోయింది. భారతావనిని తాకలేకపోయింది. అసలు ఆ వాదాన్నీ, నినాదాన్నీ ఎర్ర చైనా సాంస్కృతిక విప్లవమే సమాధి చేసేస్తే ఇంకా దానికోసం ఎదురు చూడడమేమిటి? మన అడవులలో ప్రతిధ్వనించిన వసంత మేఘ గర్జన విప్లవాన్ని కురిపించకుండా మోసగించినా, అమాయకుల నెత్తుటిధారలతో ఆకుపచ్చని అడవి నిరంతరం తడిసిపోతూనే ఉంది. కమ్యూనిజం ప్రవచనాలు భూగోళం మీద మూగబోయినా, కమ్యూనిస్టులు

# శిక్ష

వర్తమానకాలం ఘోషిస్తున్నది. అర్ధశతాబ్దపు నక్సల్స్ లేదా మావోయిస్టుల ప్రయాణంలో మొదటిసారి మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆయనే నంబాల కేశవరావు (బసవరాజు/బీఆర్). మరొక 26 మంది కూడా ఈ ఎదురుకాల్పులలోనే చనిపోయారు. నంబాల స్థానాన్ని భర్తీ చేయడానికి మరొకరు లేరు. అంతా వృద్ధులే. మావోయిస్టు నాయకత్వం మంచం పట్టింది. సేనాని పదవికి మరొకరు రావడం లేదన్నదే తాజావార్త. అయినా సేనాని ఎందుకు, ఎర్రసైన్యమే లేదు. ఇవన్నీ రహస్యోద్యమంలో ఉండే సహజ బలహీనతలు. నూతన ప్రజాస్వామిక సమాజం కోసమంటూనే బులెట్‌ను ఆరాధించిన ఫలితం. చీలికలే సిద్ధాంతాన్నీ, విప్లవాన్నీ ముందుకు తీసుకుపోతాయన్న అసహజ దృష్టి. ప్రపంచంలో ఎవరూ హర్షించని తమిళ ఈలం హింసాత్మక ధోరణులతో, ఇస్లామిక్ ఛాందసవాదంతో తుపాకీ బాంధవ్యం కలుపుకున్న ఫలితం.

ఛత్తీస్‌గఢ్ సహా అన్ని గిరిజన ప్రాంతాలలో సమస్యలు నిజం. అభివృద్ధి ఫలాలు వారికి అందని మాటా నిజం. వివక్ష నిజం. ఈ దుస్థితి నుంచి రక్షించి, వారికి న్యాయం చేయడానికి బదులు ఆ పరిస్థితిని నక్సల్స్ లేదా మావోయిస్టులు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేయడమే అసలు విషాదం. గిరిజనులలో కొందరు మావోయిస్టులకు మద్దతుగా నిలవడం భద్రతా బలగాలకు సమస్యగా మారింది. గిరిజన ప్రాంతాలు మరో యాభయ్ ఏళ్లు వెనక్కి పోయే పరిస్థితి దాపురించింది. గిరిజనులను, వారి స్త్రీలు, పిల్లలను మానవ కవచాలుగా నక్సల్స్ ఉపయోగించు కుంటున్నారు.

## నక్సల్‌బరీలో పుట్టి..

పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరీలో ప్రయాణం ఆరంభించి, శ్రీకాకుళం అడవులకు వచ్చి, తరువాత ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్ చేరి, ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో స్తంభించిపోయింది–మావోయిస్టు రక్త చరిత్ర. అవన్నీ నెత్తుటి అడుగులే. వృథా త్యాగాలే. ఛత్తీస్‌గఢ్‌లోనే నక్సల్స్ కేంద్రీకరించ డానికి కారణం– ఆ రాష్ట్ర భౌగోళిక స్వరూపం. అది 44 శాతం అడవులతో నిండి ఉంది. ఇదే మావో యిస్టుల ఆఖరి మజిలీ అయింది. 55 ఏళ్ల కాల్పులు, ఎదురుకాల్పులు, హింస, ప్రతిహింసలకు మే 5, 2025 తుదివాక్యం పలికింది. ఇక ఇలాంటి 'నూతన ప్రజాస్వామిక భారత సమాజ స్థాపన' వద్దే వద్దని

## నంబాల ఎన్‌కౌంటర్- చివరి అంకం

శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాలది 45 ఏళ్ల నక్సల్ జీవితం. నాటి రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల (నేటి నిట్, వరంగల్)లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఓర్సూ అనే ఆర్‌ఎస్‌ఎస్/ఏబీవీపీ కార్యకర్తను హత్య చేసిన తరువాత ఆయనకు నక్సలిజం నీడనిచ్చింది. 1980లో అజ్ఞాతంలోకి వెళ్లిన నంబాల రెండేళ్ల

చట్టసభలను మరిగినా చారిత్రక గతితార్కిక భౌతికవాదం గురించి గొంతు చించుకునే మావోలు 55 ఏళ్లకయినా కళ్లు తెరిచే ఉద్దేశంలో మాత్రం లేరు. ప్రయాణం ప్రారంభించినచోటే ఉన్నామన్న వాస్తవాన్ని నిరాకరిస్తూనే ఉన్నారు. ఉద్యమమో, విప్లవమో.. అది ఒక్క అడుగూ ముందుకు వేయలేదు. ఇక ముందూ వేయలేదు. కొండలలో కొలువు తీరే ప్రజా కోర్టులే 'విప్లవానికి' కాళ్లూ చేతులూ నరికేసి వికలాంగులను చేస్తే నడక సాధ్యమా? కానీ అర్బన్ నక్సల్స్ ఒంటి మీద ఈగ వాలినా అర్ధరాత్రి భారత అత్యున్నత న్యాయస్థానం తలుపులు భళ్లున తెరుచుకుంటాయి. 1968 వద్దనే నిలబడి, 2025లోనూ విప్లవానికి పరిపక్వ పరిస్థితులవిగో... కనపడలేదా.. ఎర్రబావుటా భుగభుగలు..! అంటూ దబాయించడం ముందు దగా వెనుక దగా అని వాళ్ల గతితర్కం గమనించడం లేదు. కాలాన్ని వెనక్కి తిప్పలేమన్న జ్ఞానం వాళ్ల చారిత్రక దృష్టిలో లేదు. వారికి హింసే నిత్యం, హింసే సత్యం. చారు మజుందార్, కొండపల్లి సీతారామయ్య, నంబాల కేశవరావు... ఎవరైనా, నాయకత్వం చేపట్టిన వారు ఎవరైనా మావోయిస్టు హింసామార్గాన్ని విస్తరించినవారే. విధ్వంసక దృష్టికి పదును పెట్టినవారే. 1967 నుంచి సాగిన ప్రస్థానం వేరు. మే 5, 2025 తరువాత వేరు. మరి ఇకపై...! అదే ఇప్పుడు అంతా వేస్తున్న ప్రశ్న. అంతేకాదు, ఈ దురాగతం ఇంకానా అని కూడా ప్రశ్నిస్తున్నాయి....పాయింట్ బ్లాంక్‌లో ఛిద్రమైన మెదళ్లు, నక్సల్స్ క్రూరత్వంతో తెగిపడి తరగతి గదుల గుమ్మాలకు వేలాడిన శిరస్సులు...

# ల 'వసంతం'

తరువాత చింతపల్లిలో పట్టుబడ్డారు. విశాఖ జైలులో ఉండగా బెయిల్ పొంది, మళ్లీ కనిపించలేదు. నక్సల్స్ పంథాలో పైపైకి వెళ్లారు. పీపుల్స్‌వార్‌లో ప్రత్యేక మిలటరీ ఆపరేషన్స్ విభాగం ఏర్పాటు చేయాలని 1995లో గణపతి (ముప్పాళ లక్ష్మణరావు, 70 ఏళ్లు, ఇప్పుడు అనారోగ్యంతో ఫిలిప్పైన్స్‌లో గడుపుతున్నారని చెబుతారు)తో కలిసి ఏర్పాటుచేశారు. దానికి తానే నాయకత్వం వహించారు. అప్పుడు ఆయనకు ఉన్న పేరు-బసవరాజు లేదా బీఆర్. 2001లో పీపుల్స్‌వార్ ఏడో కాంగ్రెస్‌లో సెంట్రల్ మిలిటరీ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకుని దేశవ్యాప్తంగా సంస్థ హింసాత్మక కార్యకలాపాలను విస్తరించారు. ఆయన లిబరేషన్ టైగర్స్ తమిళ ఈలం నుంచి శిక్షణ కూడా తీసుకున్నారు. పీపుల్స్‌వార్, మావోయిస్టు పార్టీ సెంటర్ (ఎంసీసీ)ల విలీనంలో గణపతి, బసవరాజులదే కీలకపాత్ర. 2016లో గణపతి వయోభారంతో మిలటరీ కమిషన్ ఇన్‌చార్జిగా వైదొలగడంతో, ఆ స్థానంలో నంబాలను నియమించారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో భారత ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టు నిర్మూలన చర్యలో పరాకాష్ఠ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్. మార్చి 31, 2026 నాటికి నక్సల్స్ రహిత భారతాన్ని ఆవిష్కరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రతిజ్ఞ ఛత్తీస్‌గఢ్ అడవులలో ప్రతిధ్వనించింది. నంబాలతో పాటు, ఎన్‌కౌంటర్ జరిగిన అబూజ్‌మడ్ డివిజన్ సీనియర్ కేడర్, పీపుల్స్ గెరిల్లా ఆర్మీ సభ్యులు కూడా అక్కడే మరణించారన్న వాస్తవ సమాచారమే బయటకు వచ్చింది. నంబాల మరణించిన సంగతిని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ధ్రువీకరించారు. ఈ ఆపరేషన్‌ను నిర్వహించిన భద్రతా బలగాలను ప్రధాని నరేంద్ర మోదీ సైతం అభినందించారు. ఇది చాలు, నంబాల ఎన్‌కౌంటర్ మావోయిస్టు ఉద్యమం మీద వేసిన వేటు ఎంత తీవ్రమో తెలుసుకోవడానికి. 50 గంటలు సాగిన ఎన్‌కౌంటర్‌లో బసవరాజు సహా 27 మంది నక్సల్స్ మరణించారని ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి. సుందర్‌రాజ్ చెప్పారు.

### ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్

మావోయిస్టు రహిత భారతదేశం కోసం కేంద్ర ప్రభుత్వం ఆరంభించినదే ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ లేదా ఆపరేషన్ కగార్. మార్చి 31, 2026కు భారత్‌లో మావోయిస్టులను సంపూర్ణంగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలి



కాలంలో పలు సందర్భాలలో ప్రకటించిన సంగతి కూడా ఇక్కడ ప్రస్తావించుకోవాలి. నక్సల్ ఏరివేత, మావోయిస్టు పంథాను పతనం చేయడం ఇందులో కీలకం. కానీ కగార్ ఏరివేత ఛత్తీస్‌గఢ్‌పై ప్రధానంగా గురి పెట్టింది. కర్రెగుట్టల పేరు అందుకే ఎక్కువగా వినిపిస్తున్నది. ఇది ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల లోనిది. ఏప్రిల్ 21, 2025న ఇది తీవ్ర స్థాయికి చేరుకుంది. ఇంతవరకు మావోయిస్టులే లక్ష్యంగా తలపెట్టిన ఆపరేషన్‌లలో కగార్ అతి పెద్దదని చెబుతున్నారు. కానీ ఈ చర్యకు ఆపరేషన్ కగార్ (ఆఖరి పోరాటం) అని అధికారికంగా పేరు పెట్టలేదు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో ఇది ప్రారంభమైంది. కగార్ అనే పేరును మీడియా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చినదేనని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

**ఏరివేతే లక్ష్యంగా**

దక్షిణాసియా టెర్రిజం పోర్టల్ వెల్లడించిన వివరాల ప్రకారం బ్లాక్ ఫారెస్ట్ చర్యలో లేదా ఆపరేషన్ కగార్‌లో 2025 సంవత్సరం, మొదటి మూడు మాసాలలోనే 140 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ఆ పోర్టల్ లెక్క ప్రకారమే, మావోల కారణంగా మరణించిన వారి సంఖ్య (2000 సంవత్సరం నుంచి మే17, 2025 వరకు) 11,881. ఇందులో సాధారణ పౌరులు 4105. 2708 భద్రతా సిబ్బంది. 4816 నక్సలైట్లు.

2024లోనే వాస్తవంగా ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ మొదలైనా, ఈ సంవత్సరం జనవరి నుంచి కాల్పులు తీవ్రరూపం దాల్చాయి. ఆ ఎన్‌కౌంటర్‌లలో చనిపోయిన వారిలో ప్రముఖులు కూడా ఉన్నారు. చలపతి, నంబాల కేశవరావుల ఎన్‌కౌంటర్‌తో కోలుకోని దెబ్బ తగిలిందని అంతా అంగీకరించారు. దీనితో నాయకత్వ సమస్య కూడా ఏర్పడింది. తాత్కాలికంగా సంస్థను నడిపిస్తున్న మాద్వి హిడ్మాయే పూర్తి స్థాయి నాయకత్వం వహిస్తారన్న అభిప్రాయాలు ఉన్నాయి. కేంద్రం కఠిన వైఖరి మావోయిస్టులకు తీవ్ర నష్టం చేయడం ఆరంభించాక చర్చల ప్రతిపాదన వచ్చింది. చర్చలు కేంద్రం బాధ్యత అంటూ కాంగ్రెస్ సహా ఎన్ని విపక్షాలు చెప్పినా కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. చర్చల ప్రసక్తి లేదని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ వెల్లడించిన సంగతి తెలిసిందే. మావోయిస్టులు ఆయుధాలు కింద పెట్టే వరకు ఆపరేషన్ కగార్ కొనసాగుతుందని ఆయన చెప్పేశారు. ఇప్పటికీ అర్బన్ నక్సల్స్ కాల్పుల విరమణ నినాదం వినిపిస్తున్నారు. నంబాల సంస్మరణ సభలలో ఇదే వినిపించింది.

**అతి పెద్ద ఆపరేషన్**

కేంద్రం చేపట్టిన ఈ బహుముఖ వ్యూహంలో లక్ష వరకు పారామిలటరీ సభ్యులు ఉన్నారు (ఫ్రీప్రెస్ జనరల్). సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), కోబ్రా యూనిట్లు, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్‌జీ), రాష్ట్ర పోలీసులు ఇందులో ఉన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. సమాచార సేకరణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగి స్తున్నారు. అలాగే శాటిలైట్ ఇమేజరీ కూడా. వీటిని బట్టి భద్రతాబలగాలు గురి పెట్టినవారు తప్పించు కోవడం దాదాపు అసాధ్యం. నక్సల్స్ తప్పించుకోవడం కూడా వేసవిలో కష్టం. ఎందుకంటే అడవి అంతా ఆకు రాలి అనాచ్ఛాదితంగా ఉంటుంది. నాలుగు హెలికాప్టర్‌లు, 20 డ్రోన్‌లు ఉపయోగిస్తున్నారు. ఎన్‌టీఆర్‌ఓ మ్యాప్‌లు ఉపయోగించుకుంటున్నారు.

కగార్‌లో కొన్ని ప్రత్యేకతలను చూస్తున్నారు పరిశీలకులు. అలిపిరి ఘటన సమయంలో భద్రతా



బలగాల మధ్య సమన్వయ లోపం గురించి పెద్ద చర్చ జరిగింది. కగార్ నిర్వహణలో రాష్ట్రాల మధ్య మంచి సమన్వయం కనిపిస్తున్నది. 800 చదరపు మైళ్ల పరిధిలో ఈ భారీ వేట జరుగుతున్నది. ఇదంతా కర్రెగుట్టల పరిసరాలలోనే ఉంది. భారతదేశంలో వామపక్ష తీవ్రవాద ప్రభావం కింద తీవ్రస్థాయిలో నలిగిపోతున్న ప్రదేశం ఇదే. ఏప్రిల్ 21, 2025న మిషన్ సంకల్ప్ పేరుతో ఇది మొదలయిందని ఒక వర్గం మీడియాలో కనిపించింది. పేరు ఏదైనా సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్, జిల్లా రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఇంకా ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ యంత్రాంగాలు ఈ పనిలో నిమగ్నమై ఉన్నాయి. కగార్ జరుగుతున్న ప్రాంతం చాలామంది మావోయిస్టు ప్రముఖులు తలదాచుకునే స్థలం. సెంట్రల్ కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు (చంద్రన్న), సుజాత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ నాయకుడు బర్సే దేవ, కమాండర్ ఇన్ చీఫ్ (మిలటరీ ఆపరేషన్స్) మాద్వి హిడ్మా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు సాన్ను, దామోదర్ ఇక్కడే తలదాచుకుంటారని చెబుతారు.

మే 26న పత్రికలలో వచ్చిన నివేదిక ప్రకారం, ఆపరేషన్ కగార్ జనవరి నుంచి కూడా ఉధృతంగానే నిర్వహిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో ఇది సాగుతున్నది. దాదాపు 20 పారామిలటరీ బెటాలియన్‌లు మోహరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ మావోయిస్టు డివిజన్‌లోను, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోను వారి కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నాయి. సరైన ప్రణాళిక, వ్యూహంతో ప్రభుత్వం కగార్ చేపట్టింది. భద్రత కరువైన ప్రదేశాలను మొదట గుర్తించింది. నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ఇటీవల కాలంలో 302 ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్‌లు ఏర్పాటు చేశారు. 612 ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20000 మంది భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

**ఆపరేషన్ గ్రీన్ హంట్**

నక్సల్ తిరుగుబాటు దేశానికి అతి పెద్ద అంతర్గత బెడద అని 2006లో నాటి ప్రధాని డాక్టర్ మన్‌మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. ఆ పరిస్థితులు ఆయన చేత ఆ మాట అనిపించాయి. కానీ యూపీఏ ప్రభుత్వ హయాంలో నక్సల్స్ బెడద నివారణపై సాచివేత దారుణమైన పరిణామాలను తెచ్చింది. 2010 నాటి దంతేవాడ దాడి (76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చనిపోయారు) యూపీఏలోని గందరగోళ స్థితికి ఉదాహరణగా నిలిచింది. ఇంత జరిగినా ఒక విధానమంటూ యూపీఏ అనుసరించ లేదు. తరువాత 2013లో జరిగిన దర్భా వ్యాలీ దాడి కూడా అలాంటిదే. పలువురు కాంగ్రెస్ నేతలు సహా మొత్తం 29 మందిని పొట్టన పెట్టుకున్న ఈ ఉదంతం యూపీఏ నిష్పూచీ వైఖరిని పట్టిచ్చింది. 2004 నుంచి 2010 వరకు నక్సల్ హింస పెట్రేగిపోయింది. 2004లో అయితే 1,533 నక్సల్ ఘటనలు జరిగాయి. 566 మంది బలయ్యారు. 2010 నాటికి నక్సల్ హింసాత్మక ఘటనలు మరింత పెరిగాయి. ఆ సంవత్సరం 2,213 ఘటనలు జరగగా, 1,005 మంది చనిపోయారు. 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రారంభమైంది. ఇది ఎలాంటి పునాది లేకుండా ఆరంభమైందన్న విమర్శ ఉంది. బలగాల మధ్య సమన్వయం కూడా లేదు. అలాగే అధికార పార్టీ (కాంగ్రెస్)లో కూడా ఏకాభిప్రాయం లేదు. పి. చిదంబరం వంటి వారు హంట్‌ను పూర్తిగా సమర్థించగా, దిగ్విజయ్ సింగ్ వంటివారు చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని, చంపుకుంటూ పోవడం సరికాదని పత్రికలలో వ్యాసాలు రాశారు.

కానీ ఇవాళ కాంగ్రెస్ నేతలు చాలావరకు కేంద్రంతో సహకరించే ధోరణిలోనే ఉన్నారు.

పౌరహక్కుల నేతల బృందం ఒకటి ఏప్రిల్ 29న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి కగార్ నిలిపివేయవలసిందిగా కేంద్రానికి సూచించ వలసిందని కోరింది. రేవంత్ ఈ విషయంలో వ్యూహా త్మకంగా వ్యవహరిస్తున్నట్టే ఉంది. ఆ బృందంతో ఆయన దాదాపు మూడు గంటలు చర్చించారు. తరువాత కేంద్రంతో సహకరించక తప్పదని తేల్చారు. కానీ నక్సల్ ఉద్యమం గిరిజనుల ఆర్థిక, సామాజిక స్థితిగతులే పునాదిగా అంకురించిందని చెప్పారు. కేంద్రం తీసుకున్న విధానానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండవలసిన అవసరం లేదని ఆ బృందం ఉపాధ్యక్షుడు, మాజీ మావోయిస్టు జంపన్న తరువాత విలేకరుల సమావేశంలో చెప్పడం విశేషం. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు మావోయిస్టుల తరఫున వకాల్తా పుచ్చుకున్నట్టే ఉంది. మే 2న జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని అభిప్రాయపడ్డారు. మావోయిస్టు పరిభాషలో 'ప్రభుత్వ ప్రేరేపిత హింస' అని కూడా వ్యాఖ్యానించారు. కగార్ కారణంగా 23 మంది అమాయక గిరిజనులు ఇరు పక్షాల కాల్పుల మధ్య చిక్కుకుని చనిపోయారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంటే, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి (బీజేపీ)కఠిన వైఖరితో ఉన్నారు. హింసాత్మక పంథాలో ప్రభుత్వాన్ని సవాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. మే 3వ తేదీన ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిని కలసి నైతిక స్థైర్యం ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో బీజేపీ అధికారంలోకి రాగానే నక్సల్ నిర్మూలన చర్యలు తీవ్రం చేసింది. జనవరి 2024 నుంచి చూస్తే 350 మందిని భద్రతా దళాలు కాల్చి చంపాయి. 300 మంది వరకు లొంగిపోయారు.

**బీజేపీ వైఖరి**

నక్సల్ విధానం పట్ల యూపీఏ వైఖరి కన్నా బీజేపీ వైఖరి చాలా స్పష్టంగా, కఠినంగా ఉందని మేధావులు అంగీకరిస్తున్నారు. మోదీ ప్రభుత్వం అటు ఉగ్రవాద నిర్మూలన, ఇటు అభివృద్ధి వ్యూహం జమిలిగా అనుసరిస్తున్నది. ఈ సంవత్సరం రూపొందించిన జాతీయ పథకం, కార్యాచరణ పటిష్టంగా, బహుముఖంగా ఉన్నాయి. సరైన వ్యూహంతో సమన్వయంతో జనవరి 2024లో దీనిని ఆరంభించి, 17 మాసాల తరువాత భద్రతాబలగాలు అబూజ్‌మడ్ మీద ఆధిపత్యం సంపాదించాయి. నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, టెలికాం, బ్యాంకింగ్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చారు. 7,700 మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశారు. విద్యాలయాలు, వైద్యాలయాలు వచ్చాయి. నైపుణ్య కేంద్రాలు ఏర్పాటైనాయి. ఈ చర్యల ప్రభావం కనిపిస్తున్నది. 2014లో ఉన్న 35 నక్సల్ ప్రభావిత జిల్లాలు ప్రస్తుతం 6కు తగ్గాయి. నక్సల్స్ హింసాకాండకు సంబంధించిన ఘటనలు యూపీఏ ప్రభుత్వంలో 17,000. ఇప్పుడు 8000గా నమోదైనాయి. మావోయిస్టుల చేతులలో మరణించిన



వారి సంఖ్య నాడు 7000 కాగా, ప్రస్తుతం అది 2000గా నమోదైంది.

**నక్సల్స్‌కు ఆయుధాలు ఎక్కడివి?**

నక్సల్స్‌కు అత్యాధునిక ఆయుధాలు కూడా అందాయి. ఇవి పోలీసు స్టేషన్‌లు, భద్రతాబలగాల శిబిరాల మీద దాడి చేసినప్పుడు చేజిక్కించుకున్నవి. కొన్ని అక్రమ మార్గాల ద్వారా దిగుమతి అయినవి. దంతేవాడ వంటి హత్యాకాండ తరువాత ఎత్తుకెళ్లిన పోలీసుల ఆయుధాలు. పాత ఆయుధాలను కూడా వారు కొనుగోలు చేస్తారు. భద్రతా దళాల నుంచి ఆయుధాలు పొందడానికి వారికి లంచాలు ఇవ్వ జూపుతారు. చిన్న చిన్న ఆయుధాలు వారే తయారు చేసుకుంటారు. మందుగుండు నేపాల్, మైన్మార్, బాంగ్లా సరిహద్దుల గుండా రహస్యంగా దిగుమతి చేసుకుంటారని కూడా చెబుతారు. చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఆయుధాలు అందుకుంటున్నారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. 2017లోనే కేంద్ర హోంశాఖ సాక్షాత్తు లోక్‌సభలో వెల్లడించిన వివరాల ప్రకారం ఫిలిప్పైన్స్, టర్కీ సహా కొన్ని ఐరోపా దేశాలలోని మావోయిస్టు సంస్థలతో వీరికి సంబంధం ఉంది. నంబాల కేశవరావు మృతి పట్ల ఆ దేశాల వారు కొందరు సంతాపం వ్యక్తం చేసిన సంగతి ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. సీపీఐ (మావోయిస్టు) దక్షిణాసియా మావోయిస్టు పార్టీల, సంస్థల సమన్వయ సంఘంలో సభ్యురాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు ఒక సందర్భంలో లోక్‌సభలోనే చెప్పారు. సీపీఐ (మావోయిస్టు) సంస్థకు జర్మనీ, ఫ్రాన్స్, టర్కీ, ఇటలీలలో పనిచేస్తున్న మావోయిస్టు సంస్థలతో సంబంధం ఉంది. ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ 2005లో, 2011లో వీరికి తర్ఫీదు ఇచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వెల్లడించారు.

**ధనం గుంజుతారు**

బలవంతపు వసూళ్లే నక్సల్స్ కీలక ఆదాయ వనరు. ధనరూపంలోను వస్తురూపం లోను కూడా ఈ వసూళ్లు ఉంటాయి. అటవీ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేయించే కంట్రాక్టర్ల దగ్గర నుంచి వసూళ్లు భారీగానే ఉంటాయి. ఇంకా వ్యక్తుల నుంచి, అటవీ ఉత్పత్తుల కంట్రాక్టర్లు, గనుల సంస్థల నుంచి తీసుకోవడమే కాదు, ఆ ప్రాంతంలో ఉండే గనులకు అక్రమ తవ్వకం ద్వారా కూడా డబ్బు పోగేస్తారు. దొంగసారా తయారీ, అమ్మకాలలోను వీరికి వాటా ఉంటుంది. ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, ఒడిశా అటవీ ప్రాంతాలలోనే 1,61,040 గనులు ఉన్నాయి. ఇదే కాదు, గంజాయి, నల్లమందు పంట ద్వారా కూడా డబ్బులు తెస్తారు. ఛత్తీస్‌గఢ్ పోలీసు యంత్రాంగం చెప్పిన వివరాల ప్రకారం 2009లో నక్సల్స్ వసూలు చేసిన మొత్తం రూ. 2000 కోట్లు. 2010లో ఆనాటి కేంద్ర హోంశాఖ కార్యదర్శి జీకే పిళ్లై వెల్లడించిన వివరాల ప్రకారం నక్సల్స్ ఆదాయం 2010లో రూ 1400 కోట్లు. ఇంటెలిజెన్స్ బ్యూరో అంచనా రూ 1500 కోట్లు.

**జ్ఞానద్వేషం**

ఒక ప్రాంతం, ఒక సమాజం పురోగమించా లంటే మొదట కావలసినది చదువు. కానీ చదువుకు కూడా నక్సల్స్ ఆటంకంగా మారారు. ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 2009-2012 మధ్య 140 పాఠశాలల మీద నక్సల్స్ దాడులు చేశారు. ఇవన్నీ తీవ్రంగా



వెనుకబడి ఉన్న జార్ఖండ్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలోనే జరిగాయి. ఆ ప్రదేశాలలో డ్రాపౌట్లు పెరిగాయి. వీరిలో మళ్లీ బాలికలే ఎక్కువ. పాఠశాల భవనాలను భద్రతా బలగాలు ఒకసారి బసలుగా ఉపయోగించుకుంటే వాటిని పేల్చి వేయడం మరొక చర్య. ఒడిశాలోని బాలంగీర్‌లో ఒక పాఠశాల గోడకు మావోయిస్టులు ఎన్నికల విషయమై ఒక పోస్టర్ అతికించారు. దీనితో 12 రోజులు ఆ పాఠశాల మూతపడింది. ఏప్రిల్ 9, 2009న జార్ఖండ్‌లోని బెల్వారీ అనే గ్రామంలోని పాఠశాల భవంతిని మావోయిస్టులు రెండు డైనమైట్లతో పేల్చేశారు. ఎన్నికల బహిష్కరణ పిలుపు పేరుతో అదే వారం మొత్తం పది పాఠశాల భవనాలకు నష్టం చేశారు. బిహార్‌లోని గోసాయిన్ –పెస్రలోని ప్రాథమిక పాఠశాల భవంతిని మందు పాతర పెట్టి పేల్చారు. ఏప్రిల్ 14,2009న ఇది జరిగింది. పాఠశాలల మీద దాడులను కొందరు మావోయిస్టులు సమర్థించారు. ఇక్కడ పాఠశాల భవంతులు నిర్మించేది భద్రతా బలగాల కోసమేనని వాళ్ల వాదన. ఈ కాల్పులలో ఉద్దేశపూర్వకంగా లేదా పొరపాటున కొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది కూడా చనిపోయారని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలియచేసింది. 2009–2012 మధ్య ఇవి జరిగాయి. 73 మంది ఉపాధ్యాయులు కూడా గాయపడ్డారు. పశ్చిమ బెంగాల్ నక్సల్బరీకి జన్మ స్థానం కాబట్టి ముందు నుంచి అక్కడి మావోయిస్టుల ఘన కార్యాలు జుగుప్సాకరంగా ఉంటాయి. మొదటి నుంచి పాఠశాలలకు వచ్చి పిల్లల ఎదుటే ఉపాధ్యాయులను చంపడం వారికో వినోదం. అదే కొనసాగింది. మార్చి 20,2009న ఆ రాష్ట్రం లోని జందా అనే గ్రామ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని తరగతి గదిలోకి ప్రవేశించిన వెంటనే చంపేశారు. అతడు సీపీఎం (మార్క్సిస్టు) సభ్యుడే. కోయల్లబెడాలో (ఛత్తీస్‌గఢ్) తొమ్మిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని తరగతి గదిలోనే కాల్చి చంపారు. అతడి తండ్రి అంతకు ముందు సంవత్సరమే మావోయిస్టుల చేతిలో హత్యకు గురయ్యాడు. ఆయన పోలీసు అధికారి. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. నక్సలిజం ఆరంభంలో పశ్చిమ బెంగాల్‌లో వీరి అకృత్యాలు ఎంత అమానవీయమో తెలియాలంటే, ఆనాటి ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ ఆఫ్ ఇండియా పత్రికలు చూసినా తెలుస్తుంది. ఇక్కడ ఆ పత్రిక పేరు ప్రస్తావించడం ఎందుకంటే– ఇదంతా బూర్జువా పత్రికల, పెట్టుబడిదారీ పత్రికల దుష్ప్రచారం అని అలవోకగా కొట్టిపారేసే, ఆ మాటను రెండో ఆలోచన లేకుండా నమ్మే వారి కోసమే.

## ఎందుకీ ఘోర వైఫల్యం?

నాగభూషణ్ పట్నాయక్, ఐవీ సాంబశివరావు, కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి, బండయ్య మాస్టారు వంటి ఎందరో నక్సలైట్ ఉద్యమంలో లేదా మావోయిస్టు ఉద్యమంలో పనిచేశారు. ఆరంభంలో అంతా ఉన్నత విద్యావంతులే ఆయుధం పట్టారు. కొందరు చనిపోయారు. కొందరు ఆయుధం వీడి తిరిగి జనజీవన స్రవంతిలో కలిశారు. నక్సల్స్ ఆవేశాన్ని అర్థం చేసుకోవడం అవసరమేనని ఎక్కువ మంది అభిప్రాయపడుతూ ఉంటారు. సమాజం, దాని దుస్థితి పట్ల, రావలసిన మార్పు పట్ల వారికి ఒక తపన ఉందని చాలామంది నమ్మారు. కానీ మొదటి నుంచి ఈ ఉద్యమం తప్పిదాలతో నడిచింది. 'చైనా చైర్మన్ మా చైర్మన్' (చారు మజుందార్) అన్న నినాదంలో ఉన్నదేమిటి? దీనితోనే మావోయిస్టుల ఉద్యమంలో మట్టివాసన ఉండదన్న విషయం అర్థమైంది. వర్గ పోరాటం అనే అంశం మీద ఇప్పటికీ పాత వైఖరితోనే ఉంటే వాస్తవిక దృక్పథమనిపించుకుంటుందా? ఒకనాడు మావోయిస్టులు గోడల మీద రాజ్యాంగాన్ని దగ్ధం చేయాలని రాశారు. రాజ్యాంగం దేశానికీ, హక్కులకీ ఉన్న బంధాన్ని మాత్రమే కాదు, అది రాసిన డాక్టర్ అంబేద్కర్ జీవితమిచ్చిన స్ఫూర్తి కోణం నుంచి కూడా జనం దృక్కోణాన్ని మార్చింది. ఇది ఎంఎల్ పార్టీల పాత వైఖరికి సవాలే అయ్యింది. అడవులలో ఉండి పోరాడే నక్సలైట్ల పరువు పట్టణ ప్రాంతాలలో ఉంటూ, టీవీ సెట్లలో కనిపిస్తూ, సభలలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ, ప్రొఫెసర్లుగా, అధ్యాపకులుగా విలాసవంతమైన జీవితం గడిపే అర్బన్ నక్సల్స్ కారణంగా పాతాళానికి దిగజారి పోయిందంటే అతిశయోక్తి కాదు. పౌరహక్కులు అంటే మావోయిస్టులకు, ముస్లిం ఉగ్రవాదులకు మాత్రమే ఉంటాయన్న అభిప్రాయానికి దేశ ప్రజలు వచ్చేలా చేసిన ఘనత వీళ్లదే. వీళ్ల మాటే దేశ ప్రజలకు రోతగా మారింది. నంబాల ఎన్‌కౌంటర్ మైనారిటీలపై దాడికి బీజేపీ వేసుకుంటున్న ముందస్తు పథకంగా చెప్పే వారూ హక్కుల కార్యకర్తలలో కనిపిస్తున్నారు. లోపాలు ఉండవచ్చు, అయినా ప్రజాస్వామ్యం తెచ్చిన విప్లవాన్ని నిరాకరిస్తే ఎలా? దేశంలో కటిక దారిద్ర్యం పోయిందని అంతర్జాతీయ సర్వేలు చెప్పినా వీరు నమ్మరు. శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంత ముందుకు వెళ్లాయో పట్టదు. కమ్యూనిజం పేరు వింటేనే పారిపోయే తరం వచ్చిందన్న వాస్తవం పట్టదు. తూర్పు ఐరోపా పరిణామాలు, సోవియెట్ రష్యా పతనం, చైనాలో వచ్చిన పెట్టుబడిదారీ పోకడలు వీరు పట్టించుకో లేదు. ఆ దేశాలతో తమకు సంబంధం లేదని, తాము చైనాకు ఏనాడో దూరమయ్యామని వీరు అనొచ్చు. కానీ వీళ్ల అడుగులు నేర్చినది ఆ దేశాల నుంచే.

శ్రీ ఆంజనేయ స్మాల్ అగ్రి టూల్స్
కలుపు పరికరాలు, కూరగాయల పంటలు, టెర్రస్ గార్డెన్‌లో వాడే పరికరాలు
1) అయ్యన్న వీడర్ రూ.1200/- 2) అన్నమయ్య వీడర్ రూ. 2000/-
3) ఒంగోలు గిత్త ప్లోయింగ్ వీడర్ రూ. 3000/- 4) రామయ్య వీడర్ రూ. 1500/-


Visit Youtube Link:
• Agriculture Implements at low cost - Rythu Nestham
• Low Cost agriculture machines to farmers - HMTV
Contact Number : 9849140465

'వసంతకాల మేఘ గర్జన' అంటూ 1967 జూలైలో ఇక్కడి నక్సల్స్ ఊగిపోవడం ఎందుకు? చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఎంత భ్రమ కల్పించింది? 'భారతదేశంపై వసంత మేఘం గర్జించింది. డార్జిలింగ్ ప్రాంతంలోని విప్లవ రైతాంగం సాయుధ తిరుగుబాటు బావుటానెగరవేసింది. భారత కమ్యూనిస్టు పార్టీలోని ఒక విప్లవ గ్రూపు నాయకత్వంలో గ్రామీణ విప్లవ సాయుధ పోరాటం ప్రారంభమైంది. భారత ప్రజల విప్లవ పోరాటంలో ఇది బ్రహ్మాండమైన ప్రాధాన్యతను సంతరించుకోబోతోంది.

ఈ పోరాటం భారత అభివృద్ధి నిరోధకుల్లో భయోత్పాతాన్ని సృష్టించింది.' ఎంత పెద్ద అబద్ధం! అయితే 1975లో అత్యవసర పరిస్థితి వేళ కేంద్రం నిషేధించిన నక్సల్ గ్రూపులు అక్షరాలా 26. కానీ ఇప్పుడు అక్కడెక్కడా ఆ సిద్ధాంతం జాడ నామమాత్రంగా కూడా లేదు. వాటిలో ఎవరిదీ వసంతం? ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌ను గిరిజనులకు వ్యతిరేకంగా కేంద్రం జరుపుతున్న హత్యాకాండగా చిత్రించడం హక్కుల నాయకుల నీచత్వానికి పరాకాష్ట. ఇందుకు ఒక్క ఆధారం కూడా చూపకుండా మాట్లాడుతున్నారు. నక్సల్స్ చనిపోతే అది విజయంగా భావించడం ఏమిటి? మోదీ, అమిత్ షా భద్రతాబలగాలను అభినందించడం ఏమిటి? ఇదేమి సంస్కారం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నవారికి ఒక ప్రశ్న. దంతేవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది చనిపోతే పండుగ చేసుకోవడం ఏమిటి? అని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థులను కూడా వీళ్లు ప్రశ్నించగలరా? ఎవరి ప్రాణం తీసే హక్కు అయినా ఎవరికీ ఉండదు అని గగ్గోలు పెడుతున్నారు కాబట్టి ఈ ప్రశ్న.

అడవులలో తుపాకీ పడగ నీడలో గిరిజనుల ఆక్రందనలు, అడవి మాటున మహిళా మావోలపై జరిగిన లైంగిక వేధింపులు దాచేస్తూ హక్కుల కార్యకర్తలు మాట్లాడవచ్చు. ఉద్యమం మీది కులం ముద్రను దాచే ప్రయత్నమూ చేయవచ్చు. కానీ అవి చిదంబర రహస్యాలే. అరుంధతీ రాయ్ వంటి వాళ్లు నక్సల్స్ గన్నులు పట్టిన గాంధీలంటూ చెత్త ప్రకటనలు చేయవచ్చు. ఇలాంటివి నక్సల్స్ మీద వైముఖ్యం పెంచేవే. అమరులను చేయగలిగేవి కావు.

**కొసమెరుపు:** ఛత్తీస్‌గఢ్ ఖాళీ అయింది. ఇప్పుడు మహారాష్ట్రకు కేంద్రం దృష్టి మళ్లించింది.

**– జాగృతి డెస్క్**



## 'నగ్జలైట్లకు చైనా పూర్తి మద్దతు'

'చైనా కమ్యూనిస్టు పార్టీ, చైనా ప్రభుత్వము తమ పత్రికల ద్వారా, రేడియో ద్వారానూ అదే పనిగా ప్రచారం చేయడం మూలంగా నగ్జలైట్ల కుహనా విప్లవ అతివాద దుందుడుకు థీసిస్‌కు ఒక రకమైన 'విప్లవ సువాసన' అంటింది. దానితో వారు తమ ఈ అద్భుతమైన విప్లవంలోకి అనేక మంది సమరశీల విద్యార్థులను, యువకులను, పెటీ బూర్జువా మేధావులను ఆకర్షించగలిగారు.'

సీపీఎం నాయకుడు **'మాకినేని బసవపున్నయ్య రచనల సంకలనం'** (ప్రజాశక్తి, ఏప్రిల్ 2011)లోని 236వ పేజీలోని పేరా ఇది. 'నగ్జలిజం–దాని రూపాంతరాలు' అన్న వ్యాసంలో ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నగ్జలైట్ల కార్యకలాపాల తాజా పరిణామాలను పరిశీలించిన చిత్తశుద్ధి గల ప్రతి ఒక్కరికీ రైతాంగ గెరిల్లా యుద్ధమనీ, వ్యవసాయ విప్లవమనీ, ప్రజాయుద్ధమనీ ఇలా మాట్లాడినవన్నీ వట్టి బూటకమని స్పష్టంగా తోచకమానదు. స్కూళ్లపై, కాలేజీలపై, గ్రంథాలయాలపై బాంబులను వేయడం, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన– ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కి చెందిన విద్యార్థి, యువజన, కిసాన్, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను హత్య చేయడం, పోలీసు వారినీ, సివిలియన్ ఆఫీసర్లను చంపడం, స్వార్థపర వ్యక్తులు గాని, పార్టీలు గాని డబ్బిస్తే ఎవరినైనా చంపడానికి సిద్ధపడటం–అవి వారి నిత్య కార్యకలాపాలుగా పరిణమించాయి' (పే.238) అని రాశారాయన. నగ్జలైట్ల కార్యకలాపాలకు ఎవరూ ఉత్తేజితులు కాకపోవడం వల్ల 'తమలోకి పనీపాటా లేని వారందరినీ పట్టణాల్లోనూ, నగరాల్లోనూ వుండే సంఘ వ్యతిరేక గూండాలను మూకుమ్మడిగా చేర్చుకున్నారు' అన్నారు బసవపున్నయ్య.

ఆది నుంచి నక్సలైట్లు ఎన్నికల బహిష్కరణ నినాదం ఇస్తూనే ఉన్నారు. రాజీవ్‌గాంధీకి లోక్‌సభలో (కారణాలు ఏమైనా) 402 స్థానాలు లభించినప్పుడు, ఎన్‌టీఆర్‌కు శాసనసభలో 202 స్థానాలు లభించినప్పుడు ఎన్నికల బహిష్కరణ పిలుపునిచ్చారు. ఇది ఇప్పటికీ కొనసాగుతున్నది. ఇదే అంశాన్ని బసవపున్నయ్య (పే.239) విశ్లేషించారు. '1968–70 మధ్య బూర్జువా వర్గం మన దేశంలో ఆరు రాష్ట్రాల్లో మధ్యంతర ఎన్నికలు జరిపింది. ఆ ఎన్నికలలో నూటికి 70 నుంచి 80 శాతం మంది వరకూ వోటింగులో పాల్గొ న్నారు. అయినప్పటికీ వారు గ్రుడ్డిగా ఎన్నికలను బహిష్కరించాలనే నినాదాన్నే పునశ్చరణ చేస్తూ ఇప్పటికీ ఎన్నికలు కాదు, సాయుధ పోరాటమే మార్గమంటారు!' అని విమర్శించారు.

## ఎంఎల్ 'పార్టీ కూడా ఒక 'కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపే'

'దళిత స్త్రీవాద ఉద్యమాలు వలన పార్టీలో అంతర్గత సమస్యలు తలెత్తాయి. ఈ ఉద్యమాలు రాకముందు సమాజంలోని అసమానతలు పార్టీలో వ్యక్తమైనా ఎవ్వరూ పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు పార్టీలోని స్త్రీలు, దళిత బహుజనులు ఈ అసమానతలను ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఏ దళిత–బహుజనుల విముక్తికై పార్టీ కృషి చేస్తున్నదో ఆ శ్రేణులకు చెందిన వారే నాయకత్వ స్థానంలో లేకపోవటానికి అసమానతలే కారణమని దళితవాదులు అంటున్నారు. అలాగే స్త్రీలు పార్టీ లోపల కూడా స్త్రీల పట్ల వివక్షత కొనసాగుతున్నదని, కుటుంబంలాగా పార్టీ కూడా ఒక 'కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపేనని' విమర్శిస్తున్నారు. పార్టీలు అంతర్గత నిర్మాణాన్ని ప్రజాస్వామ్య విలువల ఆధారంగా పునర్ వ్యవస్థీకరించుకోవాలని ఈ విమర్శలు స్పష్టం చేస్తున్నాయి. అందుకుగాను వివిధ ఆధిపత్య వ్యవస్థలను కూలదోసి వాటి వలన ఉత్పన్నమయ్యే అసమానతలను రూపుమాపాలి.'

**('మూడు దశాబ్దాల నక్సల్బరీ గమ్యం గమనం'/1998/ పర్‌స్పెక్టివ్/పే 27)**

# 'అన్న'ల అరాచకాలకు

నాయకత్వం మారడం అంటే హింసాత్మక దృక్పథాన్ని మరింత పెంచడంగానే మావోయిస్టు పార్టీలో కనిపిస్తుంది. నంబాల నాయకత్వం వహించిన తరువాత అనేక భయానక దుర్ఘట నలు జరిగాయి. అడవి మందుపాతరల మయమయింది. ఇదంతా నంబాల నైపుణ్యమే. 1987లో మధ్యప్రదేశ్‌లోని బస్తర్ అడవులలో పేలుడు పదార్థాల ప్రయోగంలో అనుభవం సంపాదించారాయన. ఎల్‌టీటీఈ ద్వారా శిక్షణ పొందారు. 1990 నాటికి నంబాల ఉన్నత స్థాయి నాయకత్వానికి వచ్చారు. పీపుల్స్‌వార్‌కు గుండెకాయ వంటి దండకారణ్య కమిటీ కార్యదర్శిగా బాధ్యత చేపట్టారు. అలిపిరి పేలుడు, 2008లో ఒడిశా నాయగఢ్‌లో భద్రతా బలగాల శిబిరంపై దాడి చేసి వేయికి పైగా ఆయుధాలను ఎత్తుకెళ్లిన ఘటనకు వ్యూహం నంబాలదేనని చెబుతారు. దంతేవాడ జిల్లాలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మూకుమ్మడి హత్యకు కూడా ఆయనే వ్యూహకర్త. సాల్వాజుడుం పేరుతో నక్సల్స్ వ్యతిరేక ఉద్యమం లేవదీసిన ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నాయకుడు మహేంద్ర కర్మా హత్యలోను నంబాలకు పాత్ర ఉంది.



**మృతుల సంఖ్య 76**
**ఏప్రిల్ 6, 2010**

చరిత్రలో భద్రతా బలగాల మీద అతి పెద్ద దాడిగా ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లా చింత ల్నార్ గ్రామంలో దాడిని గురించి చెబుతారు. ఇందులో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సుకు చెందిన 74 మంది, ఇద్దరు పోలీసులు కన్ను మూశారు. ముక రానా అడవులలో, ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌కు 540 కిలోమీటర్ల

## బలిమెల దురాగతం



**మృతుల సంఖ్య 37**
**జూన్ 29, 2008**

ఏవోబీగా పేర్గాంచిన ఆంధ్ర-ఒడిశా సరిహద్దులలోను ఒకప్పుడు నక్సల్స్ ప్రభావం అత్యంత ప్రమాదకరంగా ఉండేది. అక్కడ వారు ఎంత పటిష్టంగా ఉన్నారో తెలియ చేస్తుంది బలిమెల ఘట్టం. 37 మంది భద్రతా బలగాల సభ్యులు చనిపోయారు. ఇందులో నక్సల్ వేటకోసం సృష్టించిన (1980) గ్రేహౌండ్స్ సభ్యులు కూడా ఉన్నారు. సీలేరు తీరంలో ఉన్న బలిమెలలో ఈ దురాగతం జరిగింది. మల్కనగిరి జిల్లాలో గాలింపు చర్యలు చేపట్టి తిరిగి లాంచీలలో తిరిగి వస్తున్న 60 మంది మీద నక్సల్స్ దాడి చేశారు. వారు ప్రయాణించిన లాంచీ ఎక్కడ మునిగిపోయిందో తెలియడానికి, మృతదేహాలను వెలికి తీయడానికి మూడురోజులు పట్టింది. మళ్లీ జూలై 16,2008న మల్కనగిరిలోనే మందు పాతర పేల్చి 21 మంది భద్రతా బలగాలను నక్సల్స్ చంపారు. చాలా విషాదంగా బలిమెల దుర్ఘటనలో మరణించిన హరి కుల్దీప్ భార్య కమలా కుల్దీప్ భర్తకు నివాళి ఘటిస్తూనే గుండాగి చనిపోయారు. బలిమెలకు ప్రతీకారం అన్నట్టు కొంచెం ఆలస్యమైనా భద్రతా బలగాలు అక్టోబర్ 24, 2016న మల్కనగిరి జిల్లాలో, బెజ్జంగి వద్ద రామదుగులో ఎన్‌కౌంటర్ జరిపి 31 మంది నక్సల్స్‌ను కాల్చి చంపారు.



## అలిపిరి అఘాయిత్యం

**అక్టోబర్ 1, 2003**

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేంకటేశ్వరస్వామికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి వెళుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హత్య చేయడానికి పీపుల్స్ వార్ గ్రూప్ పెద్ద ప్రయత్నమే చేసింది. కొండ అంచుగా పేర్కొనే అలిపిరి టోల్‌గేట్ వద్ద ఐయిడీలు ఏర్పాటు చేసి ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చి, ఆయనను చంపాలని అనుకున్నారు. ఆయన కాలర్ బోన్ విరిగింది. ప్రేలుడు శబ్దం రెండు కిలోమీటర్ల వరకు వినిపించింది. ఆయనతో ఉన్నవారు కూడా తీవ్రంగానే గాయపడ్డారు. ముఖ్యమంత్రి వెంట ఉన్న మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, శాసనసభ్యుడు చదలవాడ కృష్ణమూర్తి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి కూడా గాయపడ్డారు. అలిపిరి వద్ద ప్రధాన ప్రవేశమార్గం

# ఆనవాళ్లు...



## దంతేవాడ ఊచకోత

దూరంలో ఈ దుర్ఘటన జరిగింది. వేకువ 5.30 ప్రాంతంలో ఇది జరిగింది. యూపీఏ హయాంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రారంభించిన కొద్ది కాలానికే ఈ ఉదంతం జరిగింది. కొండలలో మాటు వేసిన దాదాపు వేయి మంది మావోయిస్టులు (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్(ఐయీడీ, మందుపాతర) పేల్చారు. ఈ ఘటనలో భద్రతా బలగాల భౌతిక కాయాలను ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫోటోలు అందుకు సాక్ష్యం చెబుతాయి. భౌతికకాయాల పట్ల కనీస మర్యాద చూపాలి అని కాకిగోల చేస్తున్న పెద్ద పెద్ద ప్రొఫెసర్లు (అర్బన్ నక్సల్స్) దీని గురించి చెప్పాలి.



## మహేంద్రకర్మా హత్య

**మృతులు 24**

**మే 25,2013**

మహేంద్ర కర్మా ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రముఖుడు. నక్సలిజానికి వ్యతిరేకంగా సాల్వాజుడుం స్థాపించారాయన. దీని మీద విపరీతమైన దుష్ప్రచారం చేశారు. కర్మాను దర్భా లోయలో మందుపాతర పెట్టి చంపారు. ఆయనతో పాటు మరొక 23 మంది కూడా ఆ మందుపాతరకు బలయ్యారు. వీరిలో అధికులు ఎన్నికల ప్రచారాన్ని ముగించుకు వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు. ఎంపీ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి వీసీ శుక్లా, పీసీసీ నాటి అధ్యక్షుడు నందకుమార్, ఆయన కుమారుడు మాజీ ఎంఎల్ఏ ఉదయ్‌కుమార్‌లతో కలిపి మొత్తం 32 మంది గాయపడ్డారు. కర్మా హత్య తరువాత మావోయిస్టులు పాటలు పాడుతూ నృత్యాలు చేయడం చూసి విస్తుపోయామని మరొక కాంగ్రెస్ కార్యకర్త సత్తార్ అలీ చెప్పాడు. మొదట మావోయిస్టులు మందుపాతర పేల్చి తరువాత, క్షతగాత్రులపై కాల్పులు జరిపారు. నంబాల ఎన్‌కౌంటర్‌కు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అభినందనలు తెలియచేయడం ఏమిటని పేలుతున్న వాళ్లు, కర్మా అనే గిరిజన నేతను చంపిన సందర్భంగా పాటలు పాడుతూ నృత్యాలు చేసిన మావోయిస్టులను ఏమంటారు?

దాటిన తరువాత భయానకంగా క్లైమోర్ మందు పాతరలు పేలాయి. దీనితో బులెట్ ప్రూఫ్ వాహనమే అయినప్పటికీ కుడివైపు మధ్య భాగం నుంచి ముందు భాగమంతా ఘోరంగా దెబ్బతిన్నది. అయితే చంద్రబాబు ఎప్పుడూ ఎడమవైపు కూర్చుంటారు. ఆ రోజు జామర్‌ను కొండపైకి తీసుకువెళ్లనందున ఈ ప్రమాదం జరిగింది. తనను ఆ స్వామివారే రక్షించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తొమ్మిది శక్తిమంతమైన బాంబులు అమర్చారని తరువాత బయటపడింది. అంతకు ముందురోజే అనంతపురం జిల్లాలో ఇద్దరు కానిస్టేబుళ్లను పీపుల్స్‌వార్ గ్రూప్ అపహరించి ఒకరిని చంపేసింది. కాగా చంద్రబాబు ప్రభుత్వం 12 మంది వార్ నక్సల్స్‌ను, రచయితల పేరుతో చెలామణి అవుతున్న వారి మద్దతుదారులను అరెస్టు చేసింది. 35 మంది మీద కేసు నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి గణపతి (ముప్పాళ్ల లక్ష్మణరావు), అగ్రనేతలు మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ), పాందురంగారెడ్డి (సాగర్), హరగోపాల్ (రామకృష్ణ) ఉన్నారు. పదకొండేళ్లు విచారణ జరిగింది.

## అరకు లోయలో



**సెప్టెంబర్ 23, 2018**

తెలుగుదేశం శాసన సభ్యుడు కిడారి సర్వేశ్వర రావు, అరకు మాజీ శాసనసభ్యుడు సివేరి సోమలను విశాఖ జిల్లా అరకు లోయలో కొందరు మావోయిస్టులు కాల్చి చంపారు. అక్కిరాజు నాయకత్వంలో ఇక్కడ దళాలు యథేచ్ఛగా సంచరించేవి.

# ఒకనాటి నక్సల్స్ విధ్వంసక కోట.. నేడు అభివృద్ధికి అడ్డా..!

**ఒకప్పుడు మావోయిస్టు ఉగ్రవాదంతో దెబ్బతిన్న ఛత్తీస్‌గఢ్ కొత్త పారిశ్రామిక విధానం ద్వారా గణనీయమైన పరివర్తన చెందుతోంది. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఏఐ డేటా పార్కుల నుంచి సెమీకండక్టర్ యూనిట్ల వరకు రాష్ట్రం ఉత్పాదకత, ఆవిష్కరణలకు ఒక శక్తి కేంద్రంగా ఆవిర్భవిస్తోంది.**




ఒకప్పుడు మావోయిస్టు టెర్రరిజం, నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లకు పర్యాయపదంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ ప్రస్తుతం పారిశ్రామికాభివృద్ధి, ఆవిష్కరణలకు కేంద్రంగా అభివృద్ధి చెందుతూ తన చరిత్రను సొంతంగా రాసుకుంటోంది. నవంబర్ 1, 2024 నుంచి అమలులోకి వచ్చిన పరివర్తనాత్మక పారిశ్రామిక అభివృద్ధి విధానం రాష్ట్రానికి రూ.4.5 కోట్ల లక్షల విలువైన పెట్టుబడులను తీసుకురావడంలో ఒక ఉత్ప్రేరకంగా నిలిచింది. రాష్ట్రాన్ని ఉత్పాదకత, సాంకేతికత, సేవల రంగంలో అభివృద్ధి చెందుతున్న శక్తి కేంద్రంగా నిలిపింది. ఓ వైపు భద్రతా దళాలు నక్సలిజాన్ని అరికట్టడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నప్పటికీ, మరో వైపు వ్యూహాత్మక సంస్కరణలు, వ్యాపార సౌలభ్యతపై దృష్టి చోదకంగా చోటుచేసు కుంటున్న ఈ మార్పు ఛత్తీస్‌గఢ్ ఆర్థిక యవనికను పునర్నిర్వచిస్తోంది.

**సరికొత్త పారిశ్రామిక వేకువ**

ఛత్తీస్‌గఢ్ పారిశ్రామిక పునరుజ్జీవనం మైలురాళ్లు అనదగ్గ రెండు పరిణామాల ద్వారా గుర్తింపు పొందింది. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి మే నెల మొదట్లో దేశంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ ఆధారిత డేటా సెంటర్‌కు నవ రాయ్‌పూర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ సిటీ ఓ టెక్నాలజీ హబ్‌గా అవతరించడానికి అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నది. అంతకు మునుపు ఏప్రిల్ మాసంలో రాష్ట్రంలో మొట్టమొదటి గల్లియమ్ నైట్రైడ్ (జీఏఎన్) ఆధారిత సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ప్రారంభించారు. చెన్నయ్ కేంద్రంగా పనిచేస్తున్న పోలిమాటెక్ రూ.1,143 కోట్లతో ఈ యూనిట్‌ను నెలకొల్పింది. ఇందులో అదనంగా రూ.10 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టడానికి ప్రణాళికలు చేస్తోంది. ఛత్తీస్‌గఢ్‌కు ఇప్పటిదాకా బొగ్గు, ఇనుము, బాక్సైట్ అనేవి సంప్రదాయబద్ధమైన బలాలుగా ఉంటున్నాయి. కొత్తగా వచ్చిన ఈ రెండు ప్రాజెక్టులు మార్పు దిశగా ఛత్తీస్‌గఢ్ ఆకాంక్షను నెరవేరుస్తున్నాయి.

భారతీయ జనతా పార్టీ - బీజేపీ 2023 ఎన్నికల మ్యానిఫెస్టోలో ముఖ్యమైన రాష్ట్ర నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానం వీటికి సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకమైన పాత్రను పోషించింది. ఈ విధానం అమలు చేసిన ఆరు నెలల్లోనే రూ.4.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు అవగాహన ఒప్పందాలు(ఎంఓయూలు) కుదిరాయి. ఇది 2023-2024 సంవత్సరానికి ఛత్తీస్‌గఢ్ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి - జీఎస్‌డీపీ రూ.5.09 లక్షల కోట్లకు దరిదాపుల్లో ఉంది. ఈ పెట్టుబడులు సాకారమైన పక్షంలో అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రెట్టింపు చేయ గలవు. ఇంకా చెప్పాలంటే, రాష్ట్రంలోకి మూలధన ప్రవాహం గణనీయమైన ఆర్థిక పురోగతిని సూచిస్తోంది.

ఓ వైపు ఛత్తీస్‌గఢ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులు విసురుతున్న సవాల్‌ను సమర్థ మంతంగా ఎదుర్కుంటోంది. మే నెల మొదట్లో తెలంగాణ సరిహద్దుకు సమీపంలో వారాలపాటు జరిగిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో 31 మృత దేహాలను భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్నాయి. మార్చి 31, 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తా మని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఇచ్చిన హామీకి అనుగుణంగా మే 21న నారాయణపూర్‌లో అదనంగా 27 మంది మావోయిస్టులను హత మార్చారు.

ఛత్తీస్‌గఢ్ పరిశ్రమల మంత్రి లఖన్ లాల్ దేవాంగన్ మీడియాతో మాట్లాడుతూ ఓ డబుల్ ఇంజన్ ప్రభుత్వం చూడ్డానికి ఇలాగే ఉంటుంది అని అన్నారు. కేంద్రం భద్రతను చూసుకుంటోంది. మేము రాష్ట్రస్థాయిలో అభివృద్ధిని నడిపిస్తున్నాం అని ఆయన తెలిపారు. భద్రత, ఆర్థిక పురోగతితో కూడిన ఈ ద్వంద్వ దృష్టి ఛత్తీస్‌గఢ్‌కు సంఘర్షణతో నిండిన ప్రాంతంగా తనపై పడిన మచ్చను చెరిపేసుకోని పెట్టుబడులకు అనుకూలమైన ఒక గమ్యస్థానంగా తనను తాను నిరూపించుకోవడానికి వీలు కల్పించింది.

**విధాన రూపకల్పన**

పారిశ్రామిక అభివృద్ధి విధానం ఒక కచ్చితమైన ప్రణాళిక నుంచి పురుడు పోసుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి సాయి ఛత్తీస్‌గఢ్ అనుకూల తలు, ప్రతికూలతలకు తగ్గట్టుగా ఒక విధానాన్ని రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ పారిశ్రామిక సంఘాలను సంప్రదించింది. పొరుగు రాష్ట్రాల విధానాలను సమీక్షించింది. ఒక సమగ్రమైన విధానాన్ని నిర్ధారించడానికి శాఖల వారీగా అధికారులను రంగంలోకి దించింది. ఇదే విషయమై ప్రజా సంబంధాల కమిషనర్ రవి మిట్టల్ మాట్లాడుతూ ఇనుము, బొగ్గు, బాక్సైట్‌లో మా సామర్థ్యాన్ని వినియోగించుకుంటూనే నవశకపు పరిశ్రమలలోకి విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు.

ఈ విధానం ఉక్కు, సిమెంట్ వంటి కీలకమైన రంగాలకు ప్రాధాన్యం ఇస్తూనే ఫార్మా, టెక్స్‌టైల్స్, ఆగ్రో- ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఏఐ, రోబోటిక్స్, ఐటీ, డేటా సెంటర్లు వంటి రంగాలకూ ఊతమి స్తోంది. ఈ రంగాల్లో శైశవ దశలో ఉన్న పరిశ్రమలు వృద్ధి చెందడానికని మెరుగైన ప్రోత్సాహకాలను అందుకుంటున్నాయి.

ఇదే విషయమై రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి డిప్యూటీ డైరెక్టర్ కేకే శ్రీవాస్తవ మాట్లాడుతూ ఉపాధి కల్పన ప్రత్యేకించి సేవల రంగంలో విధానం దృష్టిని ప్రధానంగా ప్రస్తావించారు. సేవల రంగానికి

ఉద్యోగాలను సృష్టించడంలో అపారమైన సామర్థ్యం ఉన్నదనే విషయాన్ని తాము గుర్తించినట్టు తెలిపారు.

కొత్త విధానం సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 34 పారిశ్రామిక పార్కులను నెలకొల్పింది. జాంజ్‌గిర్–చంపాలో ఒక ఫార్మాస్యూటికల్ పార్క్, స్మార్ట్ ఇండస్ట్రియల్ పార్క్ సహ మరో నాలుగు పార్కులు ప్రణాళిక దశలో ఉన్నాయి.

**అవగాహన ఒప్పందాల కార్యాచరణ**

గతంలో అవగాహన ఒప్పందాలు ఎప్పటికీ కార్యరూపం దాల్చకుండా కాగితాలకే పరిమితమై పోయేవి. కానీ కొత్త విధానం పెట్టుబడికి ఆహ్వానాలు–ఐటీఎల్ఎస్ ద్వారా ఆచరణీయ



ఫలితాలకు మార్గం సుగమం చేస్తోంది. పెట్టుబడి దారులతో సమగ్రంగా సంప్రదింపులు జరిపిన తర్వాతనే స్పష్టత, నిబద్ధతను సంతరించుకున్న ఐటీఎల్ఎస్ రూపుదిద్దుకుందని మంత్రి దేవాన్‌గన్ తెలిపారు.

ఈ విధానం ప్రాజెక్టు కాలక్రమాలను వేగవంతం చేసింది. ఉదాహరణకు పాలీమాటెక్‌కు చెందిన సెమీకండక్టర్ యూనిట్ కేవలం మూడు నెలల్లోనే ప్రతిపాదన నుంచి పునాది రాయి వేసే దశకు చేరుకుంది. అదేవిధంగా, రాక్‌బ్యాంక్ డేటాసెంటర్స్ నిర్వహిస్తున్న ఏఐ ఆధారిత డేటా సెంటర్ పార్క్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,000 ఉద్యోగాలను సృష్టించడానికి సమాయత్తమవుతోంది. దీనికి మరింత ఊతమిస్తున్నట్టుగా రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ – బీఈఎంఎల్ హెవీ ఎర్త్ మూవింగ్ తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికని జాంజ్‌గిర్–చంపాలో ఎకరానికి రూ.1 టోకెన్ రేటుకు 100 ఎకరాలను కొనుగోలు చేసింది. ఇది మేక్ ఇన్ ఇండియాతో ముడిపడి ఉంటుంది. ఉపాధి కల్పనకు, పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతుంది. అదే విధంగా నవ రాయ్‌పూర్, మంగేలీలో యష్ ఫ్యాన్ అండ్ అప్లయన్సెస్, ఆదిత్య బిర్లా రెన్యూవబుల్స్‌కు భూమి కేటాయించారు.

**పర్యాటకానికి పరిశ్రమ హోదా**

ఛత్తీస్‌గఢ్ ప్రస్తుతం టెక్స్‌టైల్స్, ఐటీ, ఐటీ–ఆధారిత సేవలను(ఐటీయీఎస్) లక్ష్యంగా పెట్టుకుంది. ఏప్రిల్ మాసంలో ముఖ్యమంత్రి సాయి టెక్స్‌టైల్ పరిశ్రమలను ఆకర్షించడానికని భారత దుస్తుల తయారీ సంఘం–సీఎంఏఐతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి నవరాయ్‌పూర్‌లో ఫ్యాషన్ టెక్నాలజీ జాతీయ సంస్థ–ఎన్ఐఎఫ్‌టీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయినప్పటికీ పెట్టుబడుల ప్రతిపాదనలు అంత ప్రోత్సాహకరంగా లేవు. దీంతో టెక్స్‌టైల్ రంగంలో స్థిర మూలధన పెట్టుబడిపై ప్రోత్సాహకాలను 100 శాతం నుంచి 200 శాతానికి పెంచుతూ విధానాన్ని సవరించారు. దీనికి తోడు బొమ్మల తయారీ, గ్రాఫేన్, హైటెక్ వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ఆయుర్వేద ఔషధాలు వంటి కొత్త రంగాలకు విధానాన్ని వర్తింపజేశారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాలు ప్రత్యేక ప్యాకేజీలను అందుకుంటాయి. బస్తర్, సర్గుజాలో హోటళ్లు, రిసార్ట్‌లపై పెట్టుబడుల విధి విధానాల సడలింపుతో పర్యాటకం పరిశ్రమ హోదాకు ఎదిగింది.

**ఇంధన రంగానికి అగ్రతాంబూలం**

రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలలో ఇంధన రంగానికి రూ.3 లక్షల కోట్లు, థర్మల్ పవర్ ప్లాంట్లకు రూ.1 లక్ష కోట్లు వాటా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూలు) రూ.40 వేల కోట్లకు

గతంలో అవగాహన ఒప్పందాలు ఎప్పటికీ కార్యరూపం దాల్చకుండా కాగితాలకే పరిమితమై పోయేవి. కానీ కొత్త విధానం పెట్టుబడికి ఆహ్వానాలు–ఐటీఎల్ఎస్ ద్వారా ఆచరణీయ ఫలితాలకు మార్గం సుగమం చేస్తోంది. పెట్టుబడి దారులతో సమగ్రంగా సంప్రదింపులు జరిపిన తర్వాతనే స్పష్టత, నిబద్ధతను సంతరించుకున్న ఐటీఎల్ఎస్ రూపుదిద్దుకుందని మంత్రి దేవాన్‌గన్ తెలిపారు.

పైగా పెట్టుబడులు పెడతాయి. రూ.48 వేల కోట్లతో అదానీ పవర్ ప్రైవేట్ పెట్టుబడులకు నాయకత్వం వహిస్తోంది. జిందాల్ పవర్ ఎన్‌టీపీసీ గ్రీన్‌తో కలిసి రాయగఢ్‌లో రూ. 12,800 కోట్ల పెట్టుబడితో 1,600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో 2,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ నెలకొల్పాలనే ఆలోచనలో ఉంది.

**సానుకూలతలు, సవాళ్లు**

ఈ విధానం విజయవంతమైనప్పటికీ ప్రతిపాదనలకు కార్యరూపం ఇవ్వడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇది పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్యక్రమాలు చేపట్టినప్పుడు సర్వసాధారణంగా ఏర్పడే ఒక అవరోధం మాత్రమే. అయితే అందర్నీ కలుపుకొని పోవడం, దూసుకుపోయే తత్వాన్ని పరిశ్రమల శాఖ కలిగి ఉండడం ఒక సానుకూలమైన అంశం. తాజా విధానం ఇప్పటికే కార్యకలాపాలను సాగిస్తున్న పరిశ్రమలకు, కొత్తగా ఏర్పాటవుతున్న పరిశ్రమల మధ్య ఒక సమతూకాన్ని పాటిస్తుండటం ఒక స్వాగతించాల్సిన పరిణామం.

– జాగృతి డెస్క్



సీమాంతర ఉగ్రవాద, దేశ అంతర్గత వామపక్ష తీవ్రవాదానికి చుక్కపెట్టాలన్నది జాతి ప్రబల ఆకాంక్ష. దానిని గౌరవించిన కేంద్రప్రభుత్వం అంతర్జాతీయంగా, జాతీయంగా ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ రెండూ ఆధునిక యుద్ధతంత్రాలలో భాగమే. ఆత్మనిర్భరతకు నిదర్శనం. ఈ రెండింటి పరిణామాలను ప్రపంచ యుద్ధ చరిత్రలో సరికొత్త పంథాలుగా అంతర్జాతీయ, జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# మావోలు, మతోన్మాదులపై జమిలి దాడి

సీమాంతర ఉగ్రవాదంతో పాటు దేశంలో అంతర్గత వామపక్ష తీవ్రవాదాన్ని తుద ముట్టించేందుకు కేంద్రం ముప్పేట దాడులు కొనసాగిస్తోంది. దాయాది దేశానికిగుణపాఠం చెప్పడంతో పాటు, వచ్చే ఏడాది (2026) మార్చి 31 తేదీ నాటికి భారత్‌ను తీవ్రవాద రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పదేపదే చేసే ప్రకటనలకు పరిస్థితులు పదును పెడుతున్నాయని భావించవచ్చు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టల ఆపరేషన్ అందులో భాగమే. దాయాది దేశం కవ్వింపు చర్యలు, పెహల్గావ్‌లో పర్యాటకులపై మారణహోమానికి ఆపరేషన్ సిందూర్ తో ధీటుగా సమాధానం చెప్పింది.

'పాక్ అణ్వాయుధం ఉపయోగిస్తే 25 శాతం దేశ ప్రజలను కోల్పోయినా ఖాతరు చేయం. కానీ పాకిస్తాన్ సూర్యోదయం చూడదు' అన్న నాటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి మాటలను ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్‌తో ఆచరణలో చూపారు. అయితే నాటి ప్రధాని అన్న 'పాతిక' శాతం నష్టం లేకుండానే మోదీ దాయాది దేశం పెడపోకడలను నిలువరించారు. 'సిందూరం గన్ పౌడర్‌గా మారితే పర్యవసానం ఎలా ఉంటుందో శత్రువులు సహా ప్రపంచానికి అర్థమై ఉంటుంది. మన సైనిక దళాలు కేవలం 22 నిమిషాల్లో తొమ్మిది భారీ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసి, దాయాది దేశం పాకిస్తాన్‌ను మోకాళ్ల మీద నిలబెట్టాయి. ఇకపై పాక్ పాల్పడే ప్రతి ఉగ్రవాద చర్యకు ప్రతిచర్య అనివార్యం. ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదు. నేరుగా తలపడితే ఓటమి తప్పదని తెలిసే దొంగదెబ్బ తీయడానికి ఉగ్రవాదాన్ని ఎంచుకుంది. కానీ ఇక్కడ మోదీ ఉన్నాడన్న సంగతి విస్మరించినట్లుంది' అని మే 22న జైపూర్ బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు జాతి జనుల్లో అమిత విశ్వాసాన్ని పాదుకొలిపాయనడంలో సందేహం లేదు. 'సిందూర్ చర్య మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపివేసిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో దేశం గర్విస్తోందనీ అన్నారు.

'ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్నది దేశంలోని ప్రతిపౌరుడి సంకల్పం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం సంఘటితమైంది. ఆ మహమ్మారికి వ్యతిరేకంగా మన సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మన సైన్యం సరిహద్దు దాటి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో చూపిన పరాక్రమం మన దేశాన్ని ఉన్నతంగా నిలిపింది. ఆపరేషన్ సిందూర్ అంటే కేవలం ఒక సైనిక మిషన్ కాదు. అది మన సంకల్పం, ధైర్యాలకు ప్రతీక. దాని విజయంతో ప్రజల్లో దేశభక్తిభావం వెల్లివిరిసింది. త్రివర్ణ పతాకలు చేపట్టి సైన్యానికి అభినందనలు తెలిపేందుకు పల్లెల నుంచి మహా నగరాల వరకు కదలి వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంత ప్రభావితం చేసిందంటే... సైన్యంలో వలంటీర్లుగా చేరేందుకు ఎందరో యువకులు ముందుకు వచ్చారు. బిహార్ కతిహార్‌లో, యూపీ కుశీనగర్ సహా అనే నగరాల్లో ఆపరేషన్ సిందూర్ సమయంలో పుట్టిన శిశువులకు 'సిందూర్' అని పేరు పెట్టారు' అని గత నెల (మే) 25 నాటి మన్ కీ బాత్( మనసులోని మాట) ప్రసంగంలోనూ పేర్కొన్నారు.

కాగా, భారతదేశానికి అతి పెద్ద అంతర్గత శత్రువు మావోయిస్టు పార్టీయేనని పదమూడేళ్ల క్రితం అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ వ్యాఖ్యానించారు. పాలనా వ్యవస్థలోని లోపాల నుంచి, 'భూమికోసం భుక్తి కోసం' అనే నినాదాలతో మావోయిస్టు ఉద్యమం పుట్టింది. తుపాకీతోనే రాజ్యాధికారం సాధిస్తామంటూ పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరి అనే గ్రామంలో 1967 మేలో పురుడుపోసుకున్న తిరుగుబాటు తెలుగురాష్ట్రాలకు విస్తరించింది. దశాబ్దంన్నర క్రితం నాటికి 20 రాష్ట్రాల్లో దాదాపు 225 జిల్లాలను తీవ్ర ప్రభావితం చేయగల స్థాయిలో ఆ ఉద్యమం విస్తరించింది.

అదే సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో 'ఆపరేషన్ గ్రీన్ హంట్' ప్రారంభించింది. ఎంతటి బలగాన్నైనా ఎదిరి నిలుస్తామన్న వామపక్ష తీవ్రవాదుల సవాల్‌తో 'ప్రగతి కోసం శాంతి కోసం భద్రత' అనే భావనతో ఉక్కుపాదం మోపేందుకు దృఢంగా సంకల్పించింది. '2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్' లక్ష్యం అలా పుట్టిందే. ఆ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ ఆరంభించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగించిన దాడుల్లో సుమారు ఏడాదిన్నర కాలంలో 350 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్–బీజాపూర్ అడవుల్లో మే 21న జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణం కీలక పరిణామంకాగా, కగార్ ఆపరేషన్‌లోనే ఇది ప్రధాన ఘట్టంగా కేంద్ర హోం మంత్రి సహా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

–జాగృతి డెస్క్



**Dr. G. Suryanarayana Raju**
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience



**Dr. D. Raghunadharao**
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

# Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.

www.asvinshospitals.com Ph: +91 94404 45775

**40+ Years of Oncology Expertise**
**Over 7,00,000 Patients Treated**
**75,000 Successful Surgeries**
**99% Success Rate**

ASVINS
Specialty Hospitals
Care • Cure • Comfort



## SERVICES

**SURGICAL SPECIALTIES:**
- Anaesthesiology
- Breast Surgery
- Bone & Soft Tissue Tumors
- Gynaecology & Gynaec Oncology
- Head & Neck Oncology
- Minimal Access Surgery
- Neurosurgery
- Plastic & Reconstructive Surgery
- Surgical Oncology
- Thoracic Oncology
- Transplant Surgery
- Urology, Andrology & Endo Urology
- Vascular Surgery

**MEDICAL SPECIALTIES:**
- Bone Marrow Transplant
- Cardiology
- Chest Medicine
- Endocrinology
- Gastroenterology
- Hematology & Hemato Oncology
- Internal Medicine
- Intensive Care
- Medical Genetics
- Medical Oncology
- Nephrology & Dialysis
- Neurology
- Orthopaedic & Rheumatology

**Book Your Consultation Now +91 9440445775**

**We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries**

**We Expertise in Treating All Cancers** **Expert Treatment At Affordable Prices**

SCAN ME

# అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్



ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
**డా॥ జి సూర్యనారాయణ రాజు**
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్



ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
**డా॥ రమణి GSV**
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

**ప్రతి నెల మొదటి ఆదివారం**



ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
**డా॥ గెంటే. విక్రమ్ కుమార్**
MBBS, MD ఇమ్యునో-హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

**ప్రతి నెల రెండవ ఆదివారం**

**ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.**

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతుక్రమం తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

**అభినవ్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్,**
**ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 224338**

ఉదయం
గం॥ 10:30 ల
నుండి
గం॥ 2:00 ల
వరకు

బ్లడ్ క్యాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేట్‌లెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసికలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

**లోటస్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్,**
**ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 230555**

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

**94404 45775** అపాయింట్మెంట్ కొరకు **సీత : +91 9618161032**

# మిగిలినవారు కూడా లొంగిపోవా




**'బసవరాజు (నంబాల కేశవరావు)ను భద్రతా బలగాలు భౌతిక నిర్మూలించిన సంగతి చాలామంది నమ్మలేకపోయారు. అందుకే దేశమంతా ఆ వార్త వినగానే దిగ్భ్రాంతికి గురైంది. ఆయనను చుట్టుముట్టే చర్య మే 18న ఆరంభమై 21న ముగిసింది. చివరికి బసవరాజు, మరొక 26 మంది నక్సల్స్ ఎదురుకాల్పులలో చనిపోయారు. ఇది అబూజ్‌మడ్‌లోని కుడ్మెల్–కల్ఫాజ్–జట్లూరు ప్రాంత అడవులలో జరిగింది. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ చర్యకు ఇది పరాకాష్ట. అయితే మొత్తంగా నక్సల్ రహిత భారత్ అనే లక్ష్యం మాత్రం వచ్చే సంవత్సరం మార్చికి నెరవేరుతుందని అంతా భావిస్తున్నా, అంతకు ముందే అది చోటు చేసుకోవచ్చు.' అని చెప్పారు, బస్తర్ రేంజ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సుందరరాజ్ పట్టిలింగం. ఇప్పుడంతా కర్రెగుట్ట ఎన్‌కౌంటర్‌గా చెబుతున్న ఘటనకు, బస్తర్ కేంద్రంగా నక్సల్స్ మీద ఆరంభమైన యుద్ధానికి నాయకత్వం వహించిన 2003 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సుందరరాజ్ గడచిన 25 ఏళ్లుగా బస్తర్ రేంజ్‌లోనే పనిచేస్తున్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ భద్రతా బలగాలు నక్సల్స్ మీద సాగించిన వ్యతిరేక చర్యలలో బసవరాజు అంతం అత్యంత కీలకమైనదని వ్యాఖ్యానించారు. ఏఎన్ఐ, న్యూస్‌లాండ్రీ వార్తా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.**

బసవరాజు మరణం నక్సల్స్ గదాఘాతమేనని సుందరరాజ్ వ్యాఖ్యానించారు. ఈ మరణంతో సంస్థ నిర్వీర్యం కావడం తథ్యమని అన్నారు. నక్సల్స్‌కు ఉన్న తిరుగుబాటు అనుభవం, విధ్వంసక నైపుణ్యం మనకు తెలిసినా దీనితో వామపక్ష ఉగ్రవాదం తుదిశ్వాస వీడక తప్పదని అన్నారు. నక్సల్స్ చర్యల సామర్థ్యం పాతాళానికి వెళ్లిపోతుందని అభిప్రాయపడ్డారు. అలా అని మాకు చంపి ఆనందించే పైశాచిక లక్షణం ఏమీ లేదు. ఇది యుద్ధం. వారు దాడి చేస్తే మేం ప్రతిదాడి చేయకతప్పదు. ప్రతిదాడి చేయకుంటే మేం బతకం. ఇక సీనియర్ నాయకులు కొద్దిమంది మిగిలి ఉన్నారు. వారంతా వచ్చి లొంగిపోవడానికి ఇది మంచి సమయం అని సుందరరాజ్ అన్నారు. నక్సల్స్‌ను లొంగుబాటుకు ప్రోత్సహించకుండా చంపడానికే బలగాలు ప్రాధాన్యం ఇస్తున్నాయన్న ప్రచారాన్ని సుందరరాజ్ తిరస్కరించారు. పెద్ద నాయకులంతా 60–70 మధ్య వయస్కులే. వారు లొంగిపోతే మేం స్వాగతిస్తాం. కానీ అహం, పిడివాదం వారిని లొంగుబాటుకు సిద్ధం కానీయడం లేదని అనుకుంటున్నాను అన్నారు. ఇంకా అడవులలోనే ఉంటాం, హింసాత్మక చర్యలను ప్రోత్సహిస్తామంటే, ఎప్పటికీ సమాజానికి బెడదగానే ఉండిపోవాలనుకుంటే మాత్రం ప్రభుత్వం అంగీకరించదు అని కూడా ఆయన హెచ్చరించారు. మార్చి 2026 తరువాత మావోయిజం ఉండదు అన్న ప్రకటన తరువాత నంబాల కేశవరావు, వివేక్ చంద్రియాదవ్ (ప్రయాగ్), రామచంద్రారెడ్డి (చలపతి)లను భద్రతా బలగాలు తుదముట్టించాయని సుందరరాజ్ గుర్తు చేశారు.

కర్రెగుట్ట ప్రాంత నక్సల్ ఏరివేత చర్యకు ఆపరేషన్ కగార్ అన్న పేరును భద్రతా బలగాలు ఏనాడూ అధికారికంగా ప్రకటించలేదని, ఇది మీడియా సృష్టి అని, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దులలోని కర్రెగుట్టలో ప్రారంభించిన 21 రోజుల ఏరివేత చర్యకు మాత్రమే తాము ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ అని పేరు పెట్టామని సుందరరాజ్ తెలియచేశారు. 2024 వరకు చాలా ఆపరేషన్‌లు జరిగినా వేటికీ పేరు పెట్టలేదు. కానీ నక్సల్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసే పని చిరకాలంగా సాగుతున్న మాట నిజమని అన్నారాయన. అయితే ఇటీవలనే ఆ పనిలో చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించామని, నక్సల్ తిరుగుబాటు ఆగేది కాదని, ఆ హింసకు అడ్డే లేదని ఇవి కొనసాగుతూనే ఉంటాయని ఇటీవలి కాలం వరకు ఉన్న అభిప్రాయాలు ఇప్పుడు చతికిలపడ్డాయని ఆయన అన్నారు. ఈ విజయాలు భద్రతా బలగాల ఆత్మ స్థైర్యాన్ని పెంచడమే కాదు, నక్సలిజాన్ని కూడా అంతం చేయవచ్చునన్న నమ్మకం ప్రజలలోను వచ్చింది. మా ప్రత్యేక దళాలు డీఆర్‌జీ(బస్తర్ ఫైటర్స్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా యూనిట్ అన్నీ క్షేత్రస్థాయిలో సమన్వయంతో, అవిశ్రాంతంగా పోరాడాయి.

ఇదెలా సాధ్యమైందంటే, ఇంతకు ముందు కాకులు దూరని కారడవుల వంటి చోట కూడా బలగాలు వెళ్లడానికి మౌలిక వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ఒక్క 2024 సంవత్సరంలోనే 30 శిబిరాలు ఏర్పాటు చేశారు. 2025 తొలి నాలుగు మాసాలలో మరొక 12 ఏర్పాటు చేశారు. ఇప్పుడు 17 నెలల్లో 42 శిబిరాలు ఏర్పాటు చేయగలిగితే, గతంలో మాత్రం 12 నుంచి 14 మాత్రమే ఉన్నాయి. ఇవి కేవలం భద్రతా బలగాల శిబిరాలు, బసలు అనుకుంటే పొరపాటు. ఛత్తీస్‌గఢ్‌లో సామాజిక మార్పు తేవడం కూడా వీటి ఉద్దేశం. రోడ్లు వేయడంలో సిబ్బంది సహకరించింది. సుదూర

## లని కోరుతున్నాం!

ప్రాంతాలకు రవాణా ఏర్పాటయింది. ఒకప్పుడు అబూజ్‌మడ్ అంటే నక్సల్స్‌కే పరిమితమైన కీకారణ్యం. ఇప్పుడు అలా కాదు. అక్కడ కొంత అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో సాధించిన మరొక విజయం 130 డి జాతీయ రహదారి నిర్మాణం. ఇది మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఛత్తీస్‌గఢ్‌లను కలుపుతుంది.

2024 నుంచి ఎంతమంది లొంగిపోయారు?

గడచిన 17 మాసాలలో నక్సల్ వ్యతిరేక చర్యలు చాలా తీవ్రమయ్యాయి. దీనితో అటు మరణాలు, ఇటు లొంగుబాట్లు కూడా ఎక్కువయ్యాయి. 2023లో బస్తర్ రేంజ్‌లో భద్రతాబలగాలకీ, నక్సల్స్‌కీ మధ్య 69 ఎన్‌కౌంటర్లు జరిగాయి. 2024లో ఆ సంఖ్య 123కు చేరింది. ఈ సంవత్సరం జనవరి–మే నెలల నడుమ 49 ఎన్‌కౌంటర్లు జరిగాయి. నక్సల్స్ మరణాలు 2023లో కేవలం 20 కాగా, 2024లో అవి 217కు పెరిగాయి. 2025 తొలి ఐదు మాసాలలో 184 మంది నక్సల్స్ మరణించారు. అరెస్టులు, లొంగుబాట్లు కూడా విపరీతంగానే జరిగాయి. గత ఏడాదిలో, ప్రస్తుత సంవత్సరం ఐదు మాసాలలో 1,335 మంది నక్సల్స్‌ను అరెస్టు చేశారు. 2024లో 929 మంది, ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు 406 మంది అరెస్టయ్యారు. ఇదే కాలంలో 1,337 మంది నక్సల్స్ లొంగిపోయారు. 2024లో 800 మంది, ఈ ఐదుమాసాలలో 537 మంది లొంగిపోయారు.

ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో పలు భద్రతా వ్యవస్థలు భాగమైనప్పటికీ వాటిలో డీఆర్‌జీ ప్రముఖంగా నిలిచింది. ఇందులో సభ్యులంతా బస్తర్ ప్రాంతానికి చెందిన యువకులు, ఇంకా, వారిలో అధికులు లొంగిపోయిన నక్సల్స్ కావడం విశేషం. అంతా స్థానికులే ఉండడంతో ఇది సాధించిన ఫలితాలు స్ఫుటంగా ఉన్నాయి. వీరందరికీ ఇక్కడి ప్రజల ఆచార వ్యవహారాలు, భాష, ఈ ప్రాంతం కరతలామలకం. 2015లోనే ఆవిర్భవించిన డీఆర్‌జీ నక్సల్ వ్యతిరేక చర్యలలో చాలా కీలకంగా మారింది. ప్రస్తుతం డీఆర్‌జీకి చెందిన 3000 మంది బస్తర్ ప్రాంతంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. సుందరరాజ్ కూడా బస్తర్‌లో మాట్లాడే గోడీ భాషను నేర్చుకున్నారు. వారి భాషలోనే మాట్లాడతారు.

భద్రతాబలగాలు నక్సల్స్ గాలింపు చర్యలలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య, కొండలు గుట్టలు. నక్సల్స్ ఇవన్నీ బాగా తెలుసు. అదే వారి బలం. నక్సల్స్ ప్రయోగించే ఐయిడీలు కూడా సమస్య. ఇందుకు నిదర్శనం, ఇటీవల నక్సల్స్ ఇచ్చిన ప్రకటన. మందుపాతరలు విపరీతంగా ఉన్నాయి కాబట్టి కర్రెగుట్ట ప్రాంతానికి ప్రజలు పోకూడదని ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఈ మందుపాతరలతో భద్రతా బలగాలు మాత్రమే కాదు, గిరిజనులూ బలైపోయారు.

కర్రెగుట్టలో సాధారణ పౌరులు మరణించారని ఆరోపణలు వస్తున్నాయి. 2024 నుంచి 300 మంది అమాయక గిరిజనులు మరణించారని వార్తలు వచ్చాయి. దీనికి సుందరరాజ్ పట్టిలింగం సమాధానం ఇది:

భద్రతాబలగాలు సాధారణ పౌరులను ఎక్కడా చంపడం లేదు. ఎదురుకాల్పులలో మరణించిన వారంతా నక్సల్స్ మాత్రమే. మరొక విషయం. పోలీసు కాల్పులలో సాధారణ పౌరులు మరణించారంటూ అప్పుడప్పుడు వార్తలు వస్తాయి. కానీ గడచిన 30 ఏళ్లలో నక్సలైట్లే 2000 మందిని ఇన్‌ఫార్మర్‌ల పేరుతో చంపారు. ఇటీవల భద్రతాబలగాలు నిర్వహించిన ఏ చర్య ఎవరూ చట్ట విరుద్ధమని అనడం లేదు.

**– జాగృతి డెస్క్**



## ఒకానొక చీకటికోణం

ఎంఎల్ లేదా పీపుల్స్‌వార్ దళాల ధోరణిలోని 'చీకటికోణాలు' భయానకంగా ఉంటాయి. వీటిని హక్కుల ఉద్యమకారుడు కె. బాలగోపాల్ వివరించారు. ఎల్‌ఎల్ సిద్ధాంతంతో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం శ్రమిస్తున్న ముఠాల మధ్య రాజకీయాలకి, రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకీ మధ్య పెద్ద తేడాల లేదని చెబుతారు బాలగోపాల్. ఎంతమంది కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు ఎంఎల్ పార్టీలను మంచి చేసుకుని బీడు పట్టిన భూములను తిరిగి సాగులోకి తెచ్చుకున్న ఉదాహరణలను ఆయన పేర్లతో సహా ఇచ్చారు. అంతేకాదు, దొంగ సారా వ్యాపారం యథేచ్ఛగా సాగడానికి నక్సలైట్ల నుంచి పలువురు రాజకీయ నాయకులు ఎలాంటి సాయం పొందారో తన వ్యాసంలో బాలగోపాల్ వివరించారు. అయితే ఆ కోణాలలో ఈ కింది చీకటికోణం మరింత దారుణమైనది. అది–

'దళాలు లేక దళ సభ్యులు వ్యక్తిగత కక్షల వల్ల చేసే దాడులకు ఇంతకంటే నీచమైన కారణాలు ఉండగలవు. వరంగల్ జిల్లా పెదమండ్యాలలో రాజయ్య అనే చాకలి కులస్తుడి భార్యతో ఒక పీపుల్స్‌వార్ కార్యకర్తకు సంబంధం ఉండింది. రాజయ్యకు తెలిసి గొడవ పెట్టుకోగా ఆ కార్యకర్త అతడిని చంపి (ఈ పని ఒంటరిగా చేసి ఉండలేదు), శవానికి బరువులు కట్టి ఊరి చెరువులో దించాడు. ఆరు నెలల దాకా అతనేమయ్యాడో ఎవరికీ తెలియదు (చంపితే చంపారు గాని కనీసం శవాలయినా తలిదండ్రులకియ్యరా అని ఎన్‌కౌంటర్ మృతుల శవాల స్వాధీన కమిటీ కార్యక్రమాలలో చాలామంది ప్రజాతంత్ర మేధావులు ఉపన్యాసాలిచ్చారు. పోలీసుల చట్ట విరుద్ధమైన ప్రవర్తనను విమర్శించడం సబబే గానీ ఇటువంటి మానవీయమైన సెంటిమెంట్లు తీసుకొచ్చి విమర్శించడంలో ఉన్న ఇబ్బందేమిటంటే అన్నలు సహితం వాటిని పెద్దగా ఖాతరు చేయరు, ప్రజాతంత్ర వాదులూ వారినేమీ అనరు. తాజాకలం– నంబాల ఎన్‌కౌంటర్‌లోను ఇది కనిపించింది). వేసవి వచ్చిన తరువాత అతని శవం జాలర్లకు దొరికి హత్య సంగతి బయటపడింది. మృతుడి దగ్గరి బంధువులు సహితం పీపుల్స్‌వార్‌తో సంబంధాలున్న వారు కావడంతో వారు ఈ ఘోరాన్ని ఆ పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకుపోయారు. అయితే అప్పటికే ఆ దళ సభ్యుడు ఎన్‌కౌంటర్‌లో చనిపోయి ఉండడంతో కథ ముగిసింది. ఒక హంతకుడికి ఏ విప్లవ కవో ఒక అమరగీతం రాసే ప్రమాదం ఉంది కాబట్టి అతని పేరు మునగాల రవి అని చెప్పాలి.

**('మూడు దశాబ్దాల నక్సల్బరీ గమ్యం గమనం' /1998/ పర్స్‌పెక్టివ్/పే 186)**



# కాళ్లూ చేతులూ నరుకుతూ... కణతల మీద తుపాకీతో కాలుస్తూ...

## నక్సలైట్ల ప్రజాకోర్టుల తీరుతెన్నులు

**మావోయిస్టులను చంపే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారు? ఇప్పుడు ఏ హక్కుల కార్యకర్త నోరు విప్పినా ఇదే అంటున్నాడు. భారత రాజ్యాంగం మీద నక్సలైట్లకి నమ్మకం లేకపోవచ్చు. కానీ నమ్మకం ఉన్న కేంద్ర ప్రభుత్వం, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన హోం మంత్రి ఈ హత్యాకాండను ఎలా అనుమతిస్తారు? ఈ మాటలతో గొంతు చించేసుకుంటున్న అర్బన్ నక్సల్స్ సంఖ్య కూడా తక్కువేమీ కాదు. ఆపరేషన్ కగార్‌ను గిరిజనుల మీద గురి పెట్టారు, చంపుతున్నది కూడా గిరిజనులనే అన్న పచ్చి అబద్ధం కంటే నీచమైనది ఈ ప్రశ్న.**

ప్రజా కోర్టు, జన్ అదాలత్ పేరుతో ఈ 'అన్నలు' లేదంటే మావోయిస్టులు ఎంతమందిని చంపారు? ఆ పేరుతో మావోయిస్టులు ఎంతమంది చేతులు కాళ్లు, నరికారు? ఎంతమందిని పాయింట్ బ్లాంక్ దూరం నుంచి కిరాతకంగా చంపారు? మావోయిస్టుల మృతదేహాల ఫోటోలు చూస్తే పాయింట్ బ్లాక్ దూరం నుంచి కాల్చినట్టు ఉందని గగ్గోలు పెడుతున్నవారు అక్కడ మావోయిస్టుల అఘాయిత్యాల గురించి మాట్లాడరేం! ఘనత వహించిన ప్రజాకోర్టుల గురించి అర్బన్ నక్సల్స్ ఎందుకు మాట్లాడలేదు? ఎవరూ ప్రస్తావించరేం! పోలీస్ ఇన్‌ఫార్మర్ పేరుతో, వర్గ శత్రువు పేరుతో అనేక మంది ప్రజాకోర్టులో నిలబెట్టి ఘోరంగా చంపారు, నక్సల్స్. వీరిలో అత్యధికులు గిరిజనులే.

ఏ విధంగా చూసినా, ప్రజా కోర్టుల శిక్షల ద్వారా చనిపోయినవారి సంఖ్యతో పోలిస్తే, నక్సల్స్‌కు, భద్రతా బలగాలకు మధ్య జరిగే కాల్పులలో మరణించే గిరిజనుల సంఖ్య చాలా తక్కువ. ఈ ప్రక్రియ యావత్తు పరమ హింసాత్మకంగా, దారుణంగా, మధ్య యుగాల నాటి ఆటవిక న్యాయ విచారణను మరిపిస్తుంది. తుపాకీ చేతబట్టిన ఎవడో నాయకుడు ఒకరిని చూపించి, ఇతడు దోషి అని, ఎంతమంది నమ్ముతున్నారో చేతులు ఎత్తండి అని ప్రకటిస్తాడు. దానిని బట్టి శిక్ష అమలవుతుంది. సాధారణంగా తుపాకీ చేతనున్న వాడి మాటే నెగ్గుతుంది. ఇక శిక్షలు– తల నరకడం, కాళ్లు చేతులు నరకడం, గుంజిళ్లు తీయించడం వరకు అనేకం.

డిసెంబర్ 8, 2015న ఈ అంశం లోక్‌సభలో చర్చకు వచ్చింది. ఆ ఒక్క సంవత్సరమే దేశంలో నక్సల్స్ ప్రాబల్యం ఉన్న కొన్నిచోట్ల 32 ప్రజాకోర్టులు నిర్వహించారని హోంశాఖ సహాయ మంత్రి ఏటీ నానాపాటిల్ తెలియచేశారు. ఇదే అంశం మార్చి 2,2016న రాజ్యసభలో చర్చకు వచ్చింది. గడచిన మూడేళ్లలో నక్సల్ ప్రాబల్యం ఉన్న రాష్ట్రాలలో ప్రజాకోర్టులు నిర్వహించారు. వారి దృష్టిలో నేరం చేసిన 53 మందిని చంపారు (ది హిందు, మార్చి 13, 2016). కేంద్ర హోంశాఖ తెలియచేసిన సమాచారమే ఈ పత్రిక వెలువరించింది. ఈటీవీ భారత్ మరింత సమాచారం ఇచ్చింది. ప్రజాకోర్టులు లేదా జన్ అదాలత్‌ల పేరుతో నక్సల్స్ ఎవరినైనా, దేనికైనా శిక్షించగలరు. 1970 దశకంలో భూ వివాదాల కోసం ప్రారంభమైన జన్ అదాలత్‌లు 1980 నాటికి వికృతరూపం దాల్చాయి. మావోయిస్టు సెంట్రల్ కమిటీ, పీపుల్స్ వార్ వేర్వేరుగా ఉన్నప్పుడు తమ దళ సభ్యులను కూడా ప్రజా కోర్టులలో దారుణంగా శిక్షించేవారు. నేరం రుజువైందని అనిపిస్తే కాళ్లు చేతులు నరికేవారు. ఈ కోర్టుల అరాచకంగా చూడలేక, వాటిలో పాల్గొనడానికి స్థానిక గిరిజనులు భయపడేవారు. ఇటీవలి కాలం (2010)లో ప్రజాకోర్టులు ఎక్కువయ్యాయని కేంద్రం ప్రకటించింది.

ప్రజల ముందే మనుషులను దారుణంగా చంపుతున్నారని నాటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం చెప్పారు. ఇది అక్టోబర్ 2,2010న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వెలువరించిన వార్త. ఎన్‌డీటీవీ నవంబర్ 14, 2021న వెలువరించిన ఈ వార్త ప్రకారం అంతకు ముందు రోజు నక్సల్స్ బిహార్‌లోని గయలో ప్రజాకోర్టు నిర్వహించారు. ఇద్దరు పురుషులను, ఇద్దరు మహిళలకు ఉరి శిక్ష వేసి అమలు చేశారు. మోన్‌బార్‌లోని వారి ఇంటిని డైనమైట్లతో పేల్చేశారు. తాజాగా, సెప్టెంబర్ 15,2024న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన వార్త ఇంకా ఘోరమైనది. ఛత్తీస్‌గఢ్‌లోనే గొండపల్లి (సుక్మా జిల్లా) గ్రామానికి తాత్కాలిక ఉపాధ్యాయునిగా వచ్చిన దోడి అర్జున్ అనే పాతికేళ్ల యువకుడిని నక్సల్స్ పోలీస్ ఇన్‌ఫార్మర్ అనుమానంతో కొట్టి చంపేశారు.

ఎలాంటి విచారణ లేకుండా, ఆధారాలు చూడకుండా, అక్కడికక్కడ నిర్ణయాలు తీసుకునేది జన్ అదాలత్. ఈ కోర్టులో ఒకేసారి 16 మందికి మరణ దండన విధించి, అమలు చేసిన ఉదంతం ఛత్తీస్‌గఢ్‌లోనే జరిగింది. హన్స్ ఇండియా (మార్చి 2, 2016) వెలువరించిన ఈ వార్త చదివితే జుగుప్స కలుగుతుంది. నారాయణపూర్ జిల్లాలో పోలీసు ఇన్‌ఫార్మర్లకు శిక్ష పేరుతో కొందరిని రప్పించారు. 16 మందికి నేరం 'రుజువయ్యాక' మరణ దండన విధించారు. ఈ సంగతి పోలీసులే తెలియచేశారు. ఇందులో 13 మంది భౌతికకాయాలను వెంటనే బంధువులకు అప్పగించలేదని కూడా ఆ వార్త వెల్లడించింది. ప్రజాకోర్టుల రక్తదాహం గురించి వందలలో వార్తలు వెలువడినాయి. నిజాయితీ ఉన్న అర్బన్ నక్సల్స్, అంటే హక్కుల కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు, నక్సల్స్ అనుకూల మీడియా, యూట్యూబర్లు ఈ ప్రజా కోర్టుల గురించి కనీసం ప్రస్తావించాలి.

**– జాగృతి డెస్క్**



# దారి తప్పిన ‘దేశభక్తుల’ కల చెదిరింది.. కథ ముగిసింది..!

గత కొద్దివారాలుగా తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో పలు కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం, సీపీ (న్యూ డెమొక్రసీ), సీపీఐ (న్యూ డెమొక్రసీ – న్యూ లైన్), వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఆర్ఎస్‌యూ, పీడీఎస్‌యూ, మహిళా సంఘం ఐద్వా, అరుణోదయం కళాకారులు, పౌరహక్కులు, మానవ హక్కులు, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, జీవించేహక్కు కోసం వాదించే వారు, అవిశ్రాంతంగా ప్రచారం కోరుకునే ఆందోళన జీవులు భారత సాయుధ దళాల కాల్పుల విరమణకు, చర్చలకు పీపుల్స్ వార్ గెరిల్లా ఆర్మీ – పీడబ్ల్యూజీఏ ఇచ్చిన పిలుపును భారత ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు.

యువకుడిగా ఉన్నప్పటి నుంచి 1962లో భారత్‌పై చైనా యుద్ధం వరకు నేనొక కమ్యూనిస్టును. యూఎస్ఎస్ఆర్ కామిన్‌టెర్న్ / కామిన్‌ఫోమ్ చీఫ్ కామ్రేడ్ జేవీ స్టాలిన్ ఆదేశానుసారం సెక్రటరీ జనరల్ కామ్రేడ్ బీటీ రణదివే నేతృత్వంలో భారత ప్రభుత్వంపై కమ్యూనిస్టులు జరిపిన యుద్ధం గురించి నాకు తెలుసు. యూఎస్ఎస్ఆర్ పాలకుడు జేవీ స్టాలిన్ సలహాతో 1948–51 మధ్యకాలంలో తెలంగాణలో భారత ప్రభుత్వంపై పోరాటానికి సీపీఐ ముగింపు పలికింది. అప్పట్లో ఆయన సలహాలు, సూచనల కోసమని కామ్రేడ్లు చండ్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, ఎస్ఏ డాంగే, అజయ్ ఘోష్‌లతో కూడిన ఒక రహస్య బృందం మాస్కో వెళ్లింది. ఇప్పుడైతే భారత ప్రభుత్వం చర్చల కోసమని కమ్యూనిస్టులు ఇచ్చిన పిలుపును పెడచెవినపెడుతోందని పీడబ్ల్యూజీఏ, క్షేత్రస్థాయిలోని వారి మార్క్సిస్ట్–కమ్యూనిస్ట్–మావోయిస్ట్–తోటి ప్రయాణికులు విమర్శిస్తున్నారు కానీ 1951లో గెరిల్లా యుద్ధం చేస్తున్న సీపీఐ చర్చలకు పిలుపునివ్వడమే కాకుండా మిగిలిన కొద్ది మంది కమ్యూనిస్టు గెరిల్లాలు ఆయుధాలను వదిలివేసి, వారంతటా వారుగా జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. సరోజినీ నాయుడు కుమారుడు డాక్టర్ ఎన్.ఎం.జయసూర్య 1951–52 సాధారణ ఎన్నికల్లో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి, ఢిల్లీ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. ఆ తర్వాత చరిత్రను తిరగేస్తే సీపీఐ రెండు ముక్కలుగా చీలిపోయింది. ఆ రెండు ముక్కలు కాస్త మరిన్ని పేలికలుగా చీలిపోయాయి. చివరకు తమలో ప్రజాదరణ కలిగిన రెండు శాతం నేతల నేతృత్వంలో అవన్నీ కూడా ‘ప్రకటన’, ‘లెటర్–హెడ్’ పార్టీలుగా పనిచేస్తున్నాయి. చరిత్రాత్మక సీపీఐ పేరును దక్కించుకున్న వర్గం కాంగ్రెస్ పార్టీ ప్రాపకం కోసమని వెంపర్లాడుతోంది. దానికి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ తరహాలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీ అనే పేరు సరిగ్గా సరిపోతుంది. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ పేరుతో కాంగ్రెస్‌లో చొరబడిన ఆచార్య నరేంద్ర దేవ్, జయప్రకాశ్ నారాయణ్, అచ్యుత్ పట్వర్ధన్, రామ్ మనోహర్ లోహియా తదితర సోషలిస్టులు ఈ వర్గానికి నేతృత్వం వహించారు. 1932లో అరెస్టయి, 1945లో విడుదలైన ఈ నేతలను కాంగ్రెస్ పార్టీ తర్వాత బహిష్కరించింది.

కాంగ్రెస్ పార్టీ తాను సోషలిజం, సెక్యులరిజమ్, ముస్లిములు, పేదల రక్షకురాలిని అనే ముద్రను పొందడానికి తహతహలాడిపోతోంది. కాబట్టి ఆ పార్టీకి సీపీఐతో సావాసం చేయడం సంతోషమనిపించింది. నిజానికి ఇందిరాగాంధీ అత్యయిక పాలనను(1975–77) సీపీఐ సమర్థించింది. పేరొందిన సీపీఐ నేత కామ్రేడ్ మోహన్ కుమార్ మంగళం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ ఏలుబడిలో మంత్రి పదవిని దక్కించుకున్నారు. బ్యాంకుల జాతీయీకరణ లాంటి ‘సోషలిస్టు’ కార్యక్రమాలను అమలు చేశారు. ప్రజాదరణ పొందిన పార్టీలలోకి చొరబడి వాటిని విభజించడం లేదా నియంత్రించడం అనేది ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాలకు ఓ రివాజుగా మారింది. వీఐ లెనిన్ తన భావజాలంతో కూడా ప్రయాణించే వారిని ‘యూజ్‌ఫుల్ ఇడియట్స్’– పనికొచ్చే బుద్ధిహీనులు అని పిలిచేవారు.

భారత్‌లోని పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాలను 34 ఏళ్లు ఏలిన కమ్యూనిస్టుల కథ ముగిసిపోయింది. ప్రస్తుతం వారి ఏలుబడిలో ఉన్న ఏకైక రాష్ట్రం కేరళ. కమ్యూనిస్టు గొడుగు కింద వేర్వేరు పేర్లతో తలదాచుకుంటున్న పార్టీలు తరచుగా ప్రకటనలు జారీ చేస్తుంటాయి. వాటన్నింటినీ మావోయిస్టు పీడబ్ల్యూజీఏ నిరసించింది. అది గడచిన యాభై ఏళ్లుగా దండకారణ్యంలో తన స్థావరాల నుంచి భారత ప్రభుత్వంపై యుద్ధం చేస్తోంది. అది ముఖ్యమంత్రులుగా ఎన్టీరామారావు, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కూడా కాల్పుల విరమణ కోసమని చర్చలు జరపాలని డిమాండ్ చేసింది. వీరిద్దరూ చర్చలు మొదలు కావడానికి ముందు పీడబ్ల్యూజీఏ ఆయుధాలు అప్పగించాలని పట్టుబట్టారు. కానీ అందుకు పీడబ్ల్యూజీఏ నిరాకరించింది. ఇప్పుడు కూడా పీడబ్ల్యూజీఏ, దానికి మద్దతు ఇచ్చే మూకలు, దాని కూడా ప్రయాణించే యూజ్‌ఫుల్ ఇడియట్స్ ఆయుధాలు అప్పగించకుండానే కాల్పుల విరమణను, చర్చలను అడుగుతున్నారు. వారు భారత సాయుధ దళాల చేతిలో సామూహికంగా హతమైపోతారు. వారు ఎవరినైతే ఇన్‌ఫార్మర్లుగా అనుమానిస్తున్నారో వారిపై ‘ప్రజాశత్రువులు’ అనే ముద్రవేసి పొట్టన పెట్టుకుంటారు. కొందరైతే లొంగిపోవడం ద్వారా చేతికి సరిపడా పునరావాస ప్యాకేజీని అందుకుంటున్నారు. 2026నాటికి మావోయిస్టు పీడబ్ల్యూజీఏను తుడిచిపెట్టేస్తామని భారత ప్రభుత్వం ప్రతిన బూనింది. దివంగత ఎన్టీరామారావు పీడబ్ల్యూజీఏ ఆయుధ జీవులను ‘దారితప్పిన దేశభక్తులు’ అని పిలిచేవారు. చూడబోతే 1948–51 మధ్యకాలంలో లాగా వీరంతా ఎవరికివారే అన్నట్టుగా కనుమరుగైపోతారు. ప్రపంచ చరిత్రలో సుదీర్ఘమైన అంతర్యుద్ధం అపకీర్తిని మూటగట్టుకొని మరీ ముగిసిపోతుంది. కాకపోతే దాని ప్రజాగాయకులు (గద్దర్, ఆయన కుమార్తె లాంటి వారు) ఇండో– ఇటాలియన్ తల్లీ కుమారుడూ కుమార్తెల నేతృత్వంలో (సొంతమైన?) సోషలిజాన్ని చిలకరిస్తూ, ‘గరీబీ హటావో’ (పేదరికాన్ని నిర్మూలించాలి) నినాదంతో ప్రజలను నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీలో కాస్త నీడను సంపాదించుకోవచ్చు.

దారితప్పిన వేలాది మంది దేశభక్తుల ‘ఆత్మలకు శాంతి’ కలగాలి.



**త్రిపురనేని హనుమాన్ చౌదరి**
ఛైర్మన్, ప్రజ్ఞాభారతి

# సమున్నత సాంస్కృతిక

**భారత్‌లో సిక్కిం 22వ రాష్ట్రంగా విలీనమై మే 16 నాటికి సరిగ్గా 50 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్‌లోని పాలిజార్ స్టేడియం, మనన్ కేంద్రంలో స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిక్కిం పూర్వ సంప్రదాయాలు, భారత్‌లో విలీనం తర్వాత సాధించిన అభివృద్ధిని వెల్లడించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ప్రధాని నరేంద్రమోదీ సిక్కిం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి తమాంగ్ సింగ్, సిక్కిం సమున్నత చరిత్రను, భారత్‌లో విలీనమయ్యేవరకు ఈ హిమాలయ దేశ ప్రస్థానాన్ని మననం చేసుకున్నారు.**




నిజానికి 1947 నాటికి సిక్కిం భారత్ రక్షణలో ఉండే దేశం మాత్రమే. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంతో సిక్కిం రాజుకు కుదిరిన ఒప్పందాల నేపథ్యంలో, దేశంలోని ఇతర సంస్థానాల మాదిరిగా, ఇండియన్ యూనియన్‌లో కలిసిపోవడానికి అంగీకరించలేదు. నాటి ఉపప్రధాని సర్దార్ పటేల్, బి.ఎన్.రావులు సిక్కింను దేశంలో కలిపేసుకోవాలని కోరినా అందుకు నెహ్రూ అంగీకరించలేదు. సిక్కిం, నేపాల్, భూటాన్‌లను తటస్థ దేశాలుగా పరిగణిస్తూ, యథాతథ స్థితి కొనసాగించాల్సిందేనని నెహ్రూ స్పష్టం చేశారు. దీంతో విలీన ప్రతిపాదన నిలిచిపోయింది.

**పావులు కదిపిన అమెరికా**

1950లో భారత్–సిక్కింల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం రక్షణ, విదేశీవ్యవహారాలు, కమ్యూనికేషన్ రంగాలను మనదేశం నిర్వహించేందుకు, మిగిలినవి సిక్కిం రాజు (చోగ్యాల్) అధీనంలో కొనసాగేలా ఒప్పందంపై నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సిక్కిం పదకొండవ చొగ్యాల్ (సిక్కిం భాషలో చొగ్యాల్ అంటే రాజు అని అర్థం) పాల్దెన్ తొండుప్ నమ్‌గ్యాల్‌లు సంతకాలు చేశారు. 1971 పాకిస్తాన్ యుద్ధంలో బాంగ్లాదేశ్ ఆవిర్భవించడంతో , పాక్‌కు మద్దతుగా నిలిచిన అమెరికా ఇందుకు ప్రతిగా సిక్కింలో పావులు కదపడం మొదలుపెట్టింది. చొగ్యాల్ పాల్దెన్ తొండుప్ నమ్‌గ్యాల్ భార్య పేరు హోప్ కూక్. ఈమె అమెరికన్. ఈ నేపథ్యంలో ఈమె ద్వారా అమెరికా సిక్కింలో తన పలుకుబడిని పెంచుకోవడానికి యత్నిస్తున్నదన్న వార్తలు రావడం భారత్‌ను కలవరపరచింది. అమెరికా ప్రభావంతో భూటాన్‌ను ఉదాహరణగా చూపిస్తూ తమ దేశానికి మరింత స్వేచ్ఛ, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కావాలని పాల్దెన్ తొండుప్ నమ్‌గ్యాల్ డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ ఒత్తిళ్లకు నాటి ఇందిరాగాంధీ ముఖ్యకార్యదర్శి పి.ఎన్. హక్సర్ ఎంతమాత్రం లొంగలేదు. తర్వాతి కాలంలో కాజీ దోర్జీ నాయకత్వంలో సిక్కిం నేషనల్ కాంగ్రెస్ (ఎస్ఎన్‌సీ) రాచరిక పాలన అంతానికి, ప్రజాస్వామ్యం కోసం ఉద్యమాలు నిర్వహించింది. ఇదేసమయంలో భారత్‌లో విలీనం కావాలన్న డిమాండ్‌ను ప్రధానంగా ముందుకు తీసుకురావడం విశేషం. దీంతో రాజ భవనం, 'రాజకీయ కార్యాలయం' (నేటి రాజ్‌భవన్) మధ్య తీవ్ర పోరాటం కొనసాగింది. రాచరికం పోవాలని డిమాండ్ చేస్తున్న సిక్కిం కాంగ్రెస్ సహా అన్ని ప్రతిపక్షాలకు భారత్ మద్దతు లభించింది.



ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల్లో కూడా రాచరికం పట్ల వ్యతిరేకత తీవ్రస్థాయికి చేరుకుంది. 1973నాటి తొలినాళ్లలో రాచరికానికి నిరసనగా వేలాది మంది గ్రామీణులు స్టేడియంకు చేరుకున్నారు. రాచరికం పోయి, అందరికీ సమాన హక్కులతో కూడిన ప్రజాస్వామ్యం రావాలన్న వారి ఆకాంక్షలకు నార్‌బహదూర్ ఖటివాడా నాయకత్వం వహించారు. గాంగ్‌టక్‌లో అప్పట్లో పదివేల కుటుంబాలు మాత్రమే నివసించేవి. కానీ రాచరిక పాలనకు వ్యతిరేక ఉద్యమంతో వేలాది గ్రామీణులతో రాజధాని కిటకిట లాడిపోయేది. ఇలాంటి నిరసనను ఎన్నడూ చూడని సిక్కిం పోలీసులు విస్తుపోయేవారు. ఒకపక్క రహస్య రాజకీయ సమాలోచనలు, మరోపక్క ప్రజల నిరసనతో గాంగ్‌టక్‌లో ఉద్రిక్త వాతావరణం. ఎట్టకేలకు మే 8, 1973న సిక్కిం రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, భారత్ తరపున దివంగత కె.ఎస్. బాజ్‌పాయ్‌లు ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశారు. మరుసటి ఏడాది సిక్కింలో ఎన్నికలు జరిగాయి. తర్వాత ఏడాది అంటే 1975 ఏప్రిల్‌లో నిర్వహించిన రిఫరెండంలో 97 శాతం మంది భారత్‌లో విలీనానికి అనుకూలంగా ఓటు వేశారు. అదే ఏడాది మే 16న చేసిన రాజ్యాంగ 36వ సవరణతో సిక్కిం 22వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగానికి 371ఎఫ్ అధికరణాన్ని చేర్చి, సిక్కింకు ప్రత్యేక నిబంధనలను వర్తింపజేశారు. సిక్కింకు ఏప్రిల్ 26,1975 న రాష్ట్ర హోదా రాగా, సవరణ ద్వారా మే 16న ఆమోదించారు.

**371ఎ అధికరణం ప్రకారం...**

విలీన సమయంలో సిక్కిం ప్రత్యేక చరిత్ర, సంస్కృతి, లీగల్ వ్యవస్థలకు రక్షణ ఉంటుంది. రాజ్యాంగంలోని 170వ అధికరణం కింద సిక్కిం అసెంబ్లీ లో 30 ఎమ్మెల్యే స్థానాలుంటాయి. రాష్ట్రానికి ఒక లోక్‌సభ, ఒక రాజ్యసభ స్థానం కేటాయించారు. రాష్ట్ర గవర్నర్‌కు శాంతిభద్రతలు, సమానత్వం, అభివృద్ధి బాధ్యతలను అప్పగించారు. 1975కు ముందు అమల్లో ఉన్న చట్టాలు, అక్కడి కోర్టులు ఇచ్చిన తీర్పులు కొనసాగుతాయి. ఒకవేళ వీటిల్లో మార్పులు అవసరమైతే అందుకు పార్లమెంట్‌కే ఆ అధికారం ఉంటుంది. విలీనం తర్వాత రెండేళ్లలోగా ఇక్కడి చట్టాల్లో మార్పులు చేయడానికి లేదా కేంద్ర చట్టాలను ఇక్కడ అమలు చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఉంటుంది. 1961లో రిజిస్టరయిన సిక్కిం జాతీయులు మాత్రమే భూములపై యాజమాన్య హక్కులు కలిగి ఉంటారు. వీరు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి అర్హులు. నిజమైన సిక్కిం



# వైవిధ్యం సిక్కిం సొంతం

ప్రజలకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది. అయితే 2023లో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో సిక్కిమీయులు" అనే పదానికి మరింత విస్తృత నిర్వచనం ఇవ్వడం వివాదానికి దారితీసింది.

**సిక్కిం గురించి...**

సిక్కిం దేశంలోనే రెండో అతిచిన్న రాష్ట్రం కాగా హిమాలయ రాష్ట్రాల్లో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రం ఇది. 7096 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగా గల రాష్ట్ర జనాభా 6 లక్షలకు పైబడి ఉంటారు. 81.4 శాతం అక్షరాస్యత నమోదైంది.అ క్కడ సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం కనిపిస్తుంది. అత్యున్నత పర్వతశిఖరం కాంచన్‌జంగ ఈ రాష్ట్రం లోనే ఉంది. ఇక్కడి ఖంగ్‌చన్‌జొంగా నేషనల్ పార్క్‌ను యునెస్కో వారసత్వ సంపదగా గుర్తించింది. ఈ పార్క్ రాష్ట్రంలోని 35% భూభాగంలో విస్తరించి ఉండటం విశేషం. ఉత్తర–ఈశాన్య దిక్కుల్లో టిబెట్, ఆగ్నేయాన భూటాన్, పశ్చిమబెంగాల్, పశ్చిమాన నేపాల్ సరిహద్దులుగా కలిగి ఉంది. సిలిగురి కారిడార్‌కు సరిహద్దున బాంగ్లాదేశ్ ఉండటం గమనార్హం. సిక్కిం అనేక భాషలు, బహు జాతీయులతో కూడి ఉంది. రాష్ట్ర అధికార భాషలు వరుసగా ఇంగ్లీషు, నేపాలీ, భూటియా, లెప్చా. గురుంగ్, లింబు, మగర్, ముఖియా, నెవారీ, రాయ్, షెర్పా, మాంగ్ భాషలను అదనపు అధికార భాషలుగా పరిగణిస్తారు. విద్యాసంస్థల్లో ఇంగ్లీషు బోధిస్తారు. ప్రభుత్వ డాక్యుమెంట్లను కూడా ఇంగ్లీషులోనే రూపొందిస్తారు.

రాష్ట్రంలో హిందువులు మెజారిటీలు కాగా బౌద్ధులు మైనారిటీలుగా వున్నారు. రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరులు వ్యవసాయం, పర్యాటకం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో సిక్కిం ఒకటి.

**సిక్కిం రాజ్య స్థాపన...**

17వ శతాబ్దంలో నంగ్యాల్ వంశ రాజులు సిక్కిం రాజ్యాన్ని స్థాపించారు. ఈ రాజ్యాన్ని బౌద్ధ–మతగురువులే (లామాలు) పాలించారు. రాజులుగా కొనసాగిన వీరిని 'చొగ్యాల్' అని వ్యవహరిస్తారు. సాధారణ శకం 7వ శతాబ్దం నుంచి సిక్కింపై టిబెటన్ల ప్రభావం అధికం. అప్పట్లో సిక్కింలోని అత్యధిక ప్రాంతాలను 'లెప్చా', 'లింబర్లు', 'మగర్లు' పరిపాలించారు. ప్రముఖ బౌద్ధ సన్యాసి పద్మ సంభవుడు (ఈయన్నే రింపోచి అనికూడా వ్యవహరిస్తారు) సా.శ. 8వ శతాబ్దంలో సిక్కింలో పర్యటించిన సందర్భంగా ఇక్కడ బౌద్ధాన్ని స్థాపించారని చారిత్రక కథనం. రాబోయే శతాబ్దాల్లో సిక్కింలో రాచరిక పాలన వస్తుందని కూడా ఆయన భవిష్యవాణి వినిపించారని ఈ కథనం వెల్లడిస్తోంది. సరిగ్గా ఆయన చెప్పినట్టుగానే సా.శ.14వ శతాబ్దంలో జరగడం విశేషం. స్థానిక కథనం ప్రకారం తూర్పు టిబెట్‌లోని ఖాన్ ప్రాంతాన్ని పరిపాలించే ఖయే బుమ్‌సా అనే రాజుకు ఒకసారి కలలో దివ్యవాణి ఇచ్చిన సందేశం మేరకు, అక్కడినుంచి దక్షిణ ప్రాంతానికి వస్తాడు. అయితే ఆయన తర్వాత ఐదోతరానికి చెందిన ఫున్‌త్సాంగ్ నంగ్యాల్ 1642లో సిక్కిం రాజుగా పట్టాభిషిక్తుడవుతాడు. సిక్కింలోని చారిత్రక పట్టణం యుక్సిమ్‌కు చెందిన మూగ్గురు ప్రముఖ లామాల్లో ఈయనను ఒకరుగా పరిగణిస్తారు. బ్రిటిష్ వారు వచ్చే వరకు ఈ వంశ రాజులే సిక్కింను పాలిస్తూ వచ్చారు. 1700 సంవత్సరంలో చొగ్యాల్ తన పిన్ని కుమార్తె (వీరికి తండ్రి ఒక్కడే కానీ తల్లులు వేరు)కు సింహా సనంలో భాగం ఇవ్వడానికి నిరాకరించడంతో ఆగ్రహంతో రగిలిపోతుంది. ఈమె సహాయంతో భూటానీలు అదే ఏడాది సిక్కింపై దాడిచేసి తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. అయితే పదేళ్ల తర్వాత టిబెటన్లు, ఈ భూటానీయులను తరిమివేసి మళ్లీ చొగ్యాల్ పాలనను స్థాపించారు. 1717–1733 మధ్యకాలంలో పశ్చిమం నుంచి నేపాలీలు, తూర్పు నుంచి భూటానీయులు సిక్కింపై పెద్దఎత్తున దాడులు కొనసాగిస్తారు. 1791లో సిక్కింకు మద్దతుగా చైనా తన సైన్యాలను పంపి, టిబెట్‌ను గూర్ఖాల (నేపాలీలు) నుంచి కాపాడుతుంది.

ఆవిధంగా గూర్ఖాలు ఓటమిని చవిచూడటంతో, సిక్కింపై చైనాకు చెందిన క్వింగ్ పాలకుల నియంత్రణ మొదలైంది. 1814–16 మధ్య జరిగినా ఆగ్లో–గూర్ఖా (నేపాల్) యుద్ధంలో, సిక్కిం రాజులు బ్రిటిషర్లకు మద్దతుగా పోరాడారు. ఈ స్నేహం ఫలితంగా నేపాల్‌లోని కొన్ని భూభాగాల ను బ్రిటిష్‌వారు సిక్కిం రాజులకు అప్పగించారు. 19వ శతాబ్దంలో సోవియట్ రష్యా, బ్రిటన్ మధ్య తీవ్రస్థాయి విరోధం కొనసాగింది. ఈ కాలంలో చైనాకు చెందిన క్వింగ్ రాజులు, బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం, సిక్కింను అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతంగా పరిగణించడం మొదలైంది. ఇదే కాలంలో టిబెట్‌పై చైనా ఆధిపత్యాన్ని బ్రిటిషర్లు అంగీకరించలేదు. దీంతో బ్రిటిష్‌వారు ఉత్తరంగా తమ సామ్రాజ్యాన్ని విస్తరించడం మొదలుపెట్టారు. ఆ విధంగా బ్రిటిష్ సైన్యాలు టిబెట్‌లోకి ప్రవేశించాయి. ఇన్ని రాజకీయ పరిణామాలు జరుగుతున్నా, నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ సిక్కింను ఆక్రమించుకోవాలనుకోలేదు. కాకపోతే ఎప్పటికప్పుడు ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా సంబంధాలను కొనసాగించింది. 1861లో వీటి మధ్య కుదిరిన 'తుమ్‌లాంగ్' ఒప్పందాన్ని అత్యంత కీలకమైందిగా పరిగణిస్తారు. సిక్కింకు, రక్షణ కల్పించే అధికారాన్ని బ్రిటిష్‌కు దఖలు పరచిన ఒప్పందమిది. దీంతో సిక్కింను ఆక్రమించుకోకుండానే, బ్రిటిషర్లు దాని అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవడం మొదలైంది. చొగ్యాల్స్‌ను కొనసాగించినా, బ్రిటిష్ ప్రభుత్వం తన ఏజెంట్‌ను అక్కడ నియమించి, వారి కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచేది. 1904లో కుదిరిన 'లాషా కన్వెన్షన్'తో బ్రిటిష్ ప్రభుత్వం సిక్కింపై తన పట్టును మరింత బిగించింది. 1959లో దలైలామా టిబెట్‌నుంచి పారిపోయిన తర్వాత, భారత్–చైనాలు సిక్కింను వ్యూహాత్మక ప్రాంతంగా పరిగణించడం మొదలు పెట్టాయి. చైనా అధీనంలోని చుంబి లోయ భారత్ గుండెపై పెట్టిన కత్తిలాంటిదని అప్పటి ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించడం గమనార్హం. 1962 చైనాతో జరిగిన యుద్ధ సమయంలో భారత సైన్యం, సిక్కిం ద్వారా ప్రవేశించే మార్గాలను మూసివేసింది. ఈ యుద్ధంలో భారత సైన్యం అనుసరించిన ఈ వ్యూహం విజయవంతమైన ఫలితంగా చైనా సైన్యాలు సిక్కింలోకి ప్రవేశించలేక పోయాయి.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

# అధికార ర

*గగన్‌దీప్‌సింగ్ బేడీ*

*సుస్మిత, ఐశ్వర్య.*

*ఈ ముగ్గురూ ఎవరు? ప్రసార మాధ్యమాల్లో ప్రముఖులు. ముఖ్యంగా ఇప్పుడు. ఏ విధంగా ప్రసిద్ధులయ్యారు? ఆశావాద దృక్పథంతో పేరొందారు వీరంతా.*

*స్వరాష్ట్రం తమిళనాడు పేరును జాతీయస్థాయి అగ్రభాగాన నిలిపిన ఘనత వీరిదే. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ /పోలీసు సర్వీసులకు తలమానికంగా వెలుగొందుతున్న ఈ ముగ్గురిలో గగన్‌దీప్ చాలా సీనియర్. మిగిలిన ఇద్దరి మధ్యనా వయసు తేడా ఏడాది మాత్రమే! నిర్వహణ అవకాశం లభిస్తే వనిత = దక్షత. ఇంకా వివరించాలంటే...*



అది కడలూరు. తమిళనాడులోని జిల్లాల్లో ఒకటి. సరిహద్దు ప్రాంతాలు – విల్లుపురం, నాగపట్నం, పెరంబలూరు. విద్య, వైద్య సంస్థల నెలవు కడలూరు... కూడలూరుగా విఖ్యాతం. సంగమ స్థలి అని అర్థం. నాలుగు నదుల సంగమ ప్రదేశం. గార్డెన్ హౌస్ సైతం ఇక్కడిదే. అలనాటి కలెక్టరు రాబర్ట్‌క్లైవ్ అధికారిక నివాసం.

అదే జిల్లాలో ఉంది మరుంగూరు. చిన్నపాటి పల్లెటూరు. పర్వతాలు ఎక్కువ. అక్కడే ఒక కొండమీద సుబ్రహ్మణ్య ఆలయం. అదిగో – ఆ ప్రాంతాన అతి సాధారణ కుటుంబంలో పుట్టారు సోదరీమణులిద్దరూ.

సరిగ్గా రెండు దశాబ్దాల కిందట ఒకనాడు విరుచుకుపడింది సునామీ. తీర ప్రాంతమంతా దెబ్బతింది. కడలూరు పరిసరాల్లో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య నాలుగువందలకు పైమాటే! కడలూరు నుంచి కన్యాకుమారి వరకు వందలాది కుటుంబాలు నిలువనీడ కోల్పోయాయి. కోస్తా ఆంధ్ర ప్రాంతాన్నీ నాడు ఆ ఉత్పాతం దడదడలాడించింది. ఎటు చూసినా నష్టం, కష్టం.

అంతెందుకు – చెన్నైలోని మెరీనా బీచ్ ప్రాంతమూ కకావికలమైంది. సునామీ భారీ అలలు తీరప్రదేశాలన్నింటినీ భయకంపితం చేసేశాయి.

అండమాన్ మొదలు ఆంధ్రప్రదేశ్ వరకు అతలా కుతలం. తమిళనాడు తీరంలో అందులోనూ కడలూరు ప్రాంతంలో మృత్యుఘోష! అంతటి విలయ తరుణంలో సేవా సహాయ సహకారాల చిరునామాగా విస్తరించిందో పేరు. అప్పటి తమిళనాడు ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ సీనియర్ ఉన్నతాధికారి గగన్. గ్రామీణ అభివృద్ధి విభాగంలో ఉండేవారు.

కడలూరు సంక్షోభ బాధితులకు ఎంత అండగా ఉండాలో అంతగా ఉన్నారు. పంజాబీ అయినా, తాను పనిచేసిన తమిళనాడు పైనే మక్కువ ఎక్కువ. ‘నేను ఎక్కడ ఉంటే అదే నా స్వస్థలం. ఇది నాది– నాది ఈ ప్రాంతం అనుకు నేలా సేవ చేస్తుంటాను. సేవ అనేది ఇంకెక్కడి నుంచో ఊడిపడేది కాదు. నా విధుల్ని నేను మనస్ఫూర్తిగా పాటించడమే సేవాభావన’ అంటుండేవారు. అనడమే కాదు, ఆచరించి చూపించారు.

తమిళనాడు కేడర్. 1993 బ్యాచ్. ఐఏఎస్

అకాడమీ ముస్సోరీలో దృఢతర శిక్షణ. సివిల్,పోలీస్ అధికారులను రూపుదిద్దే కేంద్రస్థానం అది. ఉత్తరాఖండ్‌లోనిది. లాల్‌బహదూర్‌శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్. అక్కడ ఆల్ రౌండ్ బెస్ట్ ఫెర్మార్మెన్స్ గగన్‌దే. స్వర్ణపతక విజేత.

2003–2007 మధ్య కడలూరు జిల్లాకు కలెక్టర్‌గా గగన్ ఎంతగానో ఖ్యాతి పొందారు. సునామీ పీడిత తీరప్రాంతంలో పునర్ నిర్మాణ పనులకు సర్వశక్తులనూ వినియోగించారు. నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, అమెరికా అప్పటి అధ్యక్షుడు బిల్‌క్లింటన్ ప్రత్యక్ష ప్రశంసలను అందుకున్నారు.

2007–2010 సంవత్సరాల నడుమ తమిళనాడు గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా గగన్‌ది నిరుపమాన సేవానిరతి. ఎంత అంటే – 'కలెక్టర్ ఆఫ్ హీరోస్' అని అదివరకే 'ఔట్‌లుక్' వ్యవస్థ నుంచి బిరుదు పొందేంత! సహాయక చర్యల పర్యవేక్షణ కార్యదర్శిగా ఆ దీక్షాదక్షతలను కొనియాడుతూ 'అత్యుత్తమ సేవ' పురస్కృతీ గగన్‌నే వరించింది. ఇదంతా ఇద్దరు సోదరీమణులకు స్ఫూర్తి.

# మణీమణులు

అప్పటికి సుస్మిత, ఐశ్వర్య బాల్యదశలో ఉన్నారు. ఆ రోజుల్లో ఆ ఐఏఎస్ ఆఫీసర్ సేవలను చూశారు. ఆరాధన భావనను ఎంత గానో పెంచుకున్నారు. 'ఉంటే గగన్‌లా ఉండాలి. అదే చదవాలి. అలాగే పనిచేయాలి. మేమూ ఐఏఎస్ కావాలి' అనుకున్నారు. పాలన, పోలీసు సర్వీసులనే మనసు నిండా నింపుకొన్నారు ఇద్దరమ్మాయిలూ!

వారి తండ్రి రామనాథన్. తల్లి పేరు ఇలవరసి. మరుంగూరులో నివాసం. తల్లిదండ్రులు తమ పిల్లలను అల్లారుముద్దగా పెంచారు. ఎంత చదువుకుంటే అంతగా చదివిస్తామన్నారు. ఇంకేం... స్టడీస్‌లో దూసుకెళ్లారు అక్క, చెల్లెలు. ఉభయులూ అన్నా విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయ్యారు.

స్వర్ణోత్సవాలకు సంసిద్ధమవుతున్న విఖ్యాత విద్య సంస్థ అన్నా వర్సిటీ. చెన్నైలోని నాలుగు ప్రసిద్ధ సాంకేతిక వ్యవస్థల సమాహారం. నిరుడు స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ కేటగిరీలో రాజధాని పరంగా ప్రప్రథమ స్థానం. అంటే, ర్యాంకింగ్స్‌లో సాటిలేని మేటి. అటువంటి చోట డిగ్రీలు అందుకున్నారు ఆడపిల్లలిద్దరూ.

రైతు కుటుంబం నుంచి వచ్చిన ఇద్దరిలో ఒకరు ఐఏఎస్, మరొకరు ఐపీఎస్. వాటిని సాధించితీరాలని కంకణం కట్టుకున్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు సిద్ధమయ్యారు. అహోరాత్రులూ చదివారు. గతానికి సంబంధించి స్మృతి. భవితను సూచించేది మతి. ప్రస్తుతాన్ని వెల్లడించేది బుద్ధి. ఆ మూడింటికీ, కాలాలన్నింటికీ వర్తించేది ప్రజ్ఞ. వెల్లివిరిస్తే అపార ప్రతిభ. వ్యుత్పత్తితో కలగలిస్తే శక్తి సంపత్తి. వీటితోనే కదా ఎవరైనా శక్తియుతులూ యుక్తిపరులూ అయ్యేదీ!

దీనినే నిరూపించారు ఆ మహిళామణి రత్నాలు. కఠోర శిక్షణ అందుకుని, విజయ కిరీటాన్ని సొంతం చేసుకుని, స్ఫూర్తి పతాకాలను వినువీధిన ఎగురవేశారు. సుస్మిత ఆంధ్రప్రదేశ్ బ్యాచ్ ఐపీఎస్ హోదాలో గోదావరి ప్రాంతాన పోలీసు ఉన్నతాధికారిణి. ఐశ్వర్య తమిళనాట ఉన్న తూత్తుకుడికి అదనపు కలెక్టర్. త్వరలోనే ఒక జిల్లాకు ఎస్పీగా, మరొక జిల్లాకు కలెక్టరుగా ఉభయులూ అధికార బాధ్యతలు చేపడతారు. కుటుంబంలో ఇద్దరు వనితలు.

'అన్నింటికంటే ప్రబలశక్తి ప్రకృతి. దాన్ని మనం పరిరక్షిస్తే అదీ మనల్ని రక్షిస్తుంది. ఎంతో బాధ్యతాయుతంగా ఉండే ప్రకృతి ఒక్కోసారి ఆగ్రహిస్తుంది. ఆ ఫలితంగానే సునామీ వంటి ఉత్పాతాలు. తీవ్రత ఎంతటిదో చిన్నపుడు మేమూ చూశాం. ఆదుకునేందుకు ముందుకు వచ్చిన సేవాభావానికి ఎంతగానో ముగ్ధులమయ్యాం. మేమూ అలా జిల్లాల అధికారులం కావాలని అనుకున్నాం. అయ్యాం. సంకల్పమే మమ్మల్ని నడిపించింది, గెలిపించింది.

ఆర్థిక అవరోధాలు, చుట్టుముట్టే కష్టనష్టాలు, ఎదురయ్యే అవాంతర పరిస్థితులు ఏవీ ఉక్కు సంకల్పాన్ని తాకలేవు. అందుకు మేమే నిదర్శనం!. ఉక్కు అనగానే 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభభాయి పటేల్ గుర్తుకొస్తారు. శక్తియుక్తులకు వ్యక్తిరూపం. భారతరత్నగా సార్థక నామధేయులు. భాగ్యనగరంలోని పోలీసు అకాడెమీ ఆ పేరుతోనే! దేశరాజధాని నగరంతోపాటు గుజరాత్, ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, మహారాష్ట్రల్లో ఆ పేరుతోనే కదా అనేకానేక విద్యా సంస్థలున్నాయి. పరిపాలన, సాంకేతిక వ్యవస్థలు సైతం చోటు చేసుకున్నాయి. గుజరాత్‌లోనే ఉందికదా... సర్దార్ పేరున ఐక్యతా ప్రతిమ! నర్మదా నదీ ప్రాంతానికి శిఖరాయమానంగా నేటికీ నిలుస్తోంది. వందలాది అడుగుల ఎత్తున, వేలాది చదరపు కిలోమీటర్ల వ్యాసార్ధాన అలరారు తోంది. ఆ మహనీయ మూర్తిమత్వాన్నే మేము ఆదర్శంగా భావిస్తున్నాం. సమైక్యత, సమగ్రతల భారతావనిని మనసారా ఆశిస్తున్నాం? అంటు న్నారు ఈ వనితారత్నాలు. జిల్లాల అధికారులుగా నెరవేర్చాల్సిన కర్తవ్యాలు ఇంకెన్నో ఉన్నాయంటు న్నారు. ఇద్దరిదీ ఒక మాట, ఒకటే బాట.

వయసులో పిన్న అయిన ఐశ్వర్యది అఖిల భారత స్థాయిన మంచిర్యాంకు. మొదట్లో ఎంపికైంది రైల్వే అకౌంట్స్ సర్వీసుకి. ఆ దిశనుంచి మళ్లీ యూపీఎస్సీ రాసి ఇంకా మేలిమి ర్యాంక్ సాధించారు. అంటే తన రెండో ప్రయత్నం లోనే 44వ ర్యాంకును కైవసం చేసుకోగలిగారు. కేడరుకు అధికారిణిగా ఎంపికైనపుడు ఆమెకు 22ఏళ్లు. పట్టుదలకు పేరు మోసిన అక్క సుస్మిత కూడా ర్యాంకులో పట్టును నిలబెట్టుకున్నారు.

ఉభయుల్లో ఎవరిని పలకరించినా, మాట్లా డించినా, బాగున్నారా అన్నా–చేస్తున్న పనితోనే సమాధానం చెప్తుంటారు. ఏమైనా కానీ, ఎదురేదీ రానీ నిద్రే నీకొద్దు, నింగే నీ హద్దు అన్నట్లు ఉంటుంటారు. విధి నిర్వహణ సందర్భాల్లో...

***'రానున్న విజయాన్ని పిడికిట్లో చూడాలీ***
***ఆ గెలుపు చప్పట్లే గుండెల్లో మోగాలీ***
***నుదుటి రేఖలమీదనే సంతకాలు చేయాలీ***
***ఎదనిండా చిరునవ్వుల చిరునామాలై ఉండాలీ'***

అనేలా రోజువారీ పనుల్లోనూ ఉత్సాహ ప్రోత్సాహాలు కనబరుస్తుంటారు.

'నువ్వు పాడగలిగితే వెదురు వేణువు; నువ్వు చెక్కగలిగితే శిల ఇక శిల్పం' (తిరునగరి)ని గుర్తు చేస్తూ ఉంటారు ఇద్దరు అమ్మాయిలూ కూడా.

మనదేశాన ఐఏఎస్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన పటేల్ మాటల్లోనే చెప్పాలంటే – నాయకుడు/అధికారి తన పాలనలోని ఉత్తమ అంశాలను జన బాహుళ్యంలోకి తీసుకురావాలి. వారు అనుకున్నవాటికన్నా, సాధ్యం ఎంతవరకు అనేదానికన్నా ఉదాత్తతను సాధించగలగాలి. ఈ రీత్యా ఐఏఎస్, ఐపీఎస్ విజేత యువత భుజస్కంధాల పైన ఎన్నెన్నో బాధ్యతలున్నాయి. వాటిని చిరునవ్వుతో నిర్వర్తిస్తున్నందుకే కడలూరు సోదరీమణులు ఇప్పుడు వజ్రవైఢూర్యాలను తలపిస్తున్నారు. ప్రజల ఆశీస్సులను వినమ్రంగా స్వీకరిస్తున్నారు.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

"ధర్మం నశించిపోయింది", "ధర్మచ్యుతి జరుగుతోంది" వంటి మాటలు అనుదినం వినిపిస్తున్నాయి. నలువైపులా నైరాశ్యం వ్యాపించి సామాజిక జీవితం అధోగతిపాలై పోతున్నది. గోమాతల హత్యాకాండకు హద్దులేదు. సాధారణ ప్రజాహృదయం భయకంపితయై కింకర్తవ్య విమూఢతవల్ల దిక్కులు చూస్తున్నది. దేశంలోని ప్రజలంతా బీద సాదలనే భేదం లేకుండా శరణుకై పరితపించారు. పెద్ద పెద్ద హిందూరాజులూ, యోధులూ, సేనానులూ కూడ విదేశీయుల పాదసేవ చేస్తూ జీవితం గడుపుతున్నారు. సమాజ నాయకులూ; బుద్ధిమంతులూ; పరాక్రమవంతులూనని పేరు పొందినవారంతా దాస్యశృంఖాలచే బందీలై, నవాబుల కొలువు కూటాలలో జీవచ్ఛవాల్లా, నిర్జీవ ప్రతిమల్లా, ముసల్మానుల దుశ్శాసనాలకు లొంగి సర్వ విషయాలలోనూ, పూర్తిగా విఫలులై, ఆ వైఫల్య నైరాశ్యాలన్నిటికి, ఉపశమనంగా మహమ్మదీయ సుల్తానుల యెడ భక్తి కుదుర్చుకొని ఊరట చెందుతున్నారు.



# నవయుగ నిర్మాత

ఇలా నలుదిశలా చీకట్లు అలుముకొని యున్న సమయాన ఆశకు కాని, రక్షణకుకాని దారి తెన్నులు కనబడని సమయాన, అటు హిమాలయాల మొదలు, ఇటు కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య ఘోష ప్రతిధ్వనిస్తోందా అన్నట్లు (శాలివాహన శక 1549వ సంవత్సరం అక్షయనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమినాడు/ క్రీస్తుశకం 1627 మే నెల) హైందవీ స్వరాజ్యానికి ధార్మిక ప్రాతిపదికలు నిర్మించి ప్రజా జీవితాన్ని తీర్చిదిద్దిన వీరతపస్వి శివాజీ శివనేరి దుర్గాన, జిజాబాయి గర్భాన జన్మించాడు. ప్రాచీన సాంస్కృతిక జీవన ప్రవంతిని ఉగ్గుపాలతో రంగరించి పోసి భవిష్యత్తులో దేశాన్నీ, సమాజాన్నీ, స్వర్ణపథాన నడిపించే ఏకైక నాయకునిగా తయారుచేసి మాతృత్వానికి విలువనిచ్చింది జిజాబాయి. ఆమె సామాన్య స్త్రీకాదు, దేశ దాస్య విమోచనానికి, ఆత్మ గౌరవ ప్రతిష్ఠాపనకు జీవితమును నివాళించిన దేశ సేవిక.

**ఆదర్శపురుషుడు**

నేడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితుల కన్న దారుణ పరిస్థితుల్లో సాహసంతో నిల్చుని పరిస్థితులను జయించి తన ధ్యేయాన్ని సాధించి స్వతంత్ర శంఖారావం పూరించిన శివాజీని నేడు మనం స్మరించుకొందాం. ఆయన తన ప్రాణాలను కోల్పోయిన హుతాత్ముని వలెనో, వీరయోధునివలెనో జీవించలేదు. పరిస్థితులను జయించాలన్న దృఢవాంఛతో తన బుద్ధి చాతుర్యాన్నీ, నడవడికనూ వినియోగించి, ఆదర్శాన్ని సాధించిన మహా పురుషుడాయన. ఆయన హైందవ శక్తిని సృష్టించలేదు. ఆ శక్తి అంతకుముందే పుట్టి ఛిన్నాభిన్నమైన చెల్లాచెదురై పడి ఉంది. ఆ శక్తిని ఒక్కటిగా బంధించి, దేశభక్తిచే పునీతం చేసి; సాక్షాత్తు హైందవ ప్రజల పాలిట దైవంలా ప్రత్యక్షమయినాడు. తన ఉద్యమానికి ఊపిరి "స్వతంత్ర సాధన"గా పెట్టుకున్నాడు. తల్లిని పూజించినాడు, తాను పూజలనందినాడు. సంపూర్ణ సంతృప్తితో "బానిసగా చచ్చి వీరునిగా బ్రతకండి" అని దేశానికి సందేశమిచ్చినాడు.

**శివాజీ సామ్యవాదియా?**

సామ్యవాద నాయకులు కొందరు శివాజీని తమ పార్టీలో చేర్చుకున్నారు. శివాజీ మహారాజు ధర్మ సంస్థాపకుడు కాదనీ, సామ్యవాద విప్లవ నాయకుడనీ నిరూపించడానికి పత్రికలలో వ్యాసాలు రాశారు. శివాజీ మహారాజు వర్గ పోరాటాన్ని ప్రోత్సహించా రనీ, కర్షకులను జమీందారుల బారి నుంచీ, సర్దారుల బారి నుంచీ రక్షించడానికే ప్రయత్నించాడనీ ప్రతి పాదించారు. కాని శివాజీ చేసిన నిజమైన కార్యక్రమం మరుగున పడలేదు. తన ఉద్దేశాన్ని గురించి, కార్యక్రమాన్ని గురించి, ఆయన స్పష్టంగా రాసి ఉంచారు. దానిని సందేహించడానికి వీలులేదు. శివాజీ కర్షకులను (మావళులను) సంఘటితపరచిన మాట వాస్తవమే. కాని 19వ శతాబ్దంలో జన్మించిన కారల్ మార్క్స్ వ్రాసిన పుస్తకాలను చదివి 17వ శతాబ్దంలో జన్మించిన శివాజీ 'వర్గపోరాట' సిద్ధాంతాన్ని అనుసరించి సామ్యవాద సంఘటన చేశాడనడం కానీ, సామ్యవాద విప్లవాలను లేవదీశాడని అనడంకానీ శుద్ధ అబద్ధం. యదార్థం ఒకటి ఉన్నది. శివాజీ జీవితం శంకింపరాని యదార్థం కావడం వల్ల ఏ పార్టీ ఆయనను విడువదలచుకొనలేదు. కానీ నిజమైన ఆయన మహత్తును రూపుమాపడానికే కొన్ని పార్టీలు ఈ ప్రయత్నాలన్నీ చేస్తున్నాయి. కాని ఇలా చేయడం, తమ కండ్లలో తాము దుమ్ముజల్లుకొనడమే. ఆ మహాపురుషుని మరువడానికి, మరిపించడానికి ఎంత ప్రయత్నించినా ఆయన తన ప్రభావాన్ని దేశానికి కనబరుస్తూనే ఉంటాడు. శివాజీ మహారాజును మొగల్ సామ్రాజ్యాన్ని నిరోధించినందుకు 'మూర్ఖు'డని తిట్టి తీవ్రంగా విమర్శించిన ఒకానొక మహానుభావుడు దేశ విభజన సమయంలో నలువైపులా నిరాశ, అంధకారం కన్పించగా హృదయస్ఫూర్తిగా మేని గగుర్పాటుతో 'శివాజీ చరిత్రను స్మరించుకొననిచో మన జాతి అభ్యుదయాన్ని పొందజాలదు' అని అంగీకరించవలసి వచ్చింది.

మానవుని జీవితం, భౌతిక సంబంధమైన విషయాలకే స్థిమితమై ఉందని మార్క్స్ దృక్పథం. కాని మానవుడు పశువును బోలిన ప్రాణే అయితే నియమబద్ధమైన జీవితాన్ని ఎందుకు గడుపుతున్నాడు? తోటివారి కష్టాలను తనవిగా భావించుకొని ఎంతటి త్యాగానికైనా సిద్ధపడగల చిత్తస్థైర్యం అతనికి ఎలా లభిస్తున్నది? పరోపకారానికై తన సర్వస్వాన్ని సమర్పించాలనే ఉదాత్త భావం అతని మనసులో ఎందుకు జనిస్తున్నది? ఈ ప్రశ్నలకు 'కమ్యూనిజం' సమాధానం ఇవ్వలేదు.

**బాల్యం**

షాహజీ లాంటి విపుల పరాక్రమవంతుడూ, రాజనీతి విశారదుడూ, నిజాం నవాబుకు వారసుడైన ఒక బాలునికి, రాజ్యం ఇప్పించటానికి ఎన్నో సంవత్సరాలవరకు మొగలులతో యుద్ధం చేస్తూ వచ్చాడు. ఒక విదేశీయునికి రాజ్యం ఇపిప్పంచటానికి ఇంత కష్టపడడమా? ఆ విదేశీయుని బదులు తాను రాజు కావడానికో, తన బదులు స్వదేశీయుడగు మరొకనిని రాజుగా చేయడానికో ప్రయత్నించడం శ్రేయస్కరమనే భావమే ఆయనకు స్ఫురించలేదు. తన దేశంలో తన రాజ్యాన్ని నెలకొల్పు కోవాలనే సహజవాంఛ కూడా చచ్చిపోయింది. అప్పటి పరిపాటిననుసరించి తన కుమారుడు కూడా బీజాపూర్ దర్బారులో ఒక సర్దారు పదవిలో ఉండాలనీ, నవాబు కృపకు పాత్రుడు కావాలనీ అతడు వాంఛించాడు. దానికై చిన్నతనం నుంచే నవాబు దృష్టిలో తన కుమారుడు ఉండాలని ఒకసారి శివాజీని, పాదుషా దర్శనార్థం షాహజీ తీసుకొనిపోయినాడు. అప్పుడు శివాజీ ఎనిమిదేండ్ల

# ఛత్రపతి శివాజీ

ప్రాయంవాడు. చదువు సంధ్యలు తెలియని ఆ పసితనం లోనే, ప్రపంచం ముందు దేశభక్తికొక పరమాదర్శాన్ని శివాజీ ఉంచాడు. ఆయన ప్రతి రక్తాణువులోనూ దేశభక్తి వెల్లువలా ప్రవహిస్తూ ఉండేది. స్వతంత్ర కాంక్ష గల ఆ బాలవీరునికి బీజాపూర్ దర్బారులో ప్రవేశించడానికే ఇష్టంలేదు. దర్బారులో, నవాబు సమక్షాన చేరగానే వంగి సలాం చేయమని శివాజీకి షాజీ సూచించాడు. కాని ఆ నవాబు తనకు రాజుకాదు. కనుక తాను సలాం చేయనవసరంలేదని శివాజీ నమస్కరించలేదు. దీనితో దర్బారులో కలకలం బయలుదేరింది! బీజాపూర్ సేనాని అఫ్జల్‌ఖాన్ నెత్తిపైనున్న రాజు బొమ్మ తెగిపడింది!! బీజాపూర్ సుల్తాను సింహాసనం బెణికింది. ఈ బాలుని సాహసానికి ఎందరో విస్తుపోయారు. ఇతడు విప్లవవాది అని కొందరన్నారు. 'షాజీ కూడా విప్లవవాది ఏమో! కుమారునికి కూడా అలాంటి శిక్షణ ఇచ్చాడేమో' అని అనేకులు భ్రమపడ్డారు. వాతావరణం అంతా అట్టుడికింది. కానీ శివాజీ మాత్రం తన స్థానం నుంచి చలించలేదు. రాజ్యంలో ఏ బీజాపూర్ నవాబు ముందు శివాజీ మోకరిల్లలేదో, ఆ నవాబే అటు తరువాత శివాజీని స్వతంత్ర హిందూ నాయకునిగా అంగీకరించి వినయ పూర్వకంగా తన రాజధానికి రమ్మని ఆహ్వానించాడు. ఈ మారు శివాజీ బీజాపూర్‌కు రాజస వైభవంతో, ఏనుగంబారీపై నవాబును కలుసుకోవడానికై వెళ్లాడు. ఇతరులు వచ్చి తనముందు మోకరిల్లడమే తప్ప తాను గద్దెదిగడమనేది ఎరుగని ఆ నవాబు శివాజీ నాహ్వానించేందుకు అమాంతం గద్దె దిగి, ఎదురేగి తనకు తానై శివాజీకి తలవంచాడు. కేవలం తన 50 సంవత్సరాల అల్ప వ్యవధిలో అవిరళ కృషి సల్పి ఆయన ఈ విచిత్రాన్ని చేసి చూపాడు.

**సంఘటన వైఖరి**

తండ్రితో సరిపడనందున, శివాజీ రాజ్యంలోనే బీజాపూర్‌లో ఉన్న ఇల్లు వాకిలీ విడిచి పూనా పరిసర ప్రాంతాలలోని 'శివనేరి' దుర్గాన నివసించాడు. అక్కడే ఆబాల గోపాలాన్నీ కూడగట్టాడు. అనేక గ్రామాలలో పంచాయితీలు నెలకొల్పాడు. మద్య నిషేధాన్ని ఒక వ్రతంగా చేయించగలిగాడు. తానాజీ మాల్‌సూరే, తమ్ముడు సూర్యాజీ, బాజీ ఫకల్కార్, నేతాజీ పాల్కార్, మోరోపంతు, ఆబాజీ సోన్‌దేవు, జనార్దనపంతు హనుమంతే, ఉదయాజీపవరు మున్నగు వీరులను సమైక్యతా సూత్రంతో ఒక్క త్రాటి మీదకు తెచ్చాడు. ఇలా రేయింబవళ్లు కొండలూ, వాగులూ అని లేకుండా తిరిగి గ్రామీణ ప్రజలను ఏకమొనర్చి వారిలో భాషా, స్వాభిమానమూ, ప్రాంతమూ, కులమూ వంటి సంకుచిత, దురభిమానాలను తొలగించి, హిందూ సమాజ సంస్కృతుల పట్లా, భారతీయ రాష్ట్రం పట్లా, అభిమానాన్ని, గౌరవాన్నీ, ప్రేమనీ జాగృతమొనరించి నూతన హిందూ సామ్రాజ్య ప్రతిష్ఠాపనకు వారిలో త్యాగనిష్ఠా, శ్రద్ధాది భావాలను నిర్మించి తన అడుగు జాడల్లో నడిపించుకొని చరిత్ర గతినే మార్చివేసినాడు.

ఇంతటి గురుతర కార్యం ఆయన ఎలా చేయగలిగాడు? హృదయంలో అత్యంత ఉద్వేగాగ్ని ఉండేది. కాని ఎంతో నిగ్రహాన్ని ప్రదర్శించాడు. విజయాన్ని సాధించడానికి అనుసరించవలసిన వైఖరి ఆయనకు కరతలామలకం. శివాజీ శూరుడగు సుక్షత్రియుడు. అయినా ఆయన ఎన్నోసార్లు రణరంగాన్ని విడిచి పారిపోయాడు. పారిపోవటం అనేది బాహ్యంగా చూస్తే పిరికిపందల విషయం లోనూ, వీరుల విషయంలోనూ ఒకటిగానే కన్పిస్తుంది. కాని వారి మనోభావాలు వేరు వేరుగా ఉంటాయి. షాయిస్తఖాన్ విశాల సైన్యంతో తన రాజ్యాన్ని జయించ డానికి వచ్చినపుడు, శివాజీ కూడా ఒక్కొక్క దుర్గమే విడిచిపెడుతూ పారిపోయినాడు. ఆ పారిపోవటం చూచి షాయిస్తఖాను ముక్కుమీద వేలువేసుకొన్నాడట (ఆ వేలు తరువాత శివాజీ కత్తికి బలిఅయింది). ఇంతేకాదు, తన రాజధాని 'పూన'ను తన రాజసౌధాన్ని విడిచి పారిపోయినాడు. ఒక్కొక్క కోటలో కనీసం ఆరేడుమాసాలు నిలుచుని పోరాడగల శక్తి శివాజీ సైన్యానికి ఉన్నదని షాయిస్తఖానుకి తెలియకపోలేదు. కాని తన రాకతో శివాజీ పారిపోవటం వల్ల షాయిస్త ఖానుని ఉత్సాహం రెట్టింపయింది. శివాజీ రాజధానిలో, రాజసౌధాలలో ప్రవేశించిన తనకిక ఎదురేమిటని అతడు భావించాడు. వెంటనే శివాజీ రాజసౌధాలలో ప్రవేశించాడు. ఇక ఈ 'కొండ ఎలుక'కు ఓడించటమెంత? అని అపోహపడ్డాడు. కాని అదే సౌధంలో శివాజీ షాయిస్తఖానుని అయిదువేళ్లను తెగనరికినప్పుడు, తన కుమారుని శవాన్ని సైతం, తీసుకుపోవడానికి వీలు లేక షాయిస్తఖాను భయంతో పారిపోయాడు. అతను అటు పిమ్మట దక్షిణానికి రావటం అంటే వణికిపోయే వాడుట. శివాజీ, షాయిస్తఖాను లిద్దరిలో పారి పోవటం అనే మాటను ఎవరివల్ల ఉపయోగించాలి? చివరకు రణరంగాన్ని విడిచి పారిపోయిందెవరు? షాయిస్త ఖానుని చుట్టూ లక్ష సైన్యం ఉండేది. అంతమందిని ఎదిరించటానికి ఎంత సాహసం కావాలి? శివాజీ యుక్తిపరుడు. సాహసాన్ని ఆయన ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు. సాహసం చూపినప్పుడల్లా విజయం తప్పక లభించేది. "నేను జీవించే ఉంటాను. శత్రువులను ఓడించి తీరతాను. భారతదేశాన్ని ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆదర్శనీయంగా, దేదీప్యమాన ఉజ్జ్వల కాంతి పుంజంతో పురోగమింప చేసి తీరుతాను. ఇందులో పాప పుణ్యాలకూ, సుఖదుఃఖాలకు సంబంధించిన ఎట్టి సమస్యాలేదు. అంతిమ విజయానికై ఏమైనాసరే చేయడానికి సిద్ధమే" ఇదే శివాజీ వైఖరి.

**గుణగణాలు**

శివాజీ అపార మేధాసంపత్తి గలిగిన యుక్తి రథుడు. యుద్ధనీతిని సమగ్రంగా గ్రహించిన వ్యక్తి . నలువైపులా కన్పించే భయాందోళనలవలన,



అశాంతివలన, దండలుద్దై తన సక్రమ పంథాను విడిచిపెట్టడు. విజయాన్ని కోరుకునే యోధుడు అంతిమ విజయం కోసమే తన సర్వ ప్రయత్నాలు సాగిస్తాడు. అలాంటి వ్యక్తి తన వైఖరిని మార్చుకోడు. విజయం లభించక తప్పదనే అపారమైన విశ్వాసం ఉంటుంది అతనికి. తాను జీవించియుండగానే హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించగలిగాడు. ఆయనలో ఏ గుణాన్ని పరిశీలించినా అది ఆయన గొప్పతనాన్ని వేనోళ్ల చాటడమే కాక మనకు అనుసరణీయంగా భాసిల్లుతూంటుంది.

**– డి. సీతారామారావు**

**('జాగృతి', 23.06.1961)**



ప్రపంచ సుందరిమణుల పోటీలు హైదరాబాద్‌లో మే 7వ తేదీ నుంచి మే 31 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. 108 దేశాలకు చెందిన అందాల భామలకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇచ్చింది. అంతర్జాతీయ వార్తల్లో నిలిచింది. అంతేనా? అంటే.. వాస్తవానికి కూడా అంతే అన్నట్లుగా నడిచింది.రూ. వేల కోట్లు ఖర్చు చేశారు. ముఖ్యమంత్రి సహా ప్రభుత్వ యంత్రాంగమంతా దాదాపు నెల రోజుల పాటు ఈ పోటీలకు సంబంధించిన టాస్క్‌లలోనే నిమగ్నమైపోయారు. ఎవరేం చేశారంటే అరకొర సమాధానాలే తప్పితే.. ఈ సువర్ణావకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారా? అంటే.. కాదనే వాదనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ పోటీలు ప్రభుత్వానికి పెనుభారంగా మారాయే తప్ప చెప్పుకోదగిన స్థాయిలో ప్రయోజనం కలిగిందా? అంటే.. సాక్షాత్తూ ప్రభుత్వంలోని వారే మనస్ఫూర్తిగా అంగీకరించలేని పరిస్థితి. పైగా మొదటినుంచీ పలు వివాదాలు చోటు చేసుకున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో న్యాయపరమైన అంశంలోనూ విదేశంలోని కోర్టుకు హాజరు కావాల్సిన అనివార్యత ఎదురవుతోంది. ఈ పోటీల్లో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందా? లేదంటే రన్నరప్‌గా నిలిచిందా? కాదంటే చతికిల పడిందా? అన్న విశ్లేషణ తప్పనిసరిగా జరగాల్సిన అవసరం ఉంది.

# అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరి

హైదరాబాద్‌లో మిస్ ఇండియా పోటీలు జరుగుతున్న వేళ.. బీఆర్ఎస్ పార్టీ ఎక్స్‌లో ఓ ట్వీట్ చేసింది. సోషల్ మీడియాలో దాన్ని వైరల్ చేసింది. “దేశం అంతా యుద్ధ వాతావరణం... కానీ నయా నీరో రేవంత్ మాత్రం మిస్ వరల్డ్ అందాల పోటీల్లో మునిగి తేలుతున్నాడు! సిగ్గు! సిగ్గు!!” అనేది ఆ ట్వీట్ సారాంశం. దానికో డిజైన్డ్ ఇమేజ్ జత చేశారు. పైన యుద్ధం డిజైన్, కింద మిస్ వరల్డ్ పోస్టర్. మధ్యలో ఫిడేల్‌తో రేవంత్ రెడ్డి. ఓ పక్క భారత్–పాక్ మధ్య సరిహద్దుల్లో అలజడి జరుగుతుంటే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రోమ్ నగరం తగులబడు తుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహ రిస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విమర్శలు చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడ ఏ చిన్న లొసుగు దొరికినా సోషల్ మీడియా ద్వారా టార్గెట్ చేస్తోన్న బీఆర్ఎస్ పార్టీ మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభంలోనే ఈ ప్రచారం మొదలెట్టింది. వాస్తవానికి బీఆర్ఎస్ చేసిన ఈ పోలిక సరిగ్గా అతకలేదు. సర్కారుపై నిందలు వేయాలన్న ఆత్రుత తప్పితే అందులో సారం లేదన్నది మామూలుగానే నెటిజన్లకు అర్థమైపోయింది. అధికారం కోల్పోయి నప్పటి నుంచీ బీఆర్ఎస్‌లో అసహనం పెరిగిపోయింది. పార్టీ ముఖ్యనేతలు తమ అసహనాన్ని సోషల్ మీడియా టీమ్‌లతో జనాల్లోకి వదులుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా అంత దీటుగా కాకపోయినా అడపా దడపా తమ సోషల్ మీడియా టీమ్‌లను ఉసిగొల్పుతోంది.

**ఖర్చులో సగం - ఆదాయంలో ఎగనామం :**

72వ మిస్‌వరల్డ్ పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. పోటీల నిర్వహణ చివరిదశకు వచ్చే నాటికి రూ.57 కోట్లుగా ప్రకటించింది. ఈ మొత్తంలోనూ మిస్ వరల్డ్ సంస్థ సగం భరిస్తుందని చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ పోటీలకు సంబంధించి వచ్చిన ఆదాయం మొత్తం ఆ సంస్థకే చెందుతుంది. ఆదాయం నుంచి తెలంగాణ ప్రభుత్వానికి వాటా ఇవ్వడం లేదని ఆ సంస్థ చెబుతోంది. అంటే.. ప్రపంచ దేశాల దృష్టి మొత్తం ఇటువైపు మరలిన దశలో నిర్వహణ ఖర్చుల కంటే పలు రెట్లు ఎక్కువగా ఆదాయం సమకూరు తుందని చెబుతున్నారు. అయితే, ప్రభుత్వం కోణంలో చూస్తే.. ఉద్యోగులకు పెండింగ్ డీఏలు చెల్లించేందుకే ఖజానాలో డబ్బు లేదని బాహాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి అందాల పోటీల నిర్వహణకు మాత్రం రూ. కోట్లు ఖర్చు చేశారు. దీనిపై ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి తీవ్రస్థాయిలో నిరసన ఎదురయ్యింది. మరోవైపు చూస్తే.. ఈ పోటీలపై రాజకీయ రచ్చ నడిచింది. రాష్ట్రం అప్పుల్లో అల్లాడుతుంటే అందాల పోటీల కోసం రూ.కోట్లు ఖర్చు అవసరమా? అని విపక్షాలు నిలదీశాయి.

ఈ పోటీలను కవర్ చేసేందుకు దాదాపు 3 వేల మంది ప్రపంచ మీడియా ప్రతినిధులు హాజరయ్యారని చెబుతున్నారు. దేశ విదేశాల నుంచి హాజరైన ప్రముఖులు, అతిథులు, అందగత్తెలకు శంషాబాద్ విమానాశ్రయంలోనే తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా స్వాగతం పలికారు. పోటీలు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమై, హైటెక్స్‌లో ముగింపు వేడుకలు జరిగాయి. పోటీదారులు రాష్ట్రంలోని పలు చారిత్రక, ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాల సందర్శనలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నాగార్జునసాగర్ బుద్ధవనం, హైదరాబాద్ చార్మినార్‌లో హెరిటేజ్ వాక్, లాడ్ బజార్‌లో షాపింగ్, యునెస్కో గుర్తింపు పొందిన యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి చేనేత గ్రామ, రామప్ప దేవాలయం, యాదగిరిగుట్ట, వరంగల్ వేయిస్తంభాల గుడి, కాకతీయుల కోట, మహబూబ్‌నగర్ పిల్లలమర్రి, హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన, తెలంగాణ సచివాలయంలో డ్రోన్ షో వీక్షణ వంటి పలు కార్యక్రమాలను రూపొందించారు. ‘ఈ పోటీల నిర్వహణను పూర్తిస్థాయిలో పెట్టుబడులను ఆకర్షించే వేదికగా మార్చుకుంటాం. అందుకే ప్రత్యేకంగా



# గేది ఎంత?

పర్యటనలు ఏర్పాటు చేశాం. ప్రధానంగా విదేశీ సంస్థలు, ప్రముఖులు, ప్రతినిధుల ముందు ప్రదర్శనలతో తెలంగాణ వైభవాన్ని, ఘనతను చాటి, పెట్టుబడులకు గల అవకాశాలను వాళ్ల మనస్సుల్లోకి చొప్పించగలుగుతాం' అని ప్రభుత్వం ప్రకటనలు చేసింది.

**అధికారుల అలసత్వం?**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన మిస్ వరల్డ్ పోటీల్లో ప్రభుత్వ పెద్దలు ఆశించిన రీతిలో కార్యాచరణలేదని అంతర్గత పరిణామాలను బట్టి తెలుస్తోంది. అనుకున్న రీతిలో స్పాన్సర్‌షిప్‌లు రాబట్టడంలో పలువురు అధికారులు వైఫల్యం చెందారని ప్రభుత్వం భావించింది. అందుకే పోటీలు జరుగుతుండగానే పర్యాటక శాఖ నుంచి పలువురు అధికారులను బదిలీ చేసింది. పెట్టుబడులు ఆకర్షించడం, విదేశీ టూరిస్టులను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేసిన సూచనలను కొందరు సరిగా పట్టించుకోలేదని ప్రచారం జరిగింది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిను స్పాన్సర్ల పట్ల ఒకరిద్దరు అధికారులు ఉదాసీనంగా వ్యవహరించినట్లు భావించిన ప్రభుత్వం వారిపై వేటు వేసినట్లు చర్చ జరిగింది.

**మిస్ ఇంగ్లండ్ ప్రకంపనలు**

ఇక...మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్ పెద్ద బాంబు పేల్చింది. చార్మినార్ వద్ద హెరిటేజ్‌వాక్, చౌమహల్లా ప్యాలస్‌లో డిన్నర్ తర్వాత మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ అర్థాంతరంగ పోటీల్లో నుంచి వైదొలిగింది. స్వదేశానికి వెళ్లిన తర్వాత ఊహించని ఆరోపణలు చేసింది. ఈ మిస్ వరల్డ్ పోటీలు అనాసక్తిగా ఉన్నాయని, పోటీదారులతో వ్యవహరించే ధోరణి అభ్యంతరకరంగా ఉందని, నిర్వాహకుల వైఖరి నచ్చలేదని, అందుకు పోటీల నుంచి తప్పుకున్నానని వ్యాఖ్యానించింది. మిస్ వరల్డ్ పోటీలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని, అందుకే తాను పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిపింది. అల్పాహార సమయంలో, ప్రైవేటు ఈవెంట్స్ జరుగుతున్న సందర్భంలో డబ్బు, హోదా ఉన్న పురుషులు, స్పాన్సర్ మధ్య నిరంతరం మేకప్ మార్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. అలాంటి డ్రస్సులే వేసుకోవాలని చెప్పడం వేశ్యను తలపించేలా ఉందని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం మిస్ వరల్డ్ నిర్వహణ, ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైనట్లు యూకే ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపించింది. మిస్ వరల్డ్ పోటీల్లో ఈ పరిణామం అత్యంత వివాదాస్పదంగా నిలిచింది.

అయితే, ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలను వ్యాఖ్యలను నిర్వాహకులు ఖండించారు. తన తల్లి అనారోగ్యం అంటూ పోటీ మధ్యలోంచి తిరిగి వెళ్లిపోయిన మిల్లా మాగీ.. అక్కడికి వెళ్లిన తర్వాత అనుచిత ఆరోపణలు చేస్తోందని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ స్పష్టం చేసింది.

మిల్లా మాగీ చేసిన ఆరోపణలు తీవ్ర విమర్శలకు దారితీయడంతో, రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్, ఐపీఎస్ రెమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటైంది. సభ్యులు ముగ్గురు ప్రపంచ సుందరి పోటీదారులను వ్యక్తిగతంగా కలసి, 'పోటీలు జరిగే తీరుతో పాటు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఎవరి నుంచైనా సమస్యలు ఎదురవుతున్నాయా?' లాంటి వివరాలు సేకరించారు.

విచారణ ప్రక్రియను వీడియోలుగా రికార్డు చేశారు. మిల్లా మాగీ ఆరోపించిన రోజు ఆమె పాల్గొన్న డిన్నర్‌లో ఎవరెవరు పాల్గొన్నారు? ఆరోజు ఆమెతో ఆ టేబుల్ దగ్గర కూర్చున్నవాళ్లు ఎవరు? తదితర పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. మిల్లా మాగీ ఆరోపణలు వాస్తవం కాదని విచారణ బృందం ప్రభుత్వానికి నివేదించింది.

**రామప్ప వద్ద వివాదం:**

రామప్ప దేవాలయం సందర్శన సమయంలోనూ నిర్వాహకుల తీరుపై వివాదం చెలరేగింది. ప్రపంచ సుందరి పోటీదారులు రామప్ప దేవాలయం సందర్శించిన సమయంలో కాళ్లు కడుక్కునేందుకు ఇత్తడి చెంబు ఇచ్చారు. అయితే, ఒక వీడియోలో ఓ యువతి.. మిస్ వరల్డ్ పోటీదారు కాళ్లు నాప్కిన్‌తో తుడిచిన దృశ్యం వైరల్ అయ్యింది. దీన్ని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించంతో పాటు సోషల్ మీడియాలో విమర్శించింది. నెటిజన్లు కూడా మండిపడ్డారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన, అవమానకరమైన, అత్యంత హీనమైన చర్య. యావత్ మహిళా లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి" అంటూ పోస్టులు చేశారు. అయితే, ఈ వివాదంపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. వాస్తవానికి మే 14వ తేదీన కొందరు పోటీదారులను పోచంపల్లికి, మరికొందరిని వరంగల్ వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట, రామప్ప గుడికి తీసుకెళ్లారు. వరంగల్ లో రెండు జట్లుగా విడదీసి వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయానికి తీసుకెళ్లారు. వీరంతా సంప్రదాయ చీరకట్టులో వెళ్లారు. రామప్ప, వేయి స్తంభాల ఆలయాలకు వెళ్లిన సమయంలో నీళ్లతో కాళ్లు కడుక్కునేందుకు ఇత్తడి పళ్లెం, చెంబు వంటి ఏర్పాట్లు చేశారు. గైడ్ ఇస్తున్న సూచనలకు అనుగుణంగా పోటీదారులు కాళ్లు కడుక్కుంటూ, ఫోన్లలో వీడియోలు రికార్డ్ చేసుకున్నారు. ఈ సమయంలో కొందరు చెంబులో నీళ్లతో ఏం చేయాలో తెలియక అటూ ఇటూ చూస్తూ కనిపించారు. ఇంకొందరు తోటి వారిని చూస్తూ కాళ్లు కడుక్కున్నారు. అయితే, స్థానిక మహిళా వలంటీర్లు కొందరు పోటీదారుల పాదాలపై చెంబుతో నీళ్లు పోస్తూ కనిపించారు. రామప్ప ఆలయ సంఘటనలో ఆ వాలంటీర్ ఉత్సాహం మినహా స్థానికులతో అంద గత్తెల కాళ్లు కడిగించలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ప్రపంచ సుందరి పోటీలు రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టాయంటోంది ప్రభుత్వం. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించామని, పెట్టుబడులు కూడా రాబోతున్నాయని చెబుతోంది. పోటీలను పురస్కరించుకొని హైదరాబాద్‌లో హోటళ్లు, రవాణా రంగం కిటకిటలాడాయి. నగర సుందరీ కరణ, నగరం రోడ్ల మీద పెయింటింగ్‌లు, కళా ఖండాల రూపకల్పన, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లకు ప్రభుత్వం పెద్దమొత్తంలో ఖర్చు చేసింది. అదే సమయంలో చాలా సంక్షేమ పథకాలకు సంబం ధించిన చెల్లింపులు లబ్ధిదారులకు చేరకపోవడం, ఇటు మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు పెద్దమొత్తంలో ప్రభుత్వం ఖజానా నుంచి ఖర్చు చేయడం విమర్శలకు దారి తీసింది.

సుజాత గోపగోని,
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ పంపిణీ విధానాన్ని రద్దు చేసింది. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణి కార్యక్రమాన్ని జూన్ ఒకటి నుంచి ప్రారంభించింది. ఇంటింటికి రేషన్ పేరుతో కొనుగోలుచేసిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్స్ వాహనాల నిర్వహణ ఖర్చులు ప్రభుత్వంపై భారంగా మారడం, ఈ వాహనాల ద్వారా బియ్యాన్ని నల్లబజారుకు తరలించారనే ఆరోపణలతో ప్రభుత్వం 'ఇంటింటి పంపిణీ' వ్యవస్థను రద్దు చేసింది.**



# పాత పద్ధతిలోనే రేషన్

రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలు రేషన్ కార్డులు కలిగి ఉండగా, 29,796 రేషన్ షాపుల ద్వారా సరుకులు అందిస్తారు. పునరుద్ధరించిన దుకాణాల వద్దే సరుకుల అందజేత ప్రక్రియ కింద ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు పంపిణీ చేస్తున్నారు. లబ్ధిదారులు 15వ తేదీలోపు ఎప్పుడైనా తమకు తీరిక దొరికినప్పుడు సమీపంలోని ఏ రేషన్ షాపు వద్దకైనా వెళ్లి బియ్యం తీసుకోవచ్చు. ఆదివారాలు, పండుగలు, ఇతర సెలవు రోజుల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. రేషన్ షాపులకు రాలేని దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు రేషన్ డీలర్లు వారి ఇళ్ల వద్దకే సరుకులను అందిస్తారు.

**నిర్వహణ వైఫల్యం - దుర్వినియోగం**

కేంద్ర ప్రభుత్వం కార్డుదారుల్లో ప్రతి వ్యక్తికి ఐదు కిలోల చొప్పున ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఉచితంగా అందిస్తోంది. కచ్చితత్వంతో కూడిన తూకం, నాణ్యమైన సరఫరా విధానం కోసం తూకం యంత్రాలు, ఈ-పోస్ మిషన్లను అనుసంధానం చేసి పంపిణీ చేపట్టాలని సూచించింది. ఈ మేరకు 2020 వరకు ప్రభుత్వ రేషన్ దుకాణాల్లోనే బియ్యం సరఫరా చేసేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం దీనిని సొంత లాభానికి వాడుకుంది. ఇంటింటికి నేరుగా బియ్యం సరఫరా చేస్తామని చెప్పి మరో అవినీతి వ్యవహారానికి తెరతీసింది. కొందరు అబ్ధిదారులను ఎంపిక చేసి వారికి బ్యాంకు రుణంతో 9,260 వాహనాలను ఇప్పించి వారికి సబ్సిడీతో పాటు నెల జీతంగా రూ.27 వేల చొప్పున ఇస్తూ ఇప్పటి వరకు రూ.1,860 కోట్లు ఖర్చుచేసింది. అయినా ఈ వాహనాల ఏర్పాటు లక్ష్యం మాత్రం నెరవేరలేదు. ఇంటింటికీ సరకులు సరఫరా చేయకుండా.. ఎక్కడో వీధి చివర్ల వాహనాన్ని నిలపడంతో 'డోర్ డెలివరీ' కాస్తా 'స్ట్రీట్ డెలివరీ'గా మారింది. వాహనం ఎప్పుడు వస్తుందోనని పనులు మాని పడిగాపులు కాయాల్సి వచ్చేది. వాహనం వచ్చినప్పుడు కార్డుదారులు అందుబాటులో లేకుంటే ఇక ఆ నెలకు సరుకులు పొందే అవకాశం కోల్పోయినట్టే. లేదా వాహనం ఎక్కడుందో అంటూ వీధుల వెంట తిరగాల్సిన దుస్థితి. వరుసగా మూడు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డులు రద్దయిపోతాయన్న భయంతో కూలిపనులు, చిరుద్యోగాలకు సెలవు పెట్టి మరీ రేషన్ వాహనాల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. అందరికీ పంపిణీ చేయకపోవడంతో మిగిలిపోయిన బియ్యాన్ని కూడా

---

**గమనిక: 02-08 జూన్ 2025, సంచికలో 'భారత్ శక్తిమంతం కావాలి' (సర్ సంఘచాలక్ డా.మోహన్‌జీ ముఖాముఖీ)లో పే.9/10లో సాంకేతిక కారణాలతో కొన్ని వాక్యాలు అచ్చు కాలేదు. ఆ ప్రశ్న జవాబులను మరొకసారి ప్రచురిస్తున్నాం. పాఠకులకు కలిగిన అసౌకర్యానికి క్షంతవ్యులం.**

**సంఘాన్ని ఎవరైతే బయట నుండి చూస్తారో, సంఘ అనుభూతి ఎవరికైతే కలుగదో వారికి సంఘం రూపురేఖలు మాత్రమే అర్థమవుతాయి. కానీ ఇంత సుదీర్ఘ ప్రయా ణంలో సైద్ధాంతిక విమర్శ, ఆత్మచింతన ప్రక్రియ ఎలా ఉంటుంది?**

దానికి ఒక ప్రక్రియ ఉంది. అందులో నిశ్చితమైన ఆశయాలు, ఉద్దేశాలు ఉన్నాయి. వాటిని అందించే పద్ధతి వేర్వేరుగా ఉంది. రూపురేఖలు మారవచ్చు. కాని రూపురేఖల అంతర్భాగంలో ఉన్నది మాత్రం మారదు. పరిస్థితితోబాటు మనఃస్థితి ప్రాముఖ్యత కూడా ఉంటుంది. అందువల్లనే మేము ఇచ్చే ప్రశిక్షణలో దేశ పరిస్థితులు, ఎదురయ్యే సవాళ్లు మొదలైన వాటిని గురించి సంపూర్ణంగా ఆలోచిస్తాం. దానితోబాటుగా అనేక సందర్భాల్లో స్వయంసేవక్ ఎలా ఉండాలి, ఏ గుణాల ఆధారంగా సంఘటన చేయబడుతుంది. అతనిలో ఆయా గుణాల వికాసం కోసం ఏమి చేయాలనే విషయాలను కూడా ఆలోచిస్తాం. ప్రార్థనలోని సామూహిక సంకల్పం, ప్రతిజ్ఞలో అది వ్యక్తిగత సంకల్పంగా ప్రతిదినం స్మరిస్తాం. స్వయంసేవక్ అంటే స్వయంగా ప్రారంభించేవాడని అర్థం. సంఘంలో ఘటకుడు అనే పదానికి అర్థం "నేను ఎలా ఉన్నానో సంఘం అలానే ఉంది, సంఘం ఎలా ఉందో నేను అలానే ఉన్నాను". ఉదాహరణకు సముద్రంలో ప్రతి నీటిబిందువు సముద్రంలాగానే ఉంటుంది. అదేవిధంగా అన్ని బిందువుల కలయికతోనే సముద్రం ఏర్పడుతుంది. ఈ విధంగా ఒకటి-పూర్ణత్వ సంబంధం సంఘంలో ప్రారంభం నుండే వస్తున్నది. స్వయంసేవక్‌లో ఆత్మచింతన నిరంతరం జరుగుతుంది. స్వయంసేవక్ ద్వారా విజయం చేకూరితే ఆ శ్రేయస్సు సంఘానిదే. ఒకవేళ విజయం లభించకపోతే ''నా వలన ఎక్కడ లోపం జరిగిందని'' ప్రతి స్వయంసేవక్ ఆలోచిస్తాడు. ఇలాంటి ప్రశిక్షణే స్వయంసేవకులకు ఇస్తారు.



# పంపిణీ



పంపిణీ చేసినట్లు దొంగ లెక్కలు రాసుకుని కాజేసేవారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు కిలో పది రూపాయల చొప్పున రేషన్ వాహనాల నిర్వాహకులే కొనుగోలు చేసి.... అవే వాహనాల్లో అక్రమ రవాణా చేసిన ఉదంతాలూ బయటపడ్డాయి. కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం తదితర పోర్టుల ద్వారా అలా వేలాది టన్నులు తరలిపోయాయి. ఇలా వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం చెలరేగిపోయింది.

**ప్రభుత్వంపై ఆర్థిక భారం**

ఇంటింటికీ రేషన్ పంపిణీ... రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంగా పరిణమించింది. 9,260 రేషన్ వాహనాల కొనుగోలుకు సంబంధించిన బ్యాంకు వాయిదాలు, వడ్డీల భారం, జీతాల చెల్లింపు... మూడేళ్లలో దాదాపు రూ.1860 కోట్లు ఖర్చుపెట్టారు. వాహన నిర్వాహకులకు ప్రతినెలా రూ.27వేలు జీతం చెల్లించాలి. ఇంత చేసినా లబ్ధిదారులకు మేలు జరుగుతోందా..అంటే అదీ లేదు. దీనిని దృష్టిలో పెట్టుకునే, ప్రభుత్వం ఇంటింటికి సరకుల పంపిణీ వ్యవస్థను రద్దు చేసింది. అదే సమయంలో... వాటి డ్రైవర్లు ఇబ్బంది పడకుండా ఆ వాహనాలపై ఉన్న బ్యాంకు రుణ బకాయిలను సుమారు రూ.200 కోట్లు ప్రభుత్వమే చెల్లించనుంది. ఆ వాహనాలు పూర్తిగా డ్రైవర్ల సొంతం కానున్నాయి. వాటి ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

**70 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్**

వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యం అక్రమంగా బయటి మార్కెట్‌కు తరలిపోయాయని, కూటమి అధికారంలోకి వచ్చాక పౌర సరఫరాల శాఖ నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు, నిఘాల్లో స్పష్టమైంది. కాకినాడ, విశాఖ, మచిలీపట్నం పోర్టులకు వేల టన్నుల బియ్యం తరలింపు బట్టబయలైంది.మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరు విజిలెన్స్ అధికారులు చేసిన దాడులల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 70 వేల మెట్రిక్ బియ్యం పట్టుబడ్డాయి. దళారులు రేషన్ కార్డుదారులపై కిలోకు రూ. 10 నుంచి రూ.14 చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని ప్రాసెస్ చేసి, అధిక ధరకు విక్రయించేవారు. ఎక్కువగా ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేశారు. ఆయా దేశాల్లో ఈ బియ్యం కిలో వందకు పైగా అమ్ముతున్నారని ఆరోపణలున్నాయి. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం తనిఖీలు ముమ్మరం చేస్తోంది. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం వల్ల అక్రమ రవాణాను అరికట్టవచ్చని కూడా ప్రభుత్వం అంచనా వేస్తోంది. రేషన్ దుకాణాల్లో సీసీ కెమెరాలు, క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని భావిస్తోంది. ఇక నుంచి రేషన్ అక్రమ ఎగుమతులు జరగకుండా అన్ని రేవుల్లోనూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మంత్రి మనోహర్ చెప్పారు. రేషన్ మాఫియాకు ఎక్కడికక్కడ చెక్ పెట్టామన్నారు. సబ్సిడీ బియ్యం ఎగుమతిదార్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నామన్నారు. కాకినాడ రేవుతో పాటు నెల్లూరు జిల్లా తడ, కృష్ణపట్నం పోర్టుల వద్ద భద్రత పెంచామన్నారు.

**వీరికి ఇంటివద్దకే బియ్యం**

రేషన్ షాపులకు రాలేని దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు రేషన్ డీలర్లు వారి ఇళ్ల వద్దకే సరుకులు అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 15.6లక్షల మంది దివ్యాంగ కార్డుదారులు ఉన్నట్లు గుర్తించారు. వారికి రేషన్ అందించాల్సిన బాధ్యత రేషన్ దుకాణదారులదే. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు.

సరుకుల పంపిణీ జరిగిన వెంటనే గ్రూప్‌లో సంబంధిత ఫొటోలను అప్‌లోడ్ చేయాల్సిన బాధ్యత దుకాణదారులదే. భవిష్యత్‌లో రేషన్ దుకాణాలను మినీ మాల్స్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతోంది. ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తృణ ధాన్యాలను కూడా పంపిణీ చేస్తామంటోంది. రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలను పేద కుటుంబాలకు అందుబాటులోకి తెస్తామని, తద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

**వాడటం లేదు కాని తీసుకుంటున్నారు**

ఆహార హక్కు కింద పేదలకు కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని అందిస్తోంది. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి కిలోకు రూ.43 ల వరకు ఖర్చుచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపాయికే ఈ బియ్యాన్ని అర్హులకు అందచేస్తోంది. అయితే ఈ బియ్యాన్ని తీసుకుంటున్నవారిలో అత్యధిక శాతం వినియోగించడం లేదు. బయట కిలో రూ. 10 నుంచి 14 లకు అమ్మేస్తున్నారు. బయట 26 కిలోల బస్తాను రూ.1,400 లకు కొంటున్నారు. రేషన్ బియ్యం రుచికరంగా ఉండటం లేదని వీరంటున్నారు.

మంచి నాణ్యత గల బియ్యం ఇస్తే అమ్ముకునే అవసరం ఉండదని కొందరు అభిప్రాయపడు తున్నారు. ఈ బియ్యం తినని వారికి దాని విలువకు సరిపడా డబ్బును ఖాతాల్లో నేరుగా వేస్తామని ప్రభుత్వం పేర్కొన్నా లబ్ధిదారులు ముందుకు రాలేదు. బియ్యం తీసుకోకుంటే ఎక్కడ రేషన్ కార్డులు రద్దుచేస్తారేమోనని భయపడటమే దీనికి కారణం. ఇప్పుడు మరల కూటమి ప్రభుత్వం ఇదే మాటను చెబుతోంది. లబ్ధిదారులకు డబ్బులు వేసేస్తే బియ్యం కొనుగోలు, నిల్వ, గిడ్డంగి, రవాణా, పంపిణి ఖర్చులు ఉండవు. దాంతో ప్రభుత్వానికి ఆర్థిక భారం కూడా తగ్గుతుంది.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్




వేదంలా ఘోషిస్తూ ఉంటుంది గోదావరి. అమరధామంలా శోభిస్తూ ఉంటుంది రాజమహేంద్రి. ఆ గట్టు మీద కూర్చుని అందాలు ఆస్వాదించేవాడు ఆ బాలుడు. ఆ తరంగాల సోయగం, తీరాల సౌందర్యం ఆ బాలుడిని ఎలాంటి తర్ఫీదు లేకుండానే ఆకర్షణీయమైన చిత్రాలు గీసేందుకు ప్రేరేపించాయి. బొగ్గు చేతబట్టి ఇంట్లోనే బొమ్మలు గీసేవాడు. తరువాత ఆ బాలుడే అంతర్జాతీయ ఖ్యాతి గడించిన చిత్రకారుడయ్యాడు. పేరు దామెర్ల రామారావు.

# గోదావరిపై విరిసిన

'శబ్దానికంతకూ నిశ్శబ్దం మూలమైనట్టు రంగులన్నిటికి తెలుపు మూలమైనట్టు, కళ అంతటికి ప్రకృతి మూలమైంది.... ప్రకృతి శిల్పి అస్తవ్యస్త ప్రకృతిని అద్భుత రూపాల సృష్టిలోనికి మార్చే రూపాంతరీకుడు. ఉత్తుంగ శైల శృంగాలు లోతైన పచ్చని లోయలు, ప్రవహించే సెలయేళ్ల మేఘాచ్ఛన్నమైన పగళ్లు వర్షపు రాత్రులు, శారద ప్రభాతాలు, గ్రీష్మ సంధ్యలు, ఇవన్నీ కూడా రేఖల లయతోనూ రంగుల రాగాలతోనూ స్పందిస్తుంటాయి' అని సంజీవ్‌దేవ్ తన స్వీయచరిత్రలో రాసుకున్నారు.



'సమాజంలోని వివిధ విభాగాలలో జోక్యం పెట్టుకుంటూ సమాజపు ఉత్పత్తిగా ప్రతీ కళాకృతి ఉంటుంది' అని జానెట్ ఉల్ఫ్ The Social Production of Art అనే తన గ్రంథంలో పేర్కొన్నాడు. అవి సామాజిక, ఆర్థిక, సాంకేతిక పరంగా ఉంటుంది. మధ్యయుగంలో మతపరమైన, పౌరాణికమైన వస్తువులతో చిత్రాలు వస్తే తరువాత కాలంలో లౌకిక కళాకృతులు వెలిశాయి. అవి ఆధునిక కాలంలో కళా విద్యారంగంలో ఎన్నో మార్పులను తీసుకువచ్చాయి. వివిధ పట్టణాలల్లో ప్రయివేటు ఆర్ట్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. 1788లో సర్ చార్లెస్ మాలెట్ పూనాలో మొదటి ఆర్ట్ స్కూలును ప్రారంభించారు. డ్రాయింగ్, మోడలింగ్, డిజైనింగ్, శిలాముద్రణ, ఉడ్ కార్వింగ్ మొదలైన అంశాలు ఆ ఆర్ట్ స్కూలు పాఠ్యాంశాలుగా ఉండేవి. రాజా రవివర్మ, యం.వి.దురంధర్, ఎ.పి. బాగ్చీ, బి.పి. బెనర్జీ, గణపతిరావ్ మెహాతే, పిజీరామ్ వంటి వారి చిత్రాలలో వీటి ప్రభావం కన్పించేది. కానీ ఒక కొత్తరకం చిత్రకళ మన రాజమహేంద్రవరంలో పురుడు పోసుకుంది. నాటకరంగం దానికి ఊతమిచ్చింది (నాటక ప్రదర్శనలో ఉపయోగించే తెరల తయారీ). ఈ నేపథ్యంలో పుట్టారు దామెర్ల (మార్చి 8,1897–ఫిబ్రవరి 6,1925).

హైస్కూల్ స్థాయిలోనే గాడిచర్ల రామమూర్తి, ఎర్రింకి వెంకటశాస్త్రి లాంటి చిత్రకారులు విద్యార్థులను చిత్రకళ వైపు ఆకర్షితులయ్యేటట్టు చేసేవారు. ఇదే సమయంలో 1909లో రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్‌గా ఆస్వాల్డ్ కూల్డ్రే నియమితులయ్యారు. ఆయన పూర్వం లండన్‌లోని రాయల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్‌లో విద్యార్థి. చిత్రలేఖనంపై ఎంతో ఆసక్తి కనపరిచాడు. గొప్ప కవి కూడా. ఆయన దామెర్ల రామారావు బొమ్మలను చూసి ఎంతో మెచ్చుకొని చిత్రకళతో ఎన్నో మెలుకువలను నేర్పి ప్రోత్సహించాడు. తన చుట్టూ ప్రతిభగల విద్యార్థులను సమకూర్చుకున్నాడు. చిత్రలేఖనం నేర్చుకోవడానికి అందులోని వివిధ కోణాలను గురించి చర్చించడానికి వారికి అవకాశం కల్పించాడు. ఆ కాలేజీలో దామెర్ల రామారావు అన్న పని చేసేవాడు. అతని ద్వారా కూల్డ్రే రామారావును మొదటిసారి కలుసుకున్నాడు. అప్పటికి రామారావు వయసు 10 సంవత్సరాలు. బొగ్గుతో గోడలపై బొమ్మలు వేసేవాడు. అతనికో మిత్రుడు ఉండేవాడు. అతడు వరదా వెంకటరత్నం. ఇతడు కూడా చిత్రకారుడే. ఇతనిపై రామారావు ప్రభావం మెండుగా ఉండేది.

దామెర్ల రామారావు మార్చి 8, 1897న జన్మించినారు. తండ్రి దామెర్ల వెంకట రమణరావు. ప్రముఖ వైద్యుడు. తల్లి లక్ష్మీదేవి. వారి రెండవ కుమారుడే రామారావు. ఆయన మేనమామ డ్రాయింగ్ టీచర్‌గా పనిచేసేవారు. రామారావుపై ఆయన ప్రభావం మెండుగా ఉండేది. 6 సంవత్సరాల వయసులోనే గోడపై బొగ్గుతో బొమ్మలు వేయడం ఆ తరువాత తెల్ల కాగితంపై పెన్సిల్‌తో బొమ్మలు వేసి అందరి అభినందనలు పొందేవాడు. తరువాత గోదావరి గట్టుమీద కూర్చుని, లాంచీల్లో తిరుగుతూ, అనేక ప్రకృతి దృశ్యాలను వేశాడు.

బొంబాయిలో అప్పటికే చిత్రలేఖనం నేర్పడానికి జమ్షెట్జీ జీజీబాయ్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌ను 1878లో స్థాపించారు. ఆస్వాల్డ్ కూల్డ్రే దామెర్ల రామారావును



# ఇంద్రధనుస్సు

తన సొంత ఖర్చుతో బొంబాయి జె.జె. కాలేజీకి పంపారు. నాడు డీన్ సి.సి.ఎల్.ఎన్.బర్న్స్ వద్దకు వెళ్లారు రామారావు. శిక్షణ లేకున్నా, వ్యక్తీకరణ బలంగా లేకున్నా కాని రామారావు స్కెచ్‌లు డీన్‌ను ఆకట్టుకున్నాయి. దీని ఫలితంగా రామారావును నేరుగా 3వ సంవత్సరంలో చేర్చుకున్నారు. ఇతని రచనలు ఫ్రాన్స్‌కు చెందిన పువ్.డి.చావెన్నెస్ (పోస్ట్ ఇంప్రెషనిస్ట్ పెయింటర్) బొమ్మలతో పోల్చారు. రామారావులోని కళామతల్లిని చూసి ఆయనను అజంతా ఎల్లోరా తీసుకువెళ్లి వాటిని గీయించారు. రామారావు రచనల్లో ఎంతగానో ఆకట్టుకున్న "తూర్పు కనుమల గోదావరి" చిత్ర లేఖనాన్ని వైస్రాయ్ లార్డ్ రీడింగ్ కొనుగోలు చేశాడని చెబుతారు. జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై "మేయో" బంగారు పతకాన్ని పొందాడు. రామారావును జె.జె.స్కూల్ వైస్ ప్రిన్సిపాల్‌గా ఉండాలని కోరినా తన స్వరాష్ట్రంలోనే కళామతల్లికి సేవ చేస్తానని చెప్పి రాజమండ్రి వచ్చి అక్కడ ఆర్ట్ స్కూల్‌ను ప్రారంభించారు.

1922లో కలకత్తా చిత్ర కళా ప్రదర్శనలో ఆయన ప్రదర్శించిన "రుష్యశృంగ బంధనం" చిత్రానికి ప్రథమ బహుమతిగా "వైస్రాయ్ ఆఫ్ ఇండియా" పతకం వచ్చింది. కలకత్తాతో పాటు లండన్, టోరంటోలలో కూడా ఈ చిత్రాలను ప్రదర్శించారు. రామారావు చిత్రించిన గొల్ల పడుచు గోదావరి లోయ, పుష్పాలంకరణ (సీమంతం), ద్రోణుడు, సిద్ధార్థుని రాగోదయం, బావి దగ్గర, భరత వంశపు రాకుమారులు, కైకేయి దురాలోచన, నందిపూజ, పేరంటము, కార్తీక పౌర్ణిమ, కృష్ణలీల మొదలైన చిత్రాలు దేశవిదేశాల్లో ఎన్నో ప్రశంసలను పొందాయి.

బరోడా మహారాజు రామారావు గీసిన చిత్రాలను చూసి అబ్బురపడి ఆయనను ఘనంగా సత్కరించారు. కలకత్తా, బొంబాయి నగరాల్లో నిర్వహించిన బ్రిటిష్ ఎంపైర్ ప్రదర్శనశాలల్లో దామెర్ల చిత్రాలను చూసిన విదేశీయులు ఎంతగానో కొనియాడారట. విశ్వ విఖ్యాత చిత్రకారులతో సరితూగగల ప్రతిభ నైపుణ్యం దామెర్ల గారిది. 1925లో 28 ఏళ్లకే ఆయన అకాల మరణం చెందారు. 1929లో రాజమండ్రి వంకాయలవారి వీధిలో దామెర్ల వారింట్లో దామెర్ల రామారావు ఆర్ట్ గాలరీని గాంధీజీ ప్రారంభించారు. రామారావు గీసిన 34 తైలవర్ణ చిత్రాలు, 129 నీటి రంగుల చిత్రాలు, 250 పెన్సిల్ స్కెచ్‌లు, 25 స్కెచ్ బుక్కులు రాజమండ్రిలో ఉన్నాయి.

ఆ రోజుల్లో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ గుజరాత్‌లోని దక్షిణామూర్తి విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తుండగా రామారావు సాధారణ తెల్ల కాగితం పై రవీంద్రుని రూప చిత్రం పెన్సిల్ స్కెచ్ గీసి చూపించి ఆయన ఆశీస్సులు పొందారు. గురుదేవ్ ఆహ్వానం మేరకు శాంతి నికేతన్ సందర్శించారు. 1919 జూన్‌లో రామారావుకు సత్యవాణితో వివాహమయ్యింది. ఆమె గర్భవతి కాగా ఆమెకు సీమంతం చేశారు. దానిని ఆయన చిత్రంగా గీశారు, అది గొప్ప కళాఖండమైంది. ఆ కాలంలోనే రామారావు సిద్దార్ధ రాగోదయం చిత్రించారు. అది దేశోద్ధారక నాగేశ్వరరావు గారు ప్రారంభించిన భారతి పత్రికకు కొంతకాలం ముఖచిత్రమయ్యింది.

1925లో సత్యావాణీతో కలిసి తిరుపతి వెళ్ళి ఆలయ పరిసరాలకు సంబంధించిన అందాల్ని స్కెచ్ పుస్తకంలో ప్రతిరూపించారు. తిరుగు ప్రయాణంలో మశూచి కారణంగా అనారోగ్యం పాలై మరణించారు. కేవలం మూడు పదులకు ఆ చిత్రకారుడి జీవిత చిత్రం అసంపూర్ణ దశలోనే వెలవెలబోయింది.

మిత్రుడు రామారావు కీర్తిశేషులైననూ వారి పేరు చిరస్థాయిగా ఉంచాలనే దృక్పథంతో "రామారావు ఆర్ట్ గ్యాలరీ" అనే పేరుతో చిత్ర ప్రదర్శనా శాలను 1925లో శ్రీ వరదా వెంకటరత్నం గారు ప్రారంభించారు. తరువాత రామారావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌కు ప్రిన్సిపాల్‌గా ఉంటూ సుమారు నాలుగు



దామెర్ల రామారావు

దశాబ్దాలు మిత్రుని శాంతికి, ఆశయ సిద్ధికి కృషి చేసి వందలాది శిష్యులకు గురువుగా తన విధిని నిర్వర్తించారు.

చిత్ర లేఖనా విమర్శకుడు జి. వెంకటాచలం శ్రీ దామెర్ల రామారావు గురించి ఇలా వ్యాఖ్యానించారు. "ఈ చిత్రకారుడు తన వ్యవహార శైలిని లార్డ్ లీటుంగ్ చిత్రాల నుండి గ్రహించాడు. లీటుంగ్ ఎంతో అధికంగా గ్రీకు కళారచన వలన ప్రభావితుడయ్యాడు. దేశీయ వస్తువులపై దేశీయ అంశాలతో చిత్రించడంలో అతడు చేతన ప్రయత్నంతో తన దృష్టిని కేంద్రీకరించడాన్ని ఎవరూ కాదనలేరు".


**మూలం:**

1. ఆధునిక ఆంధ్రా, హైదరాబాద్,, చిత్ర కళాభివృద్ధి బై సుధారెడ్డి, పేజీ.559.

2. A History of Indian Painting Volume-2, Page 162

3. సుంకర చలపతిరావు, దామెర్ల రామారావు శతవర్ధంతి వ్యాసం

4. చిత్ర కళా తపస్వి శ్రీ వరదా వెంకటరత్నం బై నేదునూరి గంగాధరం.







**డా. కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు

# మోదీపై దీదీ చిర్రుబుర్రు



పశ్చిమ బెంగాల్‌కు ఏడాదిలో ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. మమతా బెనర్జీ ఏలుబడిలో రాష్ట్రంలో పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో ముర్షీదాబాద్, మాల్దా జిల్లాల్లో హిందువులపై దాడులు జరిగాయి. పాలక తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు గుర్తుపెట్టుకొని మరీ హిందువుల ఇళ్లను తగలబెట్టారనే వార్తలు వినిపించాయి. మమతా బెనర్జీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా కళ్లెదుట ఘోరాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండిపోయారు. మహిళలు తమపై జరిగిన నేరాలు, ఘోరాలతో అభద్రతకు గురవుతున్నారు. ఉద్యోగాల్లేక యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.రాష్ట్రంలో పెరిగిన అవినీతి కారణంగా 25,753 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడ్డారు. బెంగాలీలు న్యాయం కోసమని కోర్టులను ఆశ్రయిస్తే దీదీ సర్కారు కోర్టులపైన విరుచుకుపడుతోంది. బెంగాలీలు దిక్కుతోచని పరిస్థితిలో చిక్కుకుపోయారు. ఇదే మాటను ఇటీవల బెంగాల్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్రమోదీ 'బెంగాల్ మే మచ్చీ చీఖ్ పుకార్, నహీ చాహియే నిర్మమ్ సర్కార్' (బెంగాల్‌లో క్రూరమైన ప్రభుత్వం వద్దనే మాట అంతటా వినిపిస్తోంది) అని బెంగాలీలో అంటే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి అంతెత్తున లేచారు. బోడిగుండుకు, మోకాలుకు ముడిపెడుతున్నట్టుగా బీజేపీ కారణంగానే మాల్దా, ముర్షీదాబాద్‌లో అల్లర్లు చోటు చేసుకున్నాయని అన్నారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరింది అన్న చందంగా మోదీ, బీజేపీకి సవాల్ విసిరారు. అదేదో వారిద్దరి చేతుల్లో ఉన్నట్టుగా రాష్ట్రంలో రేపే ఎన్నికలు పెట్టాలని, తాము రెడీగా ఉన్నామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారు. మోదీపై చిర్రుబుర్రులాడారు.



చూడబోతే ఆపరేషన్ సిందూర్ ప్రభావం జగన్నాథుడి రథయాత్రపైన కూడా పడినట్టుంది. కోల్‌కతాలో జగన్నాథుడు ఈ నెల 27న జరిగే రథయాత్రలో సుఖోయ్ యుద్ధ విమానం టైర్లు అమర్చిన రథంపై ఊరేగనున్నాడు. ఈ మేరకు అక్కడి ఇస్కాన్ వారు ఏర్పాట్లు

# జగన్నాథుడి రథానికి యుద్ధ విమానం చక్రాలు

చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రథాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి బోయింగ్ విమానం టైర్లు వాడుతున్నారు. అయితే వాటితో సమస్య రావడంతో ఈసారి సుఖోయ్ యుద్ధ విమానం టైర్లు వాడాలని నిర్వాహకులు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు టైర్లు తయారు చేసే కంపెనీకి ఆర్డరు పెట్టారు. ఆధ్యాత్మిక యాత్రకు,



# వన్‌వే రూట్లో సెక్యూలరిజమ్

సనాతన ధర్మాన్ని నోటికొచ్చినట్టు అగౌరవ పరిచిన వారికి రాచమర్యాదలు, అదే పాకిస్తాన్ మతోన్మాదం గురించి నిజం చెప్పినవారి చేతులకు అరదండాలు.. అరెస్టులు. మమతా బెనర్జీ ఏలుబడి లోని పశ్చిమ బెంగాల్‌లో సెక్యూలరిజమ్ వన్‌వే రూట్లో నడుస్తున్నది అనేందుకు నిదర్శనంగా పూనెలో నాల్గవ సంవత్సరం లా చదువుతున్న శర్మిష్ఠను కోల్‌కతా పోలీసులు వెంటాడి, వేటాడి, వేధించి మరీ అరెస్టు చేశారు. దీదీ దృష్టిలో ఆ 22 సంవత్సరాల యువతి చేసిన తప్పు పాకిస్తాన్‌ను విమర్శించడం, ఆపరేషన్ సిందూర్‌పై నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్న బాలీవుడ్ ప్రముఖులను తప్పుపట్టడం. భారతీయత పట్ల విషాన్ని నింపుకున్న స్టాండప్ కమేడియన్ రణ్‌వీర్ అల్లాహ్‌బాదియాను తూర్పారా పట్టడం. ఇదంతా కలగలిపి సోషల్ మీడియాలో ఒక వీడియోను శర్మిష్ఠ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సోషల్ మీడియాలో సోకాల్డ్ సెక్యూలరిస్టులు భగ్గుమన్నారు. ఆమెను అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. దీంతో శర్మిష్ఠ ఆ వీడియోను డిలీట్ చేశారు. జరిగిందానికి సారీ చెప్పారు. ముస్లిముల ఓటు బ్యాంకు మీద ఈగ వాలనివ్వని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ ఆమెపై పోలీసులతో ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. కోర్టు మెట్లు ఎక్కించారు. కోర్టు శర్మిష్ఠను జూన్ 13వరకు జ్యూడిషియల్ కస్టడీకి పంపించింది. దీనిపై ఎక్కడో నెదర్లాండ్స్‌లో ఉన్న అక్కడి పార్లమెంట్ సభ్యుడు గీర్ట్ వైల్డర్స్ స్పందించారు. నిజం మాట్లాడిన ఆమెను శిక్షించవద్దు అని కోరారు. ఆమె విడుదలకు సాయం చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని ఉత్తర కొరియాలా మార్చవద్దని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కోరారు. సనాతనధర్మంపై నోటికొచ్చినట్టుగా మాట్లాడిన తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీలను ఎందుకు అరెస్టు చేయ లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మమతా సర్కారును నిలదీశారు. సెక్యూలరిజమ్ అనేది రెండువైపులా దారులున్న వీధిలా ఉండాలన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదు



ఇప్పటికే భారత్ చేతిలో చావుదెబ్బలు తిని ముక్కుతూ మూల్గుతున్న పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించేలా ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ పెహల్గావ్ నరమేధానికి బాధ్యులైనవారికి ఆపరేషన్ సిందూర్‌తో భారత సాయుధ బలగాల సామర్థ్యం అనుభవంలోకి వచ్చిందని అన్నారు. భారత్ ఇంతలా విరుచుకుపడుతుందని పాకిస్తాన్ ఎప్పుడూ ఊహించలేదని తెలిపారు. శత్రువును సొంతగడ్డపైనే దాడి చేశామని చెప్పారు. భవిష్యత్తులో ఏదైనా ఉగ్రదాడి జరిపిన పక్షంలో అందుకు శత్రువులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పాకిస్తాన్‌కు ఉగ్గుపాలతోనే ఉగ్రవాదం అబ్బింది. 1947లో దేశ విభజన జరిగిన వెంటనే పాక్ భారత్‌పై ఉగ్రదాడులు మొదలుపెట్టింది. ఆ తర్వాత బంగ్లాదేశ్‌గా పేరొందిన చోట అదే తరహా భయోత్పాతాన్ని ఆరంభించింది. అక్కడ పాక్ సైనికులు అడ్డూ అదుపూ లేకుండా ఎంతమంది యువతులపై అత్యాచారాలకు ఒడిగట్టిందీ, ఎంత మందిని హత్య చేసిందీ యావత్ ప్రపంచానికి తెలుసునని మోదీ అన్నారు. పాకిస్తాన్ సైన్యానికి ఉగ్రవాదం, సామూహిక హత్యాకాండ ప్రధానమైన ఆయుధాలు అని విమర్శించారు.

యుద్ధ విమానానికి మధ్య సంబంధంపై కంపెనీ వారు మల్లగుల్లాలు పడ్డారు. ఇదేమిటో తేల్చుకుందామని విమాన వేగంతో కోల్‌కతాకు చేరుకున్నారు. రథాన్ని, దానికి తగిలించి ఉన్న బోయింగ్ విమానం టైర్లను పరిశీలించారు. విషయమేమిటో స్పష్టంగా తెలిసివచ్చాక యుద్ధ విమానం టైర్లు సరఫరా చేయడానికి సరే అన్నారు. అంతా అనుకున్నట్టు జరిగితే ఈసారి స్వామివారు సుఖోయ్ టైర్లు అమర్చిన రథంపై ఊరేగుతారని కోల్‌కతా ఇస్కాన్ ప్రతినిధి రాధారమణ్ దాస్ తెలిపారు. అదే జరిగితే 48 ఏళ్ల తర్వాత జగన్నాథుడి రథానికి కొత్త చక్రాలు అమర్చినట్టవుతుంది. స్వామివారి రథం గంటకు దాదాపు ఒకటిన్నర కి.మీ.ల వేగంతో నడుస్తుంది. అదే సుఖోయ్ టైర్ల విషయానికి వస్తే అవి గంటకు 280 కి.మీ.ల వేగాన్ని సైతం తట్టుకొని శత్రువుల గుండెల్లో మిస్సైళ్ల మోత మోగిస్తాయి.

# చర్చి కన్నా యూనిఫామ్ మిన్న




తాను పనిచేసే రెజిమెంట్‌లో మందిరం, గురుద్వారా ఉన్నాయి కానీ చర్చి లేని కారణంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనలేకపోయానంటూ క్యావల్రీ రెజిమెంట్‌లో సిక్కు దళానికి ట్రూప్ లీడర్ శామ్యూల్ కమలేశన్ చేసిన వాదనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. క్రైస్తవ సైనిక అధికారిని విధుల నుంచి తొలగిస్తూ సైన్యం తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ షాలిందర్ కౌర్‌లతో కూడిన ధర్మాసనం సమర్థించింది. ప్రస్తుత కేసులో మత స్వేచ్ఛ అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. పిటిషనర్ తన కమాండింగ్ అధికారి ఆదేశం కంటే మతాన్ని ఉన్నతస్థానంలో ఉంచారు. ఇది క్రమశిక్షణారాహిత్యం అవుతుంది అని ధర్మాసనం పేర్కొంది. బాహ్య శక్తుల నుంచి దేశాన్ని రక్షించడానికి వేర్వేరు మతాలు, కులాలు, జాతులు, విశ్వాసాలకు చెందిన వారు సైన్యంలో ఉన్నప్పటికీ కర్తవ్య నిర్వహణవిషయానికి వచ్చేసరికి వారంతా యూనిఫామ్‌తో ఒక్కటవుతారని వ్యాఖ్యానించింది.

# బిచ్చమెత్తుకోవడానికీ నామోషీయేనా?

పాకిస్తాన్.. ఈ పేరు వింటేనే చాలు ఆగ్రహంతో రగిలిపోతోంది సగటు భారతీయ హృదయం. అందుకే మైసూర్‘పాక్’ కాస్త మైసూర్ శ్రీగా మారిపోయింది. ఉగ్గుపాలలో ఉగ్రవాదాన్ని రంగరించుకున్న దేశమది. అది పుట్టిబుద్ధెరిగిన తర్వాత ఎన్నో దశాబ్దాలు గడిచిపోయాయి కానీ దాని ఉగ్రవాద పీచమణడానికి ఇన్నేళ్లుగా ఏ ఒక్క భారత ప్రభుత్వమూ ముందుకు రాలేదు. మోదీ హయాంలో ఆపరేషన్ సిందూర్ దాని మాడు పగలకొట్టింది. మళ్లీ లేవకుండా చేసింది. నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాసరే ఉగ్రవాదులను ముప్పొద్దులా మేపడానికి మాత్రం ఎక్కడా లేని శక్తి వస్తుంది దానికి. అదే ఆకలితో నకనకలాడిపోతున్న పాకిస్తానీయులకు ఒక్క రొట్టె ముక్క అందించాలంటే మాత్రం ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎక్కడి లేని బీద అరుపులు అరుస్తాడు. పోనీ ఎవరి దగ్గరైనా అడుక్కొని తెచ్చి తలా ఒక ముద్ద పెడతాడా అంటే అదీ చేయడట. మనం ఎలా చూసుకున్నా బిచ్చగాళ్లమే. అలాగని బొచ్చె పట్టుకొని అయినవారి దగ్గరకు వెళితే మనల్ని ఆ అవతారంలో చూసి వాళ్లు బిచ్చమెయ్యాలంటే బాధపడతారు కదా అని దేశప్రజలకు నీతులు చెబుతున్నాడు. కంది బద్ద లేకపోతే నిమ్మబద్ద ఉందికదా కడుపు నింపుకోవడానికి అని వెనకటికి అన్నాడు ఒకడు. ఆ చందంగా దేశంలో సహజ వనరులతో కడుపు నింపుకుందామని పాక్ జనాలకు నచ్చచెబుతున్నాడీ షరీఫ్. నీటి పంపకం మీద పంజాబ్, సింధు ప్రావిన్సుల మధ్య జగడం జగద్విత మే. పెహల్గావ్ ఉగ్రదాడితో



మండిపోయిన భారత్ పాకిస్తాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసి నెల దాటిపోయింది. నీళ్లు లేక పాక్ విలవిలాడిపోతుంది. నీటి బొట్టు లేనిచోట ఎండమావిలో రొట్టె ముక్కలను వెదుక్కోవాలని ఎండిన డొక్కలకు పిలుపునిస్తున్న పాక్ ప్రధానిని ఏమనుకోవాలి?




## నిండా మునిగినవాడికి చలేమిటి?

పాకిస్తాన్ సైన్యం, ప్రపంచం అచ్చోసి వదిలిన ఉగ్రవాదులు మంచి మిత్రులని మరొకసారి రుజువు చేసుకున్నారు. మే 28న పాకిస్తాన్‌లో కనిపించిన పోస్టర్లు ఇందుకు సాక్ష్యం. మే 28, 1998లో బెలూచిస్తాన్‌లో పాకిస్తాన్ అణు పరీక్షలు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ ఓటమి బాధతో కాబోలు, ఆ పరీక్షల 27వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. యూమ్ ఎ తక్బీర్ లేదా విజయవంతమైన రోజు పేరుతో జరిపిన ఆ సందర్భంగానే పాకిస్తాన్ నిండా ఈ పోస్టర్లు కనిపించాయి. ఇందులో కొన్ని డిజిటల్ బోర్డులు కూడా ఉన్నాయి. వాటిలో ఇటీవలనే ఫీల్డ్ (ఫెయిల్డ్ అని ప్రజల ఛీత్కరించారు) మార్షల్‌గా పదోన్నత సంపాదించిన పాక్ సర్వసైన్యాధ్యక్షుడు అసీమ్ మునీర్ ఫోటోతో పాటు లష్కర్ ఏ తాయిబా ఉగ్రవాద నేతల ఫోటోలు ఉన్నాయి. సైనికాధికారులకీ, ఉగ్రవాదులకీ సమానంగా చోటు కల్పించారు కూడా.

## రాబందులకు

పశువైద్యం కోసం ఉపయోగించే ఆ ఒక్క మందు. దీని కారణంగా 1990 నుంచి 2007 వరకు- కేవలం 17 సంవత్సరాలలోనే- భారత దేశంలోని 99 శాతం రాబందులు తుడిచిపెట్టుకు పోయాయి. ఆ మందు పేరు డిక్లోఫెనాక్. షికాగో విశ్వవిద్యా లయం జరిపిన ఒక పరిశోధనలో ఈ చేదు నిజం బయటపడింది. ఒకప్పుడు భారత దేశంలో ఈ పక్షి విశేషంగా కనిపిస్తూ ఉండేది. ఆకాశమంతా తమదే అయినట్టు ఎగురుతూ ఉండేవి. ఎక్కడ ఏ జంతువు మృత కళేబరం కనిపించినా దానిని ఆరగించి, ఆ ప్రదేశాన్ని రక్షిస్తూ ఉండేవి. ప్రకృతి కోసం ఉద్భవించిన ఈ సహజ పారిశుద్ధ్య జీవి అత్యంత విషాదంగా ఈ లోకం నుంచి నిష్క్రమించవలసి వస్తున్నది. ఇక్కడే ఒక విషయం గమనించాలి. జంతువుల మృత కళేబరాలు వెదజల్లే కాలుష్యం వల్ల ఏటా ఐదు లక్షల మంది చనిపోతు న్నారు. ఆ చావుల నుంచి ఇంత కాలం మనిషిని తప్పించిన ఈ పక్షికి చివరికి ఇలాంటి గతి పట్టింది. ఇంతటి విషాదం వెనుక ఉన్నది పశువైద్యంలో ఉపయోగించే మందు డిక్లోఫెనిక్. ఈ మందు

## ఉగ్రవాది పేరుతో ఆసుపత్రి..!

పెహల్గావ్ ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరీ భారత్‌పై విషం చిమ్మాడు. పాకిస్తాన్‌లోని లాహోర్‌లో దేశ అణు పరీక్షల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన బహిరంగ సభకు ఈ మతోన్మాది హాజరయ్యాడు. పెహల్గావ్ ఉగ్రదాడికి సూత్రధారి అని అందరూ అంటున్న కారణంగా ప్రపంచవ్యాప్తంగా నాకు పేరు వచ్చింది అని వాగాడు. దాదాపు 20 నిమిషాలపాటు చేసిన ప్రసంగంలో భారత్‌పై అవాకులూ చెవాకులు పేలాడు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్సులోని అలహాబాద్‌లో స్మారక ఆస్పత్రి, రోడ్డును నిర్మిస్తానని తెలిపాడు. భారత్‌తో యుద్ధం చేయలేక చేతులెత్తేసిన పాకిస్తాన్‌ను తన ఉగ్రబుద్ధిని ఏ మాత్రం మార్చుకోలేదు. పెహల్గావ్ ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరీ స్వేచ్ఛగా సంచరిస్తూ బహిరంగ సభలో పాల్గొని మరీ భారత్ వ్యతిరేక ప్రసంగాలు చేయడం దీనికి నిదర్శనం.





## నోరా.. వీపు మీదకు తేకే..!

వాగే నోరు.. తిరిగే కాలు ఊరికినే ఉండవు అని అంటారు మన పెద్దలు. ఈ నానుడి సినీరంగంలో లోకనాయకుడిగా, రాజకీయ రంగంలో భ్రష్ట నాయకుడిగా, వివాదాలకు అగ్రనాయకుడిగా నిలిచే కమల్ హాసన్‌కు సరిగ్గా సరిపోతుంది. తన కొత్త సినిమా ప్రచారానికి పరిమితమైపోతే సరిపోయేది. పోయి పోయి కన్నడ భాషాభిమానుల జోలికి వెళ్లారు. కన్నడం తమిళంలో నుంచి పుట్టింది అంటూ తన అజ్ఞానాన్ని చాటుకున్నారు. కన్నడనాట దుమారం రేగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అయితే సినీ

# గడ్డుకాలం



అవశేషాలు జంతువులలో ఉండిపోతున్నాయి. అవి మరణించిన తరువాత తినే రాబందులకు ఆ మందే ప్రాణాంతకంగా పరిణమించింది. ఈ కారణంగా ఎక్కువ రాబందుల కిడ్నీలు చెడిపోతున్నాయి. ఈ మందును 2006లోనే భారత ప్రభుత్వం నిషేధించింది. కానీ జరగవలసిన నష్టం జరిగి పోయింది. భారత్‌లో రాబందుల సంఖ్య భారీగా ఉండేది. ఒక అంచనా ప్రకారం వాటి సంఖ్య నాలుగు కోట్ల నుంచి యాభయ్ కోట్లు. 2007 నాటికి ఆ సంఖ్య దారుణంగా పడిపోయింది. జిప్స్ బెంగాలెనిసిస్ (ఇది శాస్త్రీయ నామం, వీటి పిరుదు భాగం ఎత్తుగా ఉంటుంది) 99.9 శాతం, భారత రాబందులు (జిప్స్ ఇండికస్) 95 శాతం అంతరించిపోయాయి. జిప్స్ టెనూయిరోస్ట్రిస్ (వీటి ఉదరం వాలుగా ఉంటుంది) 97 శాతం కనుమరుగయ్యాయి. జీవజాలంలోని ఒక పక్షి జాతి ఇంత శరవేగంతో అంతరించిపోవడం చరిత్రలో ఇదేనని షికాగో విశ్వవిద్యాలయం తెలియచేసింది. డిక్లోఫెనిక్ మందును నిషేధించినా తరువాత రాబందుల మరణాల ఆగలేదు. ఇవి సంవత్సరానికి ఒక్క గుడ్డు మాత్రమే పెడుతున్నాయి. ఇదే కాకుండా, విద్యుదాఘాతాలు, గాలిపటాల దారాలు, విండ్ టర్బయిన్స్ కూడా వీటి మరణానికి కారణమవు తున్నాయి. వీటి పతనంతో అడవి కుక్కలు, అడవి కాకుల సంఖ్య పెరుగుతోంది. ఇవి రాబిస్‌కు మూలాలు. మరొక విపత్తు– రాబందుల పతనంతో పార్శీల ఆచారాలకు భంగం వాటిల్లుతున్నది. వారి సంప్రదాయం ప్రకారం భౌతిక కాయాన్ని పంచ భూతాలకు తగలనివ్వరు. కాబట్టి కొద్ది ఎత్తులో ఏర్పాటు చేసిన కట్టడాలలో భౌతికకాయాలను ఉంచి, రాబందులకు ఆహారంగా ఉంచుతారు. రాబందులు కనుమరుగు కావడంతో తోళ్ల పరిశ్రమకు కూడా తీవ్ర నష్టాలు వస్తున్నాయి. 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ జాతి రక్షణ కోసం చర్యలు చేపట్టింది.

# పెహల్గావ్‌లో స్మారక చిహ్నం, బీఎస్ఎఫ్ పోస్టుకు 'సిందూర్' పేరు



పెహల్గావ్ ఉగ్రదాడిలో అమరులైన 26 మంది గౌరవార్థం బైసారన్ పచ్చికబయలులో ఒక స్మారక చిహ్నాన్ని నిర్మిస్తున్నట్టు జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. ఇదిలా ఉండగా భారత్ సాహసానికి నిదర్శనంగా అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు 'సిందూర్' పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్టు భారత సరిహద్దు బలగం–బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు.

నటుడికి కన్నడ చరిత్ర గురించి ఏ మాత్రం అవగాహన లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ నేత అశోక అయితే కమల్ మానసిక పరిస్థితి గురించి అనుమానాలు వ్యక్తం చేశారు. తమ భాషను కించపరిచిన నటుడు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని యావత్ కన్నడ ప్రపంచం డిమాండ్ చేసింది. కానీ జరిగిందానికి క్షమాపణ చెప్పేవారైతే ఆయన కమల్ హాసన్ ఎందుకవుతారు. ఆ మాటలు ప్రేమతో అన్నవే తప్ప తాను ఎలాంటి తప్పు చేయలేదని భీష్మించుకొని కూర్చున్నారు. దీంతో కన్నడ సమాజం అగ్గిమీద గుగ్గిలమైంది. కమల్ కొత్త సినిమా ప్రదర్శనను రాష్ట్రంలో నిషేధించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శివరాజ్ తంగడగి కర్ణాటక ఫిల్మ్ చాంబర్‌కు లేఖ రాశారు.

జూన్ ఐదున విడుదల అయ్యే ఆ సినిమా ప్రదర్శనను రాష్ట్రంలో నిషేధిస్తున్నట్టు ఫిల్మ్ చాంబర్ ప్రకటించింది. దీంతో నోరా.. వీపు మీదకు తేకే అన్న మాట ఇతగాడికి చక్కగా సూటవుతుందని జనాలు అంటున్నారు. భాషల గురించి, సంస్కృతి గురించి ఏ మాత్రం అవగాహన లేని ఈ లోకనాయకుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టి అభాసుపాలయ్యారు. మక్కల్ నీది మయ్యమ్ అనే పార్టీని ఫిబ్రవరి 21, 2018న తమిళనాడులోని మధురైలో ఆరంభించారు. ఆ తర్వాత 2019 సాధారణ ఎన్నికల్లోనూ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ, 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పోటీ చేసినప్పటికీ కమల్ పార్టీ ఏ ఎన్నికలోనూ ఒక్క సీటు కూడా గెలుచుకోలేక పోయింది. ఇంతోటి నాయకుడ్ని అధికార డిఎంకె పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించడం కొసమెరుపు. ★

కథ

# అల

సి. యమున

కృంగిన మనసుతో రూమ్ నుండి బయటకు వచ్చాడు అనంత్.

కొన్ని వందల ఎకరాలలో అభివృద్ధి చెందిన విశ్వవిద్యాలయం అది. ఆ యూనివర్సిటీలో అడుగుపెట్టటమే ఓనాటి అతని ధ్యేయం. ఇప్పుడు అదే క్యాంపస్‌లో గతీ, గమ్యం లేకుండా మతి లేనివాడిలాగా నడుస్తున్నాడు.

నీడను పరుస్తూ, దృఢంగా వటవృక్షం. అక్కడికి రాగానే తనకు తెలియకుండానే టక్కున ఆగిపోయాడు. కొన్నేళ్లుగా ఉన్న అలవాటు వలనా... లేదా ఏమరపాటుగానా ?

'ఏదో కొత్త ప్రపంచంలోకి వచ్చినట్లుగా' ఒక్కక్షణం చుట్టూతా చూశాడు. అంత ఎత్తున ఎదిగిన మహా వృక్షాలు.

ఎదురుగా, మల్లెలు మందారాల నడుమ శివలింగం. అనాలోచితంగా చేతులెత్తి నమస్కరించ బోతూ, మనసులో ఉన్న 'మేఘన' రూపం అడ్డు పడటంతో చటుక్కున ఆగిపోయాడు.

"ఇక్కడే కదా, తను మేఘా ఊసులు చెప్పుకుంది... బాసలు చేసుకుంది. 'ఎప్పటికీ ఒకరికొకరుగా ఉంటామని' వేసుకున్న ఆ ఒట్లు మరి ఏమయ్యాయి? ఆనాటి కమిట్‌మెంట్స్ ఎలా మాయమయ్యాయి"

ఎత్తిన చేతులు అట్లాగే జారిపోయాయి. 'తరుముతున్న ఆలోచనల భారం దింపుకోవటానికా అన్నట్లు' తల విదిలించుకున్నాడు. మరింత ముందుకు సాగిపోయాడు.

పచ్చని చెట్లు, చల్లని గాలి... ఏవీ అతని మదిని సేదతీర్చలేకపోతున్నాయి.

అంతలో, అల్లంత దూరంలో రెండు లేళ్లు దూసుకు వెళ్లాయి. అవి ఆ క్యాంపస్‌కు అదనపు ఆకర్షణ. వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది యాజమాన్యం.

చెంగు చెంగున చిందులేస్తున్న ఆ లేళ్లు ఉరకలు వేసే ఉత్సాహానికి ప్రతీకగా ఉండే మేఘనను గుర్తుకు తెస్తున్నాయి.

ఓనాడు అనంత్, మేఘన చేయి చేయి కలుపుకుని ఆ చెట్ల మధ్య విహరిస్తున్నారు. అచ్చు ఇలాగే సందడి చేస్తున్న లేళ్లపై మేఘన దృష్టి పడింది.

"వాటిని పట్టుకుంటా" అంది చిన్నపిల్లలాగా చప్పట్లు కొడుతూ.

"ఓయ్, చాల్లే కబుర్లు. వాటిని పట్టుకోవటం పక్కన పెట్టు, ముట్టు కోవటం కూడా కష్టం. అవి లేళ్లు ...ఈ లేడీకి చిక్కవు"

"చూద్దామా" అంది తల ఎగరేస్తూ.

"ఓ, తప్పక చూస్తాను... నీ పరుగులోని అందాన్ని" అన్నాడు అనంత్ అల్లరిగా నవ్వుతూ.

అంతే, ఒక్కసారిగా వాటి వెనక పరుగులు పెట్టింది. పది నిమిషాల్లో వగరుస్తూ అలసి, నిలచి పోయింది.

"ఊ, ఏది మేడమ్ మీరు పట్టుకున్న లేడి కూన" అన్నాడు ఆమె దగ్గరకు చేరిన అనంత్.

"ఫో ..." అంది ఉక్రోషంగా మేఘన.

"అరే, అంత కోపమైతే ఎలా" అన్నాడు ఆమె మోముపై అలుముకున్న శ్వేత బిందువులను తన చేతితో మృదువుగా తుడుస్తూ.

"నువ్వు అలా అనబట్టే అవి చిక్కలేదు" అంది అనంత్ చేతిని నెట్టేస్తూ.

"ఉహూ, వాటిని పట్టుకోవటం మామూలు వాళ్లకు కుదరదు"

"నీకెలా తెలుసు" అంది నుదురు అంతా అలుముకున్న జుట్టును సరి చేసుకుంటూ.

"అనుభవం, మేఘా"

"అనుభవం అంటే ..." అంది కళ్లెగరేస్తూ.

"మేము కౌన్సిలింగ్ కు వచ్చినపుడు, మా అమ్మ వాటి వెంట ఇలాగే పరుగులు పెట్టింది, కనీసం వాటిని ముట్టుకుంటాననంటూ" పక పకా నవ్వాడు అనంత్ .

"వాట్"

"ఎందుకు అంత ఆశ్చర్యం"

"అంటే..."

"మా అమ్మకు ఆటలు అంటే ఇష్టంట. బాగా ఆడేదట. కుదిరినప్పుడల్లా ఇరుగుపొరుగు పిల్లలతో ఆడుతుంది. ఇప్పటికీ నేను వెళ్లినపుడు షటిల్, క్యారమ్స్ ఆడతాము. ఆ ఉత్సాహమే ఆమె వాటి వెంట పడేటట్లు చేసిందనుకుంటా"

"మరి చిక్కిందా"

"సరేలే, నీకు ఇంకా అర్థం కాలేదా? చిక్కటం కాదు తను కిందపడి మోచేతులకు దెబ్బలు తాకించుకుంది"

"అయ్యో"

"కానీ అమ్మ అంతగా బాధ పడలేదు"

"మరి"

'పట్టుకోలేక పోతేనేమీ, ప్రయత్నం అయితే చేశానుగా' అంది. సరే, ఈ లేళ్ల గోల ఇంకా చాలు. చేతికి చిక్కని వాటిని వదిలేసి మన చేతిలో పని ఏదో మనం చేసుకోవాలి...పద పద క్యాంటీన్ లో ఏదన్నా తిందాము. ఆకలేస్తోంది " చెయ్యి పట్టుకుని లాక్కెళ్లి పోయాడు. ఓనాటి ఆ అనుభవం ఈనాడు గుండెను కోస్తోంది.

"అవును, మేఘన, పరుగులిడే లేడిలాగానే ఉండేది...కానీ మాయా లేడి" నిట్టూర్పు విడుస్తూ గత తలపులతో భారంగా క్యాంపస్ మైయిన్ ఎంట్రన్స్ వైపు అడుగులు వేశాడు.

* * *

అనంత్, భారతదేశంలో అత్యుత్తమమైన విశ్వవిద్యాలయంలో ఒకటైన ఐ.ఐ.టి.చెన్నైలో సీట్ సాధించాలనే కలను మంచి ర్యాంక్‌తో సాకారం చేసుకున్నాడు. పి.జి.లోజాయిన్ అయ్యాడు. అనంత్ క్లాస్మేట్ దీప పిన్ని కూతురే మేఘన. తను ఉండేది కూడా చెన్నైలోనే. లోకల్ కాలేజీలో ఎం.బి.ఏ. చేస్తోంది. క్యాంపస్‌లో ఓ 'కల్చరల్ ఫెస్ట్' కు మేఘన వచ్చింది. దీప, మేఘనను అనంత్ కు పరిచయం చేసింది.



ఇద్దరూ తెలుగువారు కావటం, అభిరుచులు కలవటంతో వారి మధ్య పరిచయం అక్కడతో ఆగక మరిన్ని అడుగులు వేసింది. గతంలో దీప, అప్పుడప్పుడు సెలవు రోజుల్లో మేఘనా వాళ్లింటికి వెళ్లేది. ఇప్పుడు ఆ అవకాశం మేఘన దీపకు ఇవ్వటం మానేసింది. కారణం అనంత్‌తో తనకు ఏర్పడ్డ స్నేహం. తనే తరచుగా క్యాంపస్‌కు వచ్చేది. ఒక్కోసారి దీప రూమ్‌లో ఉండిపోయేది, క్యాంపస్‌లో అనంత్‌తో కలిసి గడపటానికి.

మేఘన ముందుగా తన ప్రేమను ప్రకటించింది. ఆనందంగా ఆమోదించాడు అనంత్.

"అనంత్ లాంటి అబ్బాయి నేడు అరుదు... నువ్వు చాలా లక్కీ" దీప మనఃస్ఫూర్తిగా అభినందించింది.

జీవితంలో స్థిర పడ్డాకే, ఇంట్లో వాళ్లకు తమ ప్రేమ సంగతి చెప్పాలని తీర్మానం చేసుకున్నారు.

అటు చదువు, ఇటు వాళ్ల ప్రేమ... రెండూ బాలెన్స్ చేసుకుంటూ

"మూడు డిన్నర్‌లు... ఆరు బీచ్ విహారాలుగా" గడిచిపోతోంది వారి బంధం.

అనంత్‌కు, పి.జి. పూర్తయ్యి ప్రముఖ అంతర్జాతీయ సంస్థలో ప్లేస్మెంట్ వచ్చింది. మేఘన చదువు కూడా పూర్తయ్యి ఓ స్టార్టప్ కంపెనీలో చేరింది.

"మేఘా, పెద్దవాళ్లకి చెప్పబోయే ముందు, ఈ రోజు అడ్వాన్స్‌గా సెలబ్రేట్ చేసుకుందాం'' ఉత్సాహంగా చెప్పాడు అనంత్ మేఘనకు కాల్ చేసి.

"రాత్రి డిన్నర్ కు టేబుల్ బుక్ చేసినట్లు నేనే కాల్ చేసి చెపుదామనుకున్నాను. ఇంతలో నువ్వే..."

''వావ్.. నా మనసులో మాట ముందే తెలుసుకుంటావు. అందుకే నువ్వంటే..." అనంత్‌లో పెల్లుబికిన ఉత్సాహం.

"బిజీగా ఉన్నాను. బై" అంటూ అనంత్ మాటలకు కత్తెర వేసి కాల్ ముగించింది మేఘన.

ఆ రోజు డిన్నర్‌లో కలిసినపుడు,

"అనంత్, నేను ఒకటి చెప్పాలనుకుంటున్నాను. నువ్వు ఏమనుకోకూడదు" స్టోన్ ఐస్ క్రీమ్ ముక్కను సుతారంగా నోటిలోకి తోస్తూ అంది మేఘన.

"ఏంటి, ముందుగా నువ్వే ప్రేమ ప్రకటించావు. ఆగలేక ఇప్పుడు పెళ్లి ముహూర్తం కూడా పెట్టించుకొచ్చావా" కొంటెగా అడిగాడు.

"ప్లీజ్, బి సీరియస్. నేను చెప్పేది విను"

చేతులు కట్టుకుని "చెప్పండి మేడమ్" గొంతులో అణచి పెట్టుకున్న అల్లరితో అనంత్.

"మనం స్నేహితులుగా ఉండి పోదాము" మెల్లగా కానీ స్థిరంగా చెప్పింది .

"వాట్ ... ఆర్ యు జోకింగ్"

"ఇంలాటివి ఎవరు జోకులు వెయ్యరు"

"మరి"



"అనంత్, నేను నమ్మలేక పోతున్నాను... ఆ కల్చరల్ ఫెస్ట్ తరువాత నేను మళ్లా ఈ కాంపౌండ్‌లో అడుగుపెడతానని. అదీ ప్రేమికుడి కోసం. ఇంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయపు విద్యార్థి నా జీవిత భాగస్వామి కాబోతున్నాడు. నేను చాల లక్కీ" 'ఆ బోర్డ్‌ను చూస్తూ అన్న మేఘన మాటలు గుర్తుకొచ్చాయి. "ఐ లవ్ యు" అని మూడు పదాలలో ఒలికించిన ప్రేమను 'బ్రేకప్' అంటూ మూడు అక్షరాలతో తుంపేసింది ..." గత జ్ఞాపకాలను, నేటి చేదు పరిస్థితి కబళించటంతో మనసు, కనులు రెండూ చెమ్మగిల్లాయి.



"మా ఇంట్లో ..."

"ఒప్పుకోలేదా... ఒప్పిద్దాము" అనంత్‌లో ఆతృత.

"కాదు. వాళ్లు చూసిన సంబంధం నాకే ఒప్పుకోవాలనిపిస్తోంది"

"అంటే"

"అనుకోని పెళ్లి సంబంధం వచ్చింది. అతను, మా నాన్న స్నేహితుడి కొడుకు. ఎన్నో ఏళ్ల క్రితమే వాళ్లు అమెరికా వెళ్లి అక్కడే వ్యాపారంలో బాగా స్థిర పడ్డారు. 'ఎంటర్ ప్రెన్యూర్ ' అవ్వాలనే నా కోరిక తీరే అవకాశం ఇలా తలుపు తడుతుందనుకోలేదు.. అందుకని"

చైతన్యం పోయి జీవమున్న శిలగా స్తంభించి పోయాడు అనంత్.

"ఇదే మన చివరి కలయిక. నేనే కదా టేబుల్ బుక్ చేశాను. బిల్ పే చేశాను" మేఘన తన ప్రేమను ఎంత వేగంగా ప్రకటించిందో అంతకు మించిన వేగంతో తెంపుకుని వెళ్లిపోయింది.

గతాన్ని తెంపుతూ, మెయిన్ గేటు ప్రక్కన ఉన్న "ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ" అని ఉన్న యూనివర్సిటీ బోర్డ్ మీది నియాన్ లైట్ల వెలుగు అనంత్ కళ్లలోకి దూసుకు వచ్చింది.

"అనంత్, నేను నమ్మలేక పోతున్నాను... ఆ కల్చరల్ ఫెస్ట్ తరువాత నేను మళ్లా ఈ కాంపౌండ్‌లో అడుగుపెడతానని. అదీ ప్రేమికుడి కోసం. ఇంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయపు విద్యార్థి నా జీవిత భాగస్వామి కాబోతున్నాడు. నేను చాల లక్కీ" 'ఆ బోర్డ్‌ను చూస్తూ అన్న మేఘన మాటలు గుర్తుకొచ్చాయి.

"ఐ లవ్ యు" అని మూడు పదాలలో ఒలికించిన ప్రేమను 'బ్రేకప్' అంటూ మూడు అక్షరాలతో తుంపేసింది ..." గత జ్ఞాపకాలను, నేటి చేదు పరిస్థితి కబళించటంతో మనసు, కనులు రెండూ చెమ్మగిల్లాయి.

* * *

ఎదురుగా ఎగసి పడుతున్న సముద్రం అనంత్ హృదయంలోని వ్యథలాగా.

"ఇన్నాళ్లుగా ఉన్న ప్రేమకు, ఎంత తేలికగా ముగింపు పలికింది. ఎన్నిసార్లు ఈ బీచ్‌లో కబుర్లు చెప్పుకున్నామో... కలలు కన్నామో. పున్నమినాటి వెన్నెల లాగా జీవితం గడుస్తుంది అనుకుంటే, ఇలా అయ్యిందే...గ్రహణం పట్టిందా? గ్రహణమే అయితే విడివడాలిగా! వారంగా కాల్ ట్రై చేస్తున్నా, కనీసం తియ్యను కూడా తీయటం లేదు. తను మొహమాటం లేకుండా, అంత నిక్కచ్చిగా చెప్పిన తరువాత ఇహ నాతో మాట్లాడే అవసరం ఏముంది"

అవధులు లేని సముద్రం, అనంతమైన ఆకాశం లాగా అతని మనసులో ఎడతెరిపి లేని ఆలోచనలు.

మేఘనతో బీచ్‌లో గడిపిన వెన్నెల రాత్రులు... అలలతో ఆటలు, కేరింతలు అనంత్ మదిని మథిస్తున్నాయి.

"వద్దనుకున్నా వెంటపడి వేధిస్తున్నాయే స్మృతులు?

నది, సముద్రంలో కలిసిపోతుంది...తన ఉనికిని పూర్తిగా కోల్పోతుంది. అప్పుడు నది రూపు, రుచి, పేరు అన్నీ మాయం. అచ్చు తనకిలాగే. మేఘన సాంగత్యంలో నన్ను నేను కోల్పోయినట్లే.

"నీతో బ్రేకప్. వెళ్లిపో" అని సముద్రం అంటే, విడివడి నిలబడగలదా నది?

"అసాధ్యం.. ఈ జీవితం అంతమే పరిష్కారం" అంటూ వెర్రి కేకపెట్టాడు.

జీవశ్చవం లాంటి ఆ దేహం అడుగులు వేస్తోంది సముద్రం కేసి.

ఆరడుగుల దేహం, అరడుగు తడిసింది.

మరో అడుగు... ఇంకో అడుగు... మోకాళ్ల దాకా తడి.

"భగ్నమైన ప్రేమతో జీవించలేను. ఇలాగే ఈ నీటిలో నా జీవితం కలిసిపోయి ముగిసి పోవాలి"

మరింత ముందుకు అడుగులు...నడుముదాకా నీళ్లు.

అంతలో, హృదయానికి దగ్గరగా ఉన్న షర్ట్ జేబులో సడి ....

"కన్నా, నిను చూడగా... కన్నా నిను చూడగా" అమ్మ గొంతు హాయిగా.

అయోమయావస్థలోనే, యాంత్రికంగా మొబైల్ తీసి కాల్ బటన్ ప్రెస్ చేశాడు.

"ఏరా కన్నా... ఈ రోజు మర్చిపోయావా" అవతల అమ్మ స్వరంలో తెచ్చిపెట్టుకున్న నిష్ఠూరం.

మరణించాలనుకునే భగ్న ప్రేమికునికి అమ్మతో సహా ఏదీ గుర్తుకు రాదేమో!!

"రోజు ముగిసిపోతున్నా, నీ నుండి గ్రీటింగ్స్ లేవు, ఏమయ్యింది?"

"కన్నా , అనంత్ ...బానే ఉన్నావా? మాట్లాడవే ...ఏమయ్యింది" అమ్మ గొంతు నిండా ఆత్రుత.

ఆగిపోయిన గుండె, 'సి.పి.ఆర్. (కార్డియో పల్మనరీ రిసాసియేషన్)''తో తిరిగి జీవం నింపుకున్నట్లు, అమ్మ ప్రేమ, ఆత్రుత... ఆందోళన అనంత్ మనసును పట్టి కుదిపింది...చైతన్యంతో నింపింది.

"అమ్మ, ఏమీ లేదు. నేను బాగున్నాను. మరి మొబైల్..." మాటలు కూడదీసుకుంటున్న అనంత్.

"ఓ, మొబైల్ పాడయ్యిందా ?"

"ఆ ..అవును అమ్మా. ఇప్పుడే షాప్ నుండి



కలెక్ట్ చేసుకున్నాను" అమ్మ మాట కొనసాగిస్తూ అవసరానికో అబద్ధం.

ఎన్నిటికో సాయపడ్డట్లు , ఇప్పుడు తను చెపుతున్న అబద్ధానికి కూడా అమ్మ అన్నమాటలే సాయమందించాయి.

"ఎప్పుడూ పొదు పొద్దునే నిద్ర లేపి మరీ 'హ్యాపీ మదర్స్ డే' చెపుతావుగా. ఈ రోజు అస్తమయం అవుతున్నా చెప్పక పోయేసరికి , ఎంత టెన్షన్ పడ్డానో తెలుసా ?..."

"సారీ, అమ్మా. రిపేర్ అయిన తరువాత, నువ్వు గిఫ్ట్‌గా ఇచ్చిన మొబైల్ నుండే కాల్ చేయాలని ఇప్పటిదాకా ఆగాను. అంతే. 'హ్యాపీ మదర్స్ డే' అమ్మా"

"థాంక్ యు, కన్నా. ఏంటీ, బీచ్‌లో ఉన్నావా"

"ఊ.. అంటే ఆ రిపేర్ షాప్ ఈ ప్రక్కనే. మొబైల్ తీసుకుని, అలా ఇక్కడకు వచ్చేశాను" మరో సర్దుబాటు మాటలు.

'వావ్... ఓసారి వీడియో కాల్ చేసి చూపియ్యి"

"కన్నా , బీచ్ అంటే నాకెంతో ఇష్టం. మీ బామ్మ వాళ్ల ఊరిలో ఉండేది. ఆ తరువాత మరలా ఇప్పుడే బీచ్ కు రావటం" అంటూ చెన్నైలో అడుగు పెట్టిన రోజు ఆ అలల మధ్య ఆనందంగా గడిపిన అమ్మ రూపు కళ్ల ముందు కనపడింది.

ఆ ఇసకలో ఆల్చిప్పలు, చిన్ని శంఖువులు ఏరుకుంది.

'ఇవన్నీతీపి జ్ఞాపకాలురా" అంటూ కొంగున ముడివేసుకుంది.

తరువాత ఇంటికి వెళ్లినపుడు, గాజు సీసాలో భద్రపరచిన వాటిని చూపించింది.

గబగబా నాలుగు అడుగులు ఒడ్డు వేపుకి వేసి, వీడియో కాల్ చేశాడు. మొబైల్‌లో అమ్మ తియ్యని రూపు, చల్లని చిరునవ్వు.

"ఈ సంవత్సరం నాకు చాలా ప్రత్యేకం తెలుసా"

"అవునా"

"మరి కాదా, నా కొడుకు చదువు పూర్తయ్యి అంతర్జాతీయ కంపనీలో మంచి ఉద్యోగం పొందిన సంవత్సరం"

"అమ్మ ఆనందాన్ని ఆస్వాదిస్తున్నట్లు అనంత్‌లో మౌనం.

"నీతో ఓ విషయం పంచుకోవాలనిపిస్తోంది... ఎన్నో ఏళ్లగా నాలోనే ...నాతోనే ఉండిపోయిన నిజం"

అర్థం కానట్లు చూశాడు.

"ఎదిగి వచ్చిన నా కొడుకుతో ఇప్పుడు అది పంచుకోవాలనిపిస్తోంది"

"అంత నిజం ఏమిటమ్మా" ఆప్యాయంగా అడిగాడు అనంత్.

"ఓనాడు నేను చనిపోవాలనుకున్నాను తెలుసా"

"అమ్మా ..." అనంత్ లో తెలియని కంగారు.

"అవును నాన్నా. యాక్సిడెంట్‌లో భర్తను కోల్పోయి ప్రపంచం శూన్యంగా మిగిలింది. మా మూడేళ్ల అనుబంధం పట్టి పీడిస్తోంది. ఎందుకు జీవించాలో అర్థం కాలేదు..."

తాను కళ్లు తెరవకముందే తండ్రి కళ్లు మూసాడనే సత్యం మాత్రమే తెలిసిన అనంత్‌లో విస్మయం.

"బామ్మ వేసుకునే నిద్రమాత్రలు పాలల్లో కలుపుకొని, జీవితాన్ని ముగించుకోవటానికి సిద్ధపడ్డాను.

నిద్రా హారాలు లేని శరీరం తూలింది. చెయ్యి జారింది... ఆ గ్లాస్ లాగానే, విఫల ప్రయత్నానికి మనసు వేయి ముక్కలయ్యింది...కళ్లు తిరిగి నేల మీదకు జారిపోయాను..."

ఓ ట్రాన్స్‌లో ఉన్నట్లు చెప్పుకు పోతోంది.

"హాస్పిటల్‌లో కళ్లు తెరిచిన నాకు తెలిసినది...' జీవితానికి ముగింపు పలుకుదామనుకున్న నాలో ఓ జీవి ఊపిరి పోసుకుందనే నిజం"

"అమ్మా..." అనంత్ కంఠం ఆర్ద్రతతో నిండి పోయింది.

**అమ్మ హృదయపు పొరల మధ్య ఒదిగి ఉన్న 'ప్రేమ' విశ్వరూపం సాక్షాత్కరిస్తోంది అనంత్‌కు. "ఆనాడు నేను జీవించి ఉంటానని, ఇలాటి రత్నంలాంటి కొడుకు నాకు ఉంటాడని అనుకోలేదురా?" అసలు చూడని జీవిపై అంత ప్రేమ ఎక్కడిదీ? నీ ఉనికే నాకు ఊపిరిపోసింది... నన్ను బతికించింది. పోవాలసిన నా ప్రాణం చైతన్యాన్ని ప్రోది చేసుకుంది. అనంత్ కళ్ల నుండి అశ్రువులు జారి పడుతున్నాయి.**



"కడుపులో ఉన్న నీ రూపం తెలియదు. కంటితో చూడలేదు... అయినా నీపై ప్రేమ. కలిసి జీవించిన జీవిత భాగస్వామి మీద కన్నా ... కంటితో చూడని కన్నబిడ్డపై ప్రేమ గొప్పదా? నాలో రక రకాల ఆలోచనలు. ఎంత ఘర్షణకు గురయ్యానో కన్నా"

అమ్మ హృదయపు పొరల మధ్య ఒదిగి ఉన్న 'ప్రేమ' విశ్వరూపం సాక్షాత్కరిస్తోంది అనంత్‌కు.

"ఆనాడు నేను జీవించి ఉంటానని, ఇలాటి రత్నంలాంటి కొడుకు నాకు ఉంటాడని అనుకోలేదురా?" అసలు చూడని జీవిపై అంత ప్రేమ ఎక్కడిదీ? నీ ఉనికే నాకు ఊపిరిపోసింది... నన్ను బతికించింది. పోవాలసిన నా ప్రాణం చైతన్యాన్ని ప్రోది చేసుకుంది. అనంత్ కళ్ల నుండి అశ్రువులు జారి పడుతున్నాయి.

"ఆ రోజు మదర్స్ డే. నాకు నిన్ను బహుమతిగా ఇచ్చి, జీవితం నిలిపిన రోజు"

"అమ్ములూ" మరీ బెంగ వచ్చినపుడు అనంత్ పిలిచే పిలుపు అది.

"అరె కన్నా, ఎప్పటి విషయమో చెప్పి ఇప్పుడు నిన్ను వ్యథకు గురి చేసినట్లున్నాను. ఆలస్యమవుతోంది. భోజనం వేళ దాటిపోతోంది... ఉంటాను" ఎదుట ఉన్న సాగరం లాగా, పరిధిలేని ప్రేమ నింపుకున్న అనురాగ మూర్తి.

* * *

"ఏరా, అర్ధ గంట క్రితమేగా మాట్లాడావు. మళ్లీ ఇంతలోనే వీడియో కాల్"

కొన్ని గంటల క్రితం వటవృక్షం కింద శివయ్య, పరుగులెత్తే లేళ్లు, మెరుస్తున్న ఆ విశ్వవిద్యాలయం బోర్డు... సముద్రపు అలలు, బీచ్ అన్నీ 'మేఘన' జ్ఞాపకాలను గుర్తు చేస్తూ వెంటాడి వేధించాయి.

ఇప్పుడు, అవి అన్నీ 'అమ్మకు చిహ్నాలుగా' నిలిచాయి.

కొన్ని క్షణాల క్రితం అనంత్ మది 'నేలకొరిగిన అల'... ఇప్పుడు 'ఎగసిన అల'.

తనకోసం మాత్రమే బతికిన అమ్మ... విలువ కట్టలేని ఆమె ప్రేమతో అనంత్ గుండె నిండిపోయింది.

"ఒక్క క్షణం అమ్మా ... ఇది చూడు" అంటూ అనంత్ నియాన్ లైట్ల కాంతిలో వెలిగిపోతున్న బోర్డ్ మీద కి వీడియో కాల్ ఫోకస్ చేశాడు.

"ఓహ్..." అమ్మలో ఉద్వేగం.

"అమ్మా.. మొట్ట మొదట ఈ ప్రాంగణంలో అడుగుపెట్టినపుడు కన్నా, నా కొడుకు ఐ.ఐ.టి.లో చదవబోతున్నాడని నాకు చాల గర్వంగా ఉందిరా" అని నువ్వు పొందిన ఆనందం గుర్తుకొచ్చింది. ఎందుకో నీకు ఇప్పుడు చూపించాలని పించింది.

"అవును అనంత్, నీకు ఇంత బంగారు భవిష్యత్తు అందించిన ఆ ప్రాంగణం, ఊరు నాకు చిరస్మరణీయం"

"నాకు మటుకు, 'జన్మే కాదు చక్కని జీవితాన్ని కూడా ఇచ్చిన నువ్వే" అమ్మా!

వచ్చేవారం కథ..

**ఆనాటి ప్రేమకథ**

– శ్రీమతి భారతీకృష్ణ



# గిరిజనులే స్వతంత్ర పోరాట సారథులు



**భాగ్యనగర్:** గిరిజనులే స్వాతంత్ర్య పోరాటానికి సారథులని, సంస్కృతికి వారధులని మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు.

దేశ స్వాతంత్ర్యంకోసం నిరంతరం పోరాడిన గిరిజనుల చరిత్రను క్రోడీకరిస్తూ ప్రచురించిన 'గిరిజనులే తొలిస్వాతంత్ర్య సమరయోధులు' అనే పుస్తక ఆవిష్కరణ మే 30న వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో భాగ్యనగర్‌లోని నాదర్‌గుల్ వైదేహికౌశలంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యా



సాగర్‌రావు మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందని, జగద్గురు కాగలిన శక్తి భారత్‌కి ఉందని అన్నారు. అసలు స్వతంత్రాన్ని తెచ్చిన వారు గిరిజన యోధులేనని, ఈ విషయాలను, చరిత్రను నేటితరం పిల్లలకు చెప్పాలని అన్నారు. ఇప్పటికీ ఇండోనేషియాలో భారతీయ సంస్కృతినే ఆచరిస్తారని తెలిపారు.

అఖిలభారత కళ్యాణ ఆశ్రమ ప్రశిక్షణ జట్టు సదస్యులు కొరిగింజ రామచంద్రయ్య 'గిరిజనులే తొలిస్వాతంత్ర్య సమరయోధులు' పుస్తకాన్ని సమీక్ష చేస్తూ భారత్ అంటేనే అరణ్య సంస్కృతి. ఒకప్పుడు, రామాయణ కాలం అంతా అడవులే. రాముడి ప్రయాణం అంతా అడవుల్లోనే సాగిందన్నారు.

కొందరు చరిత్రకు మసిపూసి మారేడు కాయ చేశారని, మన దేశం కోసం పనిచేసిన వ్యక్తుల గురించే లేదన్నారు. వనవాసీ కల్యాణాశ్రమ శిక్షా విభాగం ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దేశం కోసం పోరాడిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించామని, దానికి "వనవాసీ గౌరవ్" పేరుతో పుస్తకం తెచ్చామని తెలిపారు. అయితే అది అసంపూర్ణంగా ఉందని అనిపించి, కొత్త పుస్తకం తెచ్చామని రామచంద్రయ్య తెలిపారు. మరో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ కార్యదర్శి, దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ రామచంద్రయ్య 70 మంది గిరిజన స్వతంత్ర యోధుల సంగ్రహ చరిత్ర రచించడం మహద్భాగ్యంగా భావించాలన్నారు. అలాగే గిరిజనులే తొలి స్వాతంత్ర సమరయోధులు అని పుస్తకానికి పేరు పెట్టడం కూడా బాగుందన్నారు. ప్రతి రోజూ పాఠశాల ప్రార్థన సమయంలో ఈ యోధుల చరిత్రలు పిల్లలకు చెప్పాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ ఎర్రా నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

---

# సమాజానికి పాత్రికేయుల సేవలు కీలకం



**మచిలీపట్నం:** సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. రాంజీ అన్నారు. సాహితీ సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నం మహతి లలితకళావేదికలో మే 28న జరిగిన దేవర్షి నారదజయంతి కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాంజీ మాట్లాడుతూ యువత మంచిమార్గంలో నడవడానికి, వారిలో దేశభక్తి పెంపొందించడానికి పాత్రికేయులు



కృషి చేయాలన్నారు. పాత్రికేయ రంగంలో యువతను భాగ స్వాములుగా చేయాలన్నారు. వక్తగా పాల్గొన్న పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానా చార్యులు కాళ్లకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రహ్మమానసపుత్రుడు నారదుడు నారాయణ మంత్రవ్యాప్తి, సమాచారం అందించడమే ధ్యేయంగా కర్తవ్యాన్ని పాలించాడన్నారు. లోక కల్యాణం కొరకు సత్యనిష్ట, ధర్మనిష్టలతో సమాచారం అందించేవాడని తెలిపారు. హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకులు డా. బొమ్మరాజు సారంగపాణి కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ముదిగొండ శాస్త్రి, కారుమూరి రాజేంద్రప్రసాద్, పైడిపాముల అశోక్‌కుమార్, సునీల్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహతి కళావేదిక వ్యవస్థాపకుడు డా.వి ధన్వంతరి, టి. పెద్దిరాజులు, కే చంద్రశేఖర్, కూనపరెడ్డి శ్రీనివాసరావు, ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు

భారత దిగ్గజ క్రికెటర్ల జోడీ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల రిటైర్మెంట్‌తో నవతరం క్రికెటర్ల సత్తాకు పరీక్ష మొదలయ్యింది. భారత టెస్టుజట్టుకు 37వ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ ఎంపిక కావడంతో నవశకానికి నాంది పలికినట్లయ్యింది.



# భారత క్రికెట్‌కు నవయువ నేత

భారత క్రికెట్ ఓ నిరంతర ప్రవాహం. పాతతరం ఆటగాళ్లు ఒకరి తరువాత ఒకరుగా నిష్క్రమిస్తూ ఉంటే సీనియర్ల స్థానాలను ప్రతిభావంతులైన నవతరం క్రికెటర్లు భర్తీ చేస్తూ రావడం జరుగుతున్నదే. అలా భారత క్రికెట్ 37వ కెప్టెన్‌గా 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌ను భారత క్రికెట్ నియంత్రణమండలి ఎంపిక చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ జట్టు ఉపనాయకుడిగా వ్యవహరిస్తాడు.

**సీకే నాయుడి నుంచి శుభ్‌మన్ గిల్ వరకూ...**

ప్రపంచ క్రికెట్ అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా పేరుపొందిన భారత్ టెస్టు క్రికెట్‌కు తొమ్మిదిన్నర దశాబ్దాల ఘన చరిత్ర ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వమే తన తొలిటెస్టు మ్యాచ్ ఆడిన రికార్డు భారత్‌కు ఉంది. తెలుగుతేజం కర్నల్ కఠారి కనకయ్య నాయుడు నాయకత్వంలో భారత్ తన మొట్టమొదటి టెస్టుమ్యాచ్ ను 1932లో క్రికెట్ మక్కా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో తలపడింది.

నాటినుంచి గతేడాది వరకూ మొత్తం 93 సంవత్సరాల కాలంలో భారత్ ఆడిన 589 టెస్టుమ్యాచ్‌ల్లో 36 మంది వేర్వేరు ఆటగాళ్లు సారథ్యం వహించారు. గత 15 సంవత్సరాలుగా అసమాన సేవలు అందించిన దిగ్గజ జోడీ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కేవలం వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించారు.

భారత క్రికెట్ భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ ఎంపిక సంఘం ఏమాత్రం అనుభవం లేని నవతరం క్రికెటర్ శుభ్‌మన్ గిల్ పైనే కెప్టెన్సీ భారం మోపింది. గతంలో నాయకత్వం వహించిన కెఎల్ రాహుల్, జస్ ప్రీత్ బుమ్రా లాంటి సెమీ సీనియర్‌లను పక్కనపెట్టి మరీ శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపింది.

**ఐదవ పిన్నవయస్కుడైన కెప్టెన్‌గా గిల్....**

ఐసీసీ టెస్టు లీగ్‌లో భాగంగా జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో జరిగే ఐదుమ్యాచ్‌ల సిరీస్‌లో యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత్ తన అదృష్టం పరీక్షించుకోనుంది. రోహిత్, విరాట్‌లాంటి అపార అనుభవం కలిగిన జోడీ లోటు పూడ్చలేనిదే అయినా నవతరం ఆటగాళ్లతోనే పోరాడాలని భారత్ నిర్ణయించింది.

ఇప్పటి వరకూ భారతజట్టులో ఓ సభ్యుడిగా కేవలం 32 టెస్టులు మాత్రమే ఆడి 27 సగటుతో 1893 పరుగులు మాత్రమే సాధించగలిగాడు. ఇక నుంచి కెప్టెన్‌గా, రెండోడౌన్ బ్యాటర్‌గా కీలక భూమిక పోషించనున్నాడు. అంతేకాదు.. ఐదవ అత్యంత పిన్నవయస్కుడైన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లో చేరనున్నాడు.

**21ఏళ్ల వయసులోనే పటౌడీ నాయకత్వం..**

భారత టెస్టు జట్టుకు అత్యంత పిన్నవయసులో నాయకత్వం వహించిన రికార్డు మన్సూర్ అలీఖాన్ పటౌడీ పేరుతో ఉంది. 1962లో పటౌడీ 21 ఏళ్ల 66 రోజుల వయసులో భారతజట్టు పగ్గాలు చేపట్టాడు. 1962 నుంచి 1975 వరకూ భారత కెప్టెన్‌గా పటౌడీ 40 టెస్టుల్లో 9 విజయాలతో పాటు విదేశీగడ్డపై తొలి సిరీస్ విజయం అందించిన మొనగాడిగా నిలిచాడు.

మాస్టర్ సచిన్ టెండుల్కర్ 23 సంవత్సరాల వయసులోనే భారత కెప్టెన్ గా జట్టు పగ్గాలు చేపట్టినా విజయవంతమైన సారథిగా నిలువలేకపోయాడు. మొత్తం 36 మంది కెప్టెన్లలో కనీసం 10 టెస్టు విజయాలు సాధించిన వారిలో మహ్మద్ అజారుద్దీన్, సౌరవ్ గంగూలీ, మహేంద్రసింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే ఉన్నారు.

**అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా విరాట్...**

విరాట్ కోహ్లీ అత్యంత విజయవంతమైన భారత టెస్టు కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. విరాట్ నాయకత్వంలో భారతజట్టు ఆడిన 68 టెస్టుల్లో 40 విజయాలు సాధించడం విశేషం. టెస్టు కెప్టెన్‌గా అత్యధిక శతకాలు, పరుగులు చేసిన ప్రపంచ రికార్డులు సైతం విరాట్ పేరుతోనే ఉన్నాయి. కెప్టెన్‌గా విరాట్ విజయాల శాతం 58. 82గా ఉంది.

2008 నుంచి 2014 వరకూ భారత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన మహేంద్రసింగ్ ధోనీ 60 మ్యాచ్‌ల్లో 27 విజయాలు అందించడం ద్వారా విరాట్ కోహ్లీ తర్వాతి స్థానంలో నిలిచాడు. భారతజట్టుకు 24 టెస్టుల్లో నాయకుడిగా వ్యవహరించిన రోహిత్ 12 విజయాలు మాత్రమే తన జట్టుకు అందించగలిగాడు.

ఐసీసీ టెస్టు లీగ్ ఫైనల్లో రెండుసార్లు తలపడిన భారత్ రెండుసార్లూ రన్నరప్ స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. విరాట్ కోహ్లీ నాయకత్వంలో టైటిల్ సమరంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి పొందిన భారత్.. ఆ తరువాత రోహిత్ శర్మ నేతృత్వంలో రెండోసారి ఫైనల్స్ చేరినా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం చవిచూడక తప్పలేదు. ఇంతటి ఘనచరిత్ర, గొప్ప రికార్డులు కలిగిన భారత్‌కు శుభ్‌మన్ గిల్ ఏ స్థాయి నాయకత్వం అందించగలడన్నది కాలమే చెప్పాలి. ఏది ఏమైనా భారతటెస్టుజట్టుకు యువరక్తాన్ని ఎక్కించడం ద్వారా బీసీసీఐ గొప్పసాహసమే చేసిందని చెప్పక తప్పదు. ★



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ఒక్కొక్క డ్రోన్ ఖరీదు 1200 డాలర్లు ఉంటుంది. అలాంటి 117 డ్రోన్లు ఒక్క చోట చేరాయి. కడుపులో పేలుడు పదార్థాలను కుక్కుకొని ట్రక్కుల్లో చెక్కతో చేసిన కంటైనర్లలో దాక్కున్నాయి.బైటకు రావడానికి సమయం కోసం వేచి చూస్తున్నాయి. జూన్ 1వ తేదీ.. ఆదివారం. అందరికీ హాలిడే. కానీ దాగి ఉన్న డ్రోన్లకు మాత్రం వర్కింగ్ డే. ఎవరో రిమోట్ కంట్రోల్‌తో ఆపరేట్ చేసినట్టుగా కంటైనర్ల తలుపులు తెరుచుకున్నాయి. వాటితో పాటే ట్రక్కు పైన ఉన్న తలుపులు కూడా. డ్రోన్లు గాల్లోకి లేచాయి. వీరవిహారం చేశాయి. కంటికి (రిమోట్) కనిపించిన యుద్ధ విమానాలపై పేలుడు పదార్థాలతో దాడి చేశాయి. అలా కొద్ది గంటలపాటు విధ్వంసం సృష్టించాయి. రష్యాకు చెందిన 40కి పైగా యుద్ధ విమానాలను తీవ్రంగా దెబ్బతీయడం లేదా ధ్వంసం చేయడం చేశాయి. తలా 1200 డాలర్ల ఖరీదు చేసే 117 డ్రోన్లు 40కి పైగా రష్యా యుద్ధ విమానాల మీద దాడి చేస్తే రష్యాకు జరిగిన నష్టం దాదాపు 700 కోట్ల డాలర్లు! ఈ మాట అన్నది నష్టపోయిన రష్యా కాదు డ్రోన్లను శత్రుదేశం మీదకు ఉసిగొల్పిన ఉక్రెయిన్‌కు చెందిన ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ – ఎస్‌బీయూ. మెరుపుదాడి అన్నట్టుగా ఇంత భారీగా ఎత్తున జరిగిన ఆపరేషన్‌కు పెట్టిన పేరు స్పైడర్ వెబ్. మానవ సమాజంలో ఇప్పటిదాకా జరిగిన యుద్ధాల తీరుతెన్నులను ఔపాసన పట్టిన నిపుణులు ఆపరేషన్ స్పైడర్స్ వెబ్‌ను ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన పెరల్ హార్బర్‌తో పోలుస్తున్నారు. డిసెంబర్ 7, 1941న జపాన్ వైమానిక దళం హవాయిలోని పెరల్ హార్బర్‌లో అమెరికా నావిక స్థావరంపై మెరుపుదాడి చేసింది. ఇది అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టడానికి దారి తీసింది.



## రష్యాపై ఉక్రెయిన్ దాడి.. 700

# ఆపరేషన్

మరికొద్ది గంటల్లో రెండవ విడత శాంతి చర్చలు జరుగుతాయనగా రష్యాపై ఉక్రెయిన్ విరుచుకుపడింది. వందకుపై డ్రోన్లతో మెరుపుదాడులు చేసింది. కీలక వైమానిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకారానికి దిగింది. రష్యా భూభాగంలోకి డ్రోన్లతో కూడిన ట్రక్కులను వ్యూహాత్మకంగా తరలించింది. వైమానిక స్థావరాలకు చేరువలో వాటిని మోహరించింది. పేలుడు పదార్థాలతో కూడిన డ్రోన్లను ప్రయోగించడం ద్వారా శక్తిమంతమైన రష్యన్ బాంబర్ యుద్ధ విమానాలను ధ్వంసం చేసింది. ఒలెన్యా, బెలయా సహా నాలుగు సైనిక స్థావరాలపై ఈ దాడులు జరిగాయి. మర్మన్స్ నగరంలోని పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉంచిన ఓ ట్రక్కు వెనుకభాగం నుంచి డ్రోన్లు పక్షుల్లా ఎగిరాయని స్థానిక మీడియా వెల్లడించింది. ట్రక్ డ్రైవర్‌ను రష్యా అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. సైబీరియాలోనూ ఇలాంటి ఘటనే పునరావృతమైంది.

తూర్పు సైబీరియా సరిహద్దులోని సైనిక స్థావరాలే లక్ష్యంగా సుదీర్ఘంగా ప్రయాణించగల డ్రోన్లను ప్రయోగించినట్టు ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ – ఎస్‌బీయూ అధికారికంగా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి కోసమని మోహరించిన దీర్ఘ శ్రేణి క్షిపణులను తునాతునకలు చేసినట్టు తెలిపింది. మరోవైపు రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ ఇగోర్ కొబ్జెవ్ డ్రోన్ దాడులను ధ్రువీకరించారు. ఆ దేశానికి చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ తమ సైనిక స్థావరాన్ని ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఉక్రెయిన్ సరిహద్దు నుంచి రష్యా భూభాగంలో 4,300 కి.మీ.ల దూరంలోని లక్ష్యాలను డ్రోన్లు ఛేదించినట్టు ఎస్‌బీయూ తెలిపింది.మర్మాన్స్ నగరంలోని ఒలెన్యా వైమానిక స్థావరం వద్ద పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయని, భారీ ఎత్తున పొగలు ఎగసిపడ్డాయని, గంటలతరబడి మంటలు రేగుతూనే ఉన్నాయని బెలరస్ న్యూస్ మీడియా ఏజెన్సీ నెక్స్‌ట్రా తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలను, ఫోటోలను ఎక్స్‌లో షేర్ చేసింది. ఉక్రెయిన్ మీడియా ప్రకారం ఆపరేషన్ స్పైడర్ వెబ్‌లో 40కి పైగా బాంబర్ యుద్ధ విమానాలు ధ్వంసమైపోయాయి. వాటిలో నాలుగు టీయూ–95ఎంఎస్, టీయూ–22ఎంౠ3 బాంబర్లు, కీలకమైన ఎ–50 యుద్ధవిమానం ధ్వంసమైనట్టు సమాచారం. అదే సమయంలో డ్రోన్ల దాడికి గురైన ఒలెన్యా వైమానిక స్థావరం రష్యాకు ఎంతో ముఖ్యమైనది. అణ్వాయుధాలను మోసుకెళ్లే యుద్ధ విమానాలను ఇక్కడే మోహరిస్తారు. ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైన తర్వాత ఇంత భారీ స్థాయిలో రష్యాపై ఉక్రెయిన్ దాడులకు దిగడం ఇదే మొదటిసారి. ఈ దాడులకు సంబంధించిన వీడియోలు రష్యా మీడియాలోనూ ప్రసారమయ్యాయి.

దాడులకు ప్రణాళిక చేసిన వైనం అత్యంత ఆసక్తికరమైనది. కార్గో ట్రక్కులపై చెక్క షెడ్లను ఏర్పాటు చేశారు. ఈ షెడ్ల లోపల ప్రత్యేక బాక్సులలో డ్రోన్లను దాచి ఉంచారు. అవసరమైనప్పుడు ఈ ట్రక్కులపై కప్పులు రిమోట్ కంట్రోల్ ద్వారా తెరుచుకుంటాయి. ఆ వెంటనే డ్రోన్లు ఆకాశంలోకి ఎగురుతూ లక్ష్యాలను ధ్వంసం చేస్తాయి. ఉక్రెయిన్‌కు రష్యా తరహాలో శక్తిమంతమైన, విస్తారమైన క్షిపణి సామర్థ్యాలు లేవు. అందుకునే అది పూర్తిగా డ్రోన్లపైనే ఆధారపడుతూ ఉంటుంది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలపైన, చమురు శుద్ధి కర్మాగారాలపైన చేసిన

దాడుల్లోనూ డ్రోన్లను వినియోగించింది.

కాగా ఉక్రెయిన్ ఆపరేషన్ స్పైడర్ వెబ్ చేపట్టిన రోజునే ఆ దేశానికి చెందిన సైనిక శిక్షణా కేంద్రంపై రష్యాకు చెందిన క్షిపణి దాడి చేసింది. దాడిలో 12 మంది సైనికులు మరణించగా, 60 మందికిపైగా గాయపడ్డారని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది.

**రష్యన్ల సాయంతో ఆపరేషన్ విజయవంతం**

ఆపరేషన్ ముగిసిన కొద్దిగంటల్లోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. రష్యా సైనిక స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన దాడిలో 40కి పైగా రష్యా యుద్ధ విమానాలు ధ్వంసమై పోయాయని తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతం చేసిన సాయుధ దళాలు, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. "ఈ ఆపరేషన్‌కు 18 నెలలుగా ప్రణాళిక చెప్పాలి. మేం ఆపరేషన్ చేపట్టిన కార్యాలయం రష్యా భూభాగంలోని రష్యా సమాఖ్యకు చెందిన ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ – ఎఫ్ఎస్‌బీ కార్యాలయానికి దగ్గరలోనే ఉంది.

ఆపరేషన్‌లో రష్యా దేశస్తులు కూడా పాల్గొన్నారు. వారు మా వద్ద భద్రంగా ఉన్నారు'' అని వెల్లడించారు. ఈ ఆపరేషన్ చేపట్టడానికి ముందే రష్యా మరో దాడికి సిద్ధమవుతోందనే సమాచారం తమకు అందిందని తెలిపారు. రోజురోజూకు దాడులు పెంచుకుంటూ పోయిన రష్యా కేవలం రెండు రోజుల్లో 500 డ్రోన్లను ఉక్రెయిన్‌పైకి పంపించిందని చెప్పారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ భూభాగాన్ని, ప్రజలను రక్షించుకుంటామని ఆయన తెలిపారు.

సంబంధించి అడ్మిరల్ విలియమ్ మెక్ రావెన్ ప్రతిపాదించిన సిద్ధాంతం ప్రకారం ఒక సులభమైన ప్రణాళికను అత్యంత గోప్యంగా ఉంచి, ఒకటికి పదిసార్లు రిహార్సల్ చేసి, అత్యంత వేగంగా, ప్రయోజనం సిద్ధించేలా, అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉక్రెయిన్ పనికానిచ్చింది. కేవలం రిమోట్ కంట్రోల్‌తో జరిగిన ఇంత పెద్ద ఆపరేషన్‌లో ఉక్రెయిన్ జవాన్లెవరూ రష్యాకు బందీలు కాకపోవడం విశేషం.

ఇదిలా ఉండగా మొదట్నుంచీ రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని రష్యా, నాటో కూటమి మధ్య జరుగుతున్న ఒక పరోక్ష యుద్ధమనే వాదనైతే అంతటా వినిపిస్తోంది. అందుకు నిదర్శనం అన్నట్టుగా పశ్చిమ దేశాలు సరఫరా చేసిన ఆయుధాలను, కమ్యూనికేషన్ వ్యవస్థలను ఉక్రెయిన్ వాడుతూ వస్తోంది. అయితే

## కోట్ల డాలర్ల విలువైన బాంబర్లు ధ్వంసం!

# 'స్పైడర్ వెబ్'



చేశాం. మొత్తం 117 డ్రోన్లను వినియోగించాం. ఈ దాడిలో రష్యాకు గణనీయమైన నష్టం జరిగింది. ఆ దేశానికి అలా జరగాల్సిందే. ఇది పూర్తిగా ప్రత్యేకమైన ఆపరేషన్ అని నేను కచ్చితంగా చెబుతున్నాను. రష్యా వైమానిక స్థావరాల్లో వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి వాహక నౌకలలో 34 శాతాన్ని ధ్వంసం చేశాం" అని ఆయన వివరించారు. ఆపరేషన్ గురించి మరిన్ని వివరాలను వెల్లడిస్తూ "ఈ ఆపరేషన్ గురించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు మీకు

**మారిన రణతంత్రం.. పోరులో డ్రోన్లదే రాజ్యం**

ఉక్రెయిన్ చేపట్టిన ఆపరేషన్ సైడర్ వెబ్ ప్రపంచపు యుద్ధతంత్రపు పాఠ్యప్రణాళికలో కొత్త పాఠాలను చేర్చింది. భారీతనం, లక్ష్యాలను చేరుకోవడం, సంక్లిష్టతలపరంగా చూస్తే ఆధునిక ప్రపంచ చరిత్రలో అతిపెద్ద దాడిని ఉక్రెయిన్ చేపట్టింది. మూడు టైమ్ జోన్లలో, 6,000 కి.మీ.ల పరిధిలో వేర్వేరు చోట్ల ఉన్న రెండు వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ప్రత్యేక ఆపరేషన్లకు


రష్యాలోకి సీక్రెట్ గా వందల డ్రోన్లు-ఒకేసారి దాడి-

స్పైడర్ వెబ్ విషయానికి వచ్చేసరికి నాటో లేదా పశ్చిమ దేశాల ప్రమేయం లేకుండానే సొంతంగా దాడులకు దిగినట్టు ఉక్రెయిన్ ప్రకటించింది. దేశాధ్యక్షుడు జెలెన్స్కీ ఉక్రెయిన్ సొంతంగా ఫలితం సాధించిందని ఎక్స్‌లో పోస్టు చేశారు. దాడిలో దేశీయంగా తయారుచేసిన డ్రోన్లను వాడారు. పశ్చిమ దేశాలు సరఫరాచేసే దీర్ఘశ్రేణి టారస్ తరహా క్షిపణులను వాడలేదు. బహిరంగ ప్రదేశంలో నిలిపి ఉంచిన బాంబర్ విమానాలపై కచ్చితంగా దాడిచేయడానికి వాణిజ్యపరంగా అందుబాటులో ఉన్న హై–రెసొల్యూషన్ శాటిలైట్ ఇమేజ్‌లను ఉక్రెయిన్ వాడింది. వాటిని సోషల్ మీడియాలో షేర్ చేసింది.

రానున్న రోజులన్నీ డ్రోన్‌లదేనన్న సంగతి 2022కు ముందే తేలిపోయింది. అర్మేనియా–అజెర్‌బైజన్ ఘర్షణలోనూ, సౌదీ అరేబియాలో చమురు శుద్ధి కర్మాగారాలపై హౌతీలు జరిపిన దాడిలోను డ్రోన్లను వాడారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నవశకపు డ్రోన్ల సమరాన్ని తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో డ్రోన్లు మానవసహిత ఫైటర్ విమానాల నుంచి చిన్నపాటి ఆయుధాల దాకా యుద్ధ రంగంలో ప్రతీ ఒక్కదాన్ని భర్తీ చేసే రోజు ఎంతో దూరం లేదు.

– జాగృతి డెస్క్

భక్తాగ్రేసరులు



## క్షేత్రయ్య

క్షేత్రయ్య అసలు పేరు వరదయ్య. క్షేత్ర సందర్శనంతో క్షేత్రయ్యగా, మధురభక్తి కవిగా ప్రసిద్ధుడయ్యాడు. పశువుల కాపరిగా ఉన్న ఆయనకు ఒక యోగి 'గోపాల' మంత్రం ఉపదేశించడంతో గొప్ప కవితాశక్తి అబ్బింది. సంగీత సాహిత్యాలకు సమ ప్రాధాన్యం ఇచ్చాడు. సాధారణ శకం 17వ శతాబ్దంలో నేటి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మొవ్వలో జన్మించిన ఆయన భాగవతోత్తముడు. క్షేత్ర దర్శన సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని దేవతలను ఆరాధిస్తూ రాసిన వాటిని స్వగ్రామంలోని ఇష్టదైవం వేణుగోపాలస్వామికి అంకితం ఇచ్చాడు. తనను నాయికగా, వేణుగోపాలుని భర్తగా భావించుకొని చేసిన రచనలు క్షేత్రయ్య పదాలుగా ప్రసిద్ధం. ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా అతని పాండిత్యానికి తగిన గౌరవం లభించడమే కాదు... స్థానిక పండితులతో పాటు పాలకులు ఆదరించారు. మొవ్వ సమీపంలోని కూచిపూడిలో ఆ గ్రామం పేరిట అప్పుడప్పుడే ఒక నాట్య ప్రక్రియను ప్రచారంలోకి తీసుకువస్తున్న సిద్ధేంద్రయోగి ప్రభావం కూడా ఆయనపై ఉందని చెబుతారు.

## కథ | కప్ప - ఎలుక

అడవిలో ఒక ఎలుక నివసిస్తుండేది. ఓసారి బంధువుల ఇంటికి బయలుదేరింది. మధ్యలో అడ్డు వచ్చిన ఏరును ఎలా దాటాలా? అని ఆలోచిస్తోంది.

ఏరులో ఉన్న కప్ప గమనించి నీటిలోంచి బయటికి వచ్చి "ఏంటి ఎలుక బావా.. అంతలా ఆలోచిస్తున్నావ్?' అని అడిగింది.

దానికి ఎలుక 'ఈ ఏరుని దాటి మా బంధువుల ఇంటికి వెళ్లాలి. ఎలా



దాటాలా..? అని ఆలోచిస్తున్నా" అని చెప్పింది.

కప్పకు ఎలుకను ఆట పట్టించాలనిపించింది.

'ఓ పని చెయ్. ఓ తాడుని తీసుకొచ్చి నీ నడుముకి, నా నడుముకి కట్టు. నేను ఈదుకుంటూ వెళ్తాను. నువ్వు నా వెనుక వచ్చెయ్' అని చెప్పింది.

ఎలుక ఏమీ ఆలోచించకుండా వెంటనే సరేనంది. తాడుని తన నడుముకు, కప్పకు కట్టింది.

రెండూ చటుక్కున నీటిలోకి దూకాయి.

కప్ప నీటిలోకి దిగాక నచ్చినట్టు ఈదడం, అటు ఇటు దూకడం చేసింది.

## పద్యం

**పాలను గలిసిన జలమును**
**పాల విధంబుననె యుండు బరికింపంగా**
**బాల చవి జెఱచు గావున**
**బాలసుడగు వాని పొందు వలదుర సుమతీ!**

**భావం :** పాలలో కలిసిన నీళ్లు కూడా చూడటానికి పాలలాగానే తెల్లగా ఉంటాయి. కాని ఆ నీరు పాలలో కలిసినందువల్ల పాలకు ఉండే సహజమైన రుచి పోతుంది. దుర్మార్గుడు చూడటానికి మంచివానిగా, వివేకం కలవానిగా కనిపిస్తాడు. కాని మంచివానిలో ఉండే సజ్జన గుణాన్ని పోగొడతాడు. కనుక చెడ్డవానితో స్నేహం ఎంత మాత్రం పనికిరాదు.

## శ్లోకం

**ఆలస్యం హి మనుష్యాణాం**
**శరీరస్థో మహాన్ రిపుః**
**నాస్త్యుద్యమ సమోబంధుః**
**కృత్వాయం నావసీదతి**

**భావం :** ఆలస్యంఅంటే సోమరితనమే మనిషి శరీరంలో తిష్ఠవేసుకొని ఉన్న పరమశత్రువు. అలాగే ప్రయత్నంతో సమానమైన బంధువు లేదు. కష్టపడి చేస్తే దుఃఖం ఎందుకు ఉంటుంది?

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఇండియన్ సినిమా | సుశ్రుత |
| ఆయుర్వేదం | దాదా సాహెబ్ ఫాల్కే |
| ప్లాస్టిక్ సర్జరీ | ధన్వంతరి |
| న్యూక్లియర్ పవర్ | విక్రమ్ సారాభాయి |
| ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం | హోమీ జహంగీర్ బాబా |

**సమాధానాలు :** ఇండియన్ సినిమా–దాదా సాహెబ్ ఫాల్కే; ఆయుర్వేదం–ధన్వంతరి; ప్లాస్టిక్ సర్జరీ–సుశ్రుత; న్యూక్లియర్ పవర్–హోమీ జహంగీర్ బాబా; ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం–విక్రమ్ సారాభాయి.

నిర్వహణ : నయనశ్రీ

## శాస్త్రవేత్తలు

### ప్రఫుల్ల చంద్రరాయ్
(1861-1944)

ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్ బెంగాలీ విద్యావేత్త, ప్రసిద్ధ రసాయన శాస్త్రజ్ఞుడు. రసాయనశాస్త్రంలో మొట్టమొదటి భారతీయ పరిశోధనా పాఠశాలను స్థాపించారు. ఈయనను రసాయన శాస్త్ర పితామహుడిగా పరిగణిస్తారు. భారతదేశపు మొట్టమొదటి ఔషధ సంస్థ బెంగాల్ కెమికల్స్ ఫార్మాస్యూటికల్స్‌ను స్థాపించారు. భారతీయుల విజ్ఞానం గూర్చి ప్రపంచానికి తెలుపుతూ ఎన్నో వ్యాసాలు రాశారు.



## జనరల్ నాలెడ్జ్

1. ఎగ్జిమా వ్యాధి మానవ శరీరంలో ఏ అవయవానికి వస్తుంది?
2. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అని దేనికి పేరు?
3. గ్రామ పంచాయతీకి అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?

సమాధానాలు : 1. చర్మం; 2. జిప్సం; 3. సర్పంచ్.



దీంతో పాపం ఎలుక మునిగిపోతూ, తేలుతూ భయంతో అరవసాగింది.

ఎలుక ఇబ్బందిపడడం చూసి కప్ప ఆనందించింది.

ఈలోగా ఓ గద్ద నీళ్లలోని ఎలుకని చూసి కాళ్లతో తన్నుకుపోయింది.

ఎలుకతో పాటూ తాడు సహా కప్ప కూడా ఆకాశంలోకి ఎగిరింది.

ఎలుక, కప్ప రెండింటినీ చూసి గద్ద ఆనందపడింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలను అందుకొని కొండ మీదకు ఎగిరి పోయింది.

ఎలుకను ఏడిపిద్దామనుకున్న కప్పకు తగిన శాస్తి జరిగింది ★

## మెదడుకు మేత

ఈ కొండకు
ఆ కొండకు
ఇనుపగొలుసు?

జవాబు : నల్లచీమల బారు

## మంచిమాట

ఎగతాళి చెయ్యడం,
వ్యంగ్యంగా మాట్లాడటం
వాదనలో సత్తా
లేదనడానికి రుజువులు



# వారఫలాలు

9-15 జూన్ 2025



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆస్తుల వివాదాలు ఇబ్బంది కలిగించ వచ్చు. బంధువులు, స్నేహితులతో కొన్ని వివాదాలు తప్పకపోవచ్చు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొం టారు. శారీరక రుగ్మతలు కొంత బాధిస్తాయి. వ్యాపా రులు ఆచితూచి వ్యవహరించాలి. ఉద్యోగస్తులకు ఆకస్మిక మార్పులు ఉండవచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు పర్యటనలు వాయిదా. 14,15 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. లక్ష్మీస్తుతి మంచిది.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

నిరుద్యోగుల యత్నాలు నత్తనడక సాగుతాయి. కష్టపడ్డా ఫలితం కనిపించదు. ఇంటి నిర్మాణాలు ముందుకు సాగవు. ఆరోగ్య సమస్యలు బ్యాధిస్తాయి. వ్యాపారులు పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు మీదపడవచ్చు. పరిశోధకులు, రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు నిరుత్సాహపరుస్తాయి. 9,10 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. సోదరుల నుంచి పిలుపు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. రాబడి మరింత పెరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ లాభం.. సోదరులు, స్నేహితులతో ఉల్లాసంగా గడుపు తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు భాగస్వాములతో వివాదాలు పరిష్క రించుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు. 13,14 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. గణేశాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. బంధువులనుంచి శుభవార్తలు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. దేవాలయ దర్శనం. యత్నాలు సఫల మవుతాయి, లాభాలు మరింత దక్కుతాయి. ఉద్యోగు లకు విధుల్లో అనుకూల పరిస్థితులు. రాజకీయ వేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులు మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతారు. 11,12 తేదీల్లో అనారోగ్యం, దూరప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

నిరుద్యోగుల ప్రయత్నాలు నత్తనడకన సాగు తాయి. కాంట్రాక్టులు కొన్ని చేజారవచ్చు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు కొద్దిపాటి చికాకులు. ఉద్యోగులకు ఒడిదుడుకులు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు. 13,14 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తుల వివాదాలు నెలకొంటాయి. పెద్దల సలహాలతో కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటి నిర్మాణయత్నాలు సాగవు. స్వల్ప ఆరోగ్యసమస్యలు. వ్యాపారులకు చికాకులు. ఉద్యోగులకు మార్పులు సంభవం. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులకు అంచనాలు తప్పు తాయి. 10,11 తేదీల్లో ధనప్రాప్తి. విందువినోదాలు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కుటుంబంలో ఒత్తిడులు పెరుగుతాయి. కాంట్రాక్టులు తృటిలో తప్పిపోవచ్చు. ముఖ్య నిర్ణయాలు మార్చుకుంటారు. ఆదాయం కొంత తగ్గి అప్పులు చేస్తారు. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు జరిగే సూచనలు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచ యితలకు కొన్ని వివాదాలు. 12,13 తేదీలలో శుభవార్తలు. వాహన యోగం. ఆహ్వానాలు అందు తాయి. శ్రీరామ రక్షాస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

వాహనాలు, భూములు కొంటారు. ఆరోగ్య సమస్యలు తీరతాయి. వ్యాపారులు కొత్త పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలు, రచయితలు, క్రీడాకారులకు విదేశీయానం. 11,12 తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. బంధు వులతో తగాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొన్ని కార్యక్రమాలను శ్రమానంతరం పూర్తి చేస్తారు. ఆస్తుల ఒప్పందాలలో ఆటంకాలు. ఆరో గ్యంపై శ్రద్ధ వహించండి. అనుకున్న కాంట్రాక్టులు నిరాశ పరుస్తాయి. వ్యాపారులు స్వల్ప లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు మరిన్ని బాధ్యతలు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు ఒత్తిడులు. 13,14 తేదీలలో విందు వినోదాలు. ఆకస్మిక ధనలబ్ధి. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

చిన్ననాటి స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు కొంటారు. కొన్ని వివాదాల నుంచి గట్టెక్కుతారు. వ్యాపారులు మరింత పుంజుకుంటారు. ఉద్యోగులకు ఊహించని హోదాలు లభిస్తాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారుల యత్నాలు సఫలమవు తాయి. 10,11 తేదీల్లో వివాదాలు. వృథా ఖర్చులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు అందుకుం టారు. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. వాహన, గృహయోగాలు. వ్యాపారులు పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో మరింత అనుకూలత. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు విశేష సన్మానాలు జరిగే వీలుంది. 14,15 తేదీల్లో వివాదాలు. శారీరక రుగ్మతలు. మానసిక ఆందోళన. శివపంచాక్షరి పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. పరపతి పెరుగుతుంది. ఆస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. ఒక ఆహ్వానం ఉత్సాహాన్నిస్తుంది. స్నేహితులతో సఖ్యత నెలకొంటుంది. వ్యాపారులు లాభాలు అందుకుని ఊరట. ఉద్యోగవర్గాలకు ప్రమో షన్‌లు దక్కవచ్చు. క్రీడాకారులు, రచయితలు, పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 9,10 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

# పదరసం - 517

## ఆధారాలు

**అడ్డం**

1. చేవ్రాలు..హస్తాక్షరి (3)
3. పావురం (3)
6. గడ్డి, ముక్క (2)
8. మోసం..వంచన (2)
10. చెరువు, కొలను (3)
12. దీని రాతకు తిరుగేలేదట (2)
13. త్రివేణి సంగమంలో ఒక నది (3)
14. నాలుగు వైపుల సమానమంటే...(3)
15. రుషి...సతీ అనసూయ భర్త (2)
16. నాటి ప్రముఖ సంపాదకుని ఇంటిపేరు (2)
17. అంగడి... (3)
19. సంస్కృత కవి. కిరాతార్జునీయం కర్త (3)
21. నయనం (2)
22. కొమ్ము, కొండ (2)
23. విదేశాలకు వెళ్లేందుకు ఇది అవసరం (2)
25. బురద..పంకం (3)
27. దయ...జాలి లాంటిది (4)
29. భూమి...ధరణి (3)
31. గాంధారి సోదరుడు (3)
32. ప్రజలే....(2)
33. నిలవడమే (2)
34. సాక్ష్యం...(3)

**నిలువు**

1. హనుమ తెచ్చిన ఓషధి పర్వతం (3)
2. ఒక దుంప...పద్యం కూడా (2)
4. భాగవత అనువాద కర్త (3)
5. కలహం...గొడవ (2)
7. అరవై నాలుగు గళ్ల ఆట (4)
9. వేదమాత (3)
11. రామదాసు పూర్వాశ్రమంలో ఇంటి పేరు (3)
15. బండి ఇరుసు చీలు...సూదిమొన (2)
16. నావను నడిపేవాడు (4)
17. తెనాలి రామకృష్ణ బిరుదులాంటిది (5)
18. శిస్తు... సుంకం(2)
19. వాటా... పాలు (2)
20. పాతకాలపు తూకం... కింద నుంచి (2)
22. రసరాజం (3)
24. యముడినే మెప్పించిన పతివ్రత (3)
25. కుచేలుడు మిత్రుడికి తెచ్చిన కానుక (4)
26. అమృతమే.... (2)
28. యుద్ధం... రణం (3)
30. సాధారణం... అలవాటు (3)
31. ముప్పయ్ ఒకటి అడ్డంలో ఒక వారం (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | 4 | 5 | ■ | 6 | 7 |
| | ■ | 8 | 9 | ■ | 10 | | 11 | ■ | |
| 12 | | ■ | 13 | | | ■ | 14 | | |
| ■ | ■ | 15 | | ■ | ■ | 16 | | ■ | |
| 17 | 18 | | ■ | 19 | | | ■ | 20 | ■ |
| 21 | | ■ | 22 | | ■ | | ■ | 23 | 24 |
| | ■ | ■ | | ■ | 25 | | 26 | ■ | |
| 27 | | 28 | | ■ | | ■ | 29 | 30 | |
| | ■ | | ■ | 31 | | | ■ | | ■ |
| ■ | 32 | | ■ | | 33 | ■ | 34 | | |

## పదరసం - 516 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 స | ర 2 | యు | ■ | 3 మ | గ 4 | డు | ■ | దీ 5 | పం 6 |
| 7 జా | మ | ■ | వి 8 | రా | ళం | ■ | 9 మే | న | క |
| తీ | ■ | అ 10 | ■ | ళం | ■ | 11 మ | ఖ | ■ | జం |
| య 12 | 13 వ | ని | క | ■ | చా 14 | రు | ల | 15 త | ■ |
| ■ | న 16 | ష్టం | ■ | 17 పా | ప | డు | ■ | ని 18 | 19 ప్పు |
| ద 20 | ధి | ■ | 21 అ | కా | లం | ■ | భ 22 | వి | త |
| రి | ■ | ■ | 23 వ | ల | ■ | మ 24 | ర | ■ | ■ |
| ■ | 25 వా | ర 26 | ధి | ■ | 27 గ | ■ | ణి | ■ | అ 28 |
| 29 మై | ■ | క | ■ | జ 30 | వా | బు | ■ | 31 చి | న్న |
| త్రి 32 | లో | కా | లు | ■ | క్షం | ■ | 33 వి | త్తం | ■ |

సినిమా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించినట్టుగానే గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను ఇవ్వడానికి ముహూర్తం ఖరారు చేశారు. కమిటీలను వేసి అవార్డులకు అర్హమైన చిత్రాలను, వ్యక్తులను, సినిమా గ్రంథాన్ని ఎంపిక చేశారు. మాట నిలబెట్టుకోవాలనే తీవ్రమైన కోరికతో ఈ అవార్డుల ప్రకటన రకరకాల పిల్లిమొగ్గలు వేయడమే వి'చిత్రం'.



# గద్దర్ అవార్డ్స్ : చిందరవందర గందరగోళం!

గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ఎలా ఇస్తారు? లాంటి ప్రశ్నలు, సందేహాలు, విమర్శలు... అవార్డుల ప్రకటన తర్వాత మరింత ఊపందుకున్నాయి. గద్దర్ పాటకు, ఆటకు జనాలలో ఉన్న ఆదరణను ఎవరూ ప్రశ్నించరు. అయితే ఏ భావజాలాన్ని ఆయన ప్రచారం చేశారన్నదే ఇక్కడ ప్రధానం. ఆ రకంగా చూసినప్పుడు ప్రభుత్వాలు గద్దర్ భావజాలంతో ఏకీభవించే ప్రసక్తే ఉండకూడదు. కానీ కుల రాజకీయ సమీకరణాలతో రేవంత్‌రెడ్డి 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్'ను ప్రకటించారు. సినీజనం నుండి సరైన స్పందన రాకపోవడంతో నయానా భయానా వారిని దారిలోకి తెచ్చుకున్నారు. పలు నాటకీయ పరిణామాల మధ్య జయసుధ చైర్ పర్సన్‌గా గద్దర్ అవార్డుల కమిటీ–2024 ఏర్పడింది. 2014 నుండి 2023 వరకూ ఏడాదికో ఉత్తమ చిత్రాన్ని, దానితో పాటుగా ఎన్టీఆర్ జాతీయ అవార్డు, పైడి జైరాజ్ జాతీయ అవార్డు, రఘుపతి వెంకయ్య, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి చక్రపాణి, కాంతారావు స్మారక అవార్డులను ప్రకటించే బాధ్యతను మురళీ మోహన్ చైర్మన్‌గా కమిటీని వేశారు. అలాగే ఉత్తమ సినీ విమర్శకుడు, సినీ గ్రంథం ఎంపికకు మరో కమిటీని నియమించారు.

అప్పట్లో గద్దర్‌కు రెండుసార్లు నంది అవార్డులు వచ్చాయి. 1995లో దాసరి చిత్రం 'ఒరేయ్ రిక్షా' లోని పాటకు ఉత్తమ గీత రచయితగా ఎంపికైన ఆయన ఆ అవార్డును స్వీకరించడానికి నిరాకరించారు. ఇక 2011లో 'జై బోలో తెలంగాణ' సినిమాలోని పాటకు ఉత్తమ గాయకుడిగా అవార్డుల కమిటీ ఆయన పేరును ఎంపిక చేసింది. ఆ ఏడాది నుండి ఆరేళ్ల పాటు నంది అవార్డుల ప్రకటన వచ్చింది కానీ వాటి ప్రదానం జరగలేదు. ఒకవేళ జరిగి ఉంటే గద్దర్ మారిన తన భావజాలానికి అనుగుణంగా దానిని తీసుకునేవారేమో తెలియదు.

ఇదిలా ఉంటే... గద్దర్ అవార్డుల ప్రకటన తేదీని ముందే నిర్ణయించేసుకుని హడావిడిగా కమిటీలు వేసి, యుద్ధప్రాతిపదికన ఎంట్రీలను ఆహ్వానించి, వాటి పరిశీలన కూడా పూర్తి చేశారు. దాంతో కొన్ని కేటగిరీలకు అవార్డుల ప్రకటనే జరగలేదు. ఉదాహరణకు రేవంత్ రెడ్డి సర్కార్ ఉర్దూ భాష మీద ప్రేమ ఒలకబోస్తూ ఉర్దూ ఉత్తమ చిత్రం అవార్డు ఇవ్వబోతున్నట్టు ప్రకటించింది. కానీ ఆ కేటగిరిలో ఏ సినిమాకూ అవార్డు దక్కలేదు. అసలు ఎంట్రీలు రాలేదా? వచ్చినా ఆ సినిమాలు ఆ స్థాయిలో లేవా? అనేది జ్యూరీ చైర్ పర్సన్ జయసుధ చెప్పలేదు. అలానే బెస్ట్ షార్ట్ ఫిల్మ్, బెస్ట్ యానిమేషన్ ఫిల్మ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫిల్మ్, బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్ ఫిలిమ్ కేటగిరీలకు అవార్డులను ప్రకటించలేదు. ఉత్తమ సినీ గ్రంథంతో పాటు ఉత్తమ సినీ విమర్శకుడు అవార్డును ఇస్తామని ప్రకటించినా... బెస్ట్ ఫిల్మ్ క్రిటిక్ అవార్డును ప్రకటించలేదు. ఏయే చిత్రాలకు అవార్డులు వచ్చాయి... అర్హమైనా వేటికి రాలేదు అనే విషయాన్ని పక్కన పెడితే... గద్దర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అవార్డులలో 'రజాకార్' చిత్రానికి అవార్డు రావడాన్ని వామపక్షవాదులు సహించలేకపోయారు. ఆ చిత్రానికి అవార్డు ఇవ్వడం గద్దర్‌ను ఎన్‌కౌంటర్ చేయడంలా భావిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి, ఆ ఇతివృత్తంతో వచ్చిన సినిమాలో పాటలు గద్దర్ పాటలు పాడారు. అలాంటి నిజాం ప్రైవేట్ ఆర్మీ రజాకార్ల ఆగడాలను వెండితెరపై ఆవిష్కరించిన 'రజాకార్' సినిమాకు అవార్డు ఇవ్వడాన్ని సహించలేని వామపక్షవాదులను ఏమనాలో!?

ఇదిలా ఉంటే.. నంది అవార్డులతో పాటు అప్పటి ప్రభుత్వాలు సినీ ప్రముఖుల స్మారకంగా ఇచ్చే అవార్డులను తామూ ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. ఎన్టీఆర్ జాతీయ అవార్డును గతంలో సాంకేతిక నిపుణులకూ ఇవ్వగా ఇప్పుడు దానిని కేవలం నటీనటులకే పరిమితం చేశారు. అలా దానికి నందమూరి బాలకృష్ణను ఎంపిక చేశారు. ఇక ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌ను ఎంపిక చేయడంపై చాలా మంది విస్మయం వ్యక్తం చేశారు. 'పుష్ప–2' సినిమా విడుదల సమయంలో ఆ సినిమా కథాంశం గురించి, కథానాయకుడు గురించి అసెంబ్లీ సాక్షిగా విమర్శలు గుప్పించిన రేవంత్... అల్లు అర్జున్‌కు అవార్డు ఇవ్వడం ఏమిటనే ప్రశ్న వచ్చింది. అలానే టి. ఎల్. కాంతారావు అవార్డును సినిమా రంగ అభివృద్ధి కోసం కృషి చేసిన నటీనటులకు ఇస్తామన్న కమిటీ, దానికి విజయ్ దేవరకొండను ఎంపిక చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ అవార్డుకు అర్హమైన సీనియర్ నటులు ఉండగా ఆయనను ఎంపిక చేయడాన్ని విమర్శించారు.

ఇక 2014 నుండి 2023 వరకూ ఏడాదికి ఒక సినిమాకి అవార్డు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం... చివరకు మనసు మార్చుకుని వీలైనంత మందిని సంతృప్తిపర్చాలనే ఉద్దేశ్యంతో ఏడాదికి మూడు (ప్రథమ, ద్వితీయ, తృతీయ) ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసింది. ఇలా రకరకాలుగా రాజీ పడి, అందరినీ సంతృప్తిపర్చడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసింది. ఓ పక్క ఖజానా ఖాళీ అయిపోయిందని వాపోతున్న సర్కార్ ఇప్పుడు ఈ గద్దర్ అవార్డులకు కోట్లు ఖర్చు పెట్టి సినీ జనాన్ని మెప్పించాల్సిన అవసరం ఏమిటనే విమర్శ ఉండనే ఉంది. పేరుకు తెలంగాణ ఫిల్మ్ అవార్డులే కానీ వాటిని అందుకుంటున్నవారు ఆంధ్ర సినీ జనం అని కొందరు సన్నాయి నొక్కులూ నొక్కుతున్నారు.

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.300/-




వెల : ₹.100/-




వెల : ₹.400/-




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.499/-




వెల : ₹.200/-




వెల : ₹.120/-



వెల : ₹.300/-




వెల : ₹.525/-




వెల : ₹.499/-




వెల: PB ₹.549/-




వెల :₹.450/-




వెల : ₹.399/-




వెల : ₹.125/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 33

